మూడు క్రిమినల్ సవరణ బిల్లులకు లోక్‌సభ ఆమోదం 3లో

సంస్కృతంలో ప్రమాణం చేసిన రాజస్థాన్ ఎమ్మెల్యేలు 5లో

హైదరాబాద్
: fb.com/vaartha
21-12-2023 గురువారం సంపుటి : 29
సంచిక : 321 పేజీలు : 10+4 వెల : 6.50

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM


# అప్పు 6 లక్షల కోట్లు పైనే



బుధవారం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టిన డిప్యూటీ సిఎం భట్టి

## రెవెన్యూ రాబడిలో రుణ చెల్లింపు భారం 34శాతం

## రెవెన్యూ రాబడిలో జీతాలు, పెన్షన్‌లు 35శాతం

## డిసెంబర్ నాటికి 40154 కోట్ల పెండింగ్ బిల్లులు

## ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెన్షన్ల భారం రూ.55952

### అసెంబ్లీలో 42 పేజీల శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టిన డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

**హైదరాబాద్,డిసెంబర్20,ప్రభాతవార్త:** దశాబ్దకాలంగా సాగిన ఆర్థిక తప్పిదాలవల్ల తెలంగాణ తల్లిపై రూ.6,71,757 కోట్ల అప్పుల భారం మోపబడింది. పదేళ్ళలో పదిరెట్లు రుణభారం పెరిగింది. నాలుగురోజుల విరామం తరువాత అసెంబ్లీ సమావేశం బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 42 పేజిలతో కూడిన శ్వేతపత్రాన్ని డిప్యూటి సిఎం భట్టీ విక్రమార్క విడుదల చేస్తూ ఏదశాబ్దకాలంగా ఆర్థికవనరులు, సహజవనరులు, మానవవనరులు అనుకున్నరీతిలో లక్ష్యంవైపు గత పాలకులు నడిపిచలేకోయారు, దురదృష్టకరమైన అంశం ఏమంటే రోజువారి ఖర్చులకు చేబదులుపై నడిచేలా ఆర్థిక అరాచకం సృష్టించారు. నీళ్ళు, నిధులు,నియామకాలు మనవి మనకే దక్కాలనిఎన్నో కలలు,ఆశలు ఆకాంక్షలతో జీవితాలు మార్చుచెందాలని ఆత్మగౌరవంతో బ్రతుకాలని పోరాటం చేసిన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థికపరిస్థితి వివరించాల్సిన బాధ్యత ఉండటంతో ఈ శ్వేత ప్రతం అందిస్తున్నాం" అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 57 సంవత్సరాల కాలంలో,తెలంగాణ ప్రాంత అభివృద్ధికి రూ.4.98 లక్షల కోట్ల ఖర్చుచేశారు. ఆ డబ్బులతో రోడ్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, విద్యాసంస్థలు,ఆసుపత్రులు,పవర్ ప్రాజెక్టులు వంటి ప్రతిష్ఠాత్మకమైన ఆస్తులు సృష్టించబడ్డాయి. అంతే కాకుండా కేంద్రప్రభుత్వరంగ సంస్థలకు రక్షణ సంస్థలకు భూములు మరియు ప్రోత్సహకాలు ఇవ్వడం ≫2

**శ్వేతపత్రంలోని ముఖ్యాంశాలు**

- ప్రభుత్వ హామీలేని రుణాలు రూ.59414 కోట్లు
- ప్రభుత్వ హామీలతో రుణ బకాయిలు రూ.95,462కోట్లు
- బడ్జెట్‌కు, వాస్తవ వ్యయానికి మధ్య 20 శాతం అంతరం
- ఎఫ్ఆర్‌బిఎం రుణాలు రూ.389673కోట్లు
- 57 యేళ్లలో తెలంగాణ అభివృద్ధికి రూ.4.98 కోట్లు
- 2014-15 రుణం రూ.72658 కోట్లు
- 2014-22 మధ్య సగటున 24.5 శాతం పెరిగిన అప్పు
- 2023-24 అంచనాల ప్రకారం రాష్ట్ర రుణం రూ. 3,89,673 కోట్లు
- 2015-16 జిఎస్‌డిపిలో రుణశాతం 15.7% దేశంలోనే అత్యల్పం
- 2023-24నాటికి 27.8 శాతం పెరిగిన రుణ జిఎస్‌డిపి శాతం
- రెవెన్యూ రాబడిలో 34 శాతానికి పెరిగిన రుణ చెల్లింపుల శాతం



తెలంగాణ బాక్సర్ హుసాముద్దీన్



చిరాగ్ చంద్రశేఖర్‌శెట్టి-రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్

## తెలంగాణ బాక్సర్ హుసాముద్దీన్‌కు అర్జున అవార్డు

### సాత్విక్-చిరాగ్ జోడీకి ఖేల్ రత్న

### జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించిన కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** దేశంలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులకు ఇచ్చే జాతీయ క్రీడా అవార్డులను కేంద్రం ప్రకటించింది. వీటిలో అర్జున, ఖేల్ రత్న, ద్రోణాచార్య, ధ్యాన్ చంద్ లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డులు ఉన్నాయి. ఈ మేరకు 2023 సంవత్సరానికి గాను ఈ అవార్డులకు ఎంపికైన వివిధ క్రీడాకారులకు సంబంధించిన జాబితాను బుధవారం మధ్యాహ్నం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. క్రీడాకారులకు అందచేసే అత్యున్నత పురస్కారమైన మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును భారత బ్యాడ్మింటన్ ద్వయం చిరాగ్ చంద్రశేఖర్‌శెట్టి-రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్‌లకు దక్కింది. అలాగే తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్‌కు అర్జున అవార్డు లభించింది. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీతో పాటు, మరో 24 మంది అర్జున అవార్డుకు ఎంపికయ్యారు. కాగా క్రీడలు, ఆటల్లో అత్యుత్తమ ప్రదర్శన కావించిన ఆటగాళ్లన్లు ఎంపిక చేస్తారు. అలాగే ఒక క్రీడాకారుడు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనను కలిగి ఉండటమే కాకుండా, అవార్డును సిఫార్సు చేసిన సంవత్సరానికి ప్రతిభ కనపరచి ఉండాలి. ఇదే సమయంలో నాయకత్వ లక్షణాలను కూడా కలిగి ఉండాలి. అలాగే ద్రోణాచార్య అవార్డులకు సంబంధించి క్రీడాకారులు లేదా జట్లకు విజయవంతంగా శిక్షణ ఇచ్చి, అంతర్జాతీయ ≫2

## కాళేశ్వరం అద్భుతం కాదు.. వృథా వ్యయం

### అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరీష్‌రావుపై చర్యలు అవసరం: మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** గడిచిన పదేళ్ల పాటు బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఆరోపించారు. నీళ్ళ, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగితే కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని రైతులు, పరిశ్రమలకు అమ్ముకుంటామని రుణాలు తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను తప్పుదోవపట్టించిన బిఆర్‌ఎస్ సభ్యుడు హారీష్ రావుపై చర్య తీసుకునే విషయం పరిశీలించాలని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. బుధవారం శాసనసభలో ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. ఈ లఘుచర్చలో మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ సభ్యుడు టి హారీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఆర్థిక మంత్రిగా పని చేసిన హారీష్‌రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. 2014 నుంచి 2023 వరకు తొమ్మిదిన్నరేళ్ల పాటు సాగునీటి శాఖ మంత్రులుగా కేసిఆర్ కుటుంబ సభ్యులు తప్ప ఇంకెవరూ పని చేయలేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అయిన వ్యయం రూ. 80 వేల కోట్లు మాత్రమేనని సభను హారీష్‌రావు తప్పుదోవట్టిస్తున్నారని విమర్శించారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టుకు కార్పోరేషన్ల పేర, ఎస్పీవిల ద్వారా రూ. 97,449 కోట్లు రుణం తీసుకున్నారని, అందులో రూ. 79,287 కోట్లు విడుదలయ్యాయని వెల్లడించారు. మిగతా నిధులను ప్రభుత్వం బడ్జెట్ నుంచి ఖర్చు చేసిందని చెప్పారు. ఈ విషయాన్ని శ్వేతపత్రంలో పేర్కొనలేదని, మరోసారి వాటికి త్వరలో సభకు ఇస్తామన్నారు. అంతా కలిపి కాళేశ్వరం వ్యయం రూ .లక్ష కోట్లు దాటాయని చెప్పారు. ఈ విషయం త్వరలో వెల్లడిస్తామని అన్నారు. ఈ ప్రాజెక్టు నీళ్ల అమ్మకం ద్వారా రూ.5,199 కోట్లు ఆదాయం ≫2





బుధవారం పార్లమెంటు వద్ద ప్లకార్డులతో ఆందోళన చేస్తున్న ఎంపీలు

## లోక్‌సభలో మరో ఇద్దరు ఎంపీల సస్పెన్షన్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** లోక్‌సభలో డిసెంబర్ 13 నాటి భద్రతా వైఫల్యంపై హోం మంత్రి ప్రకటన చేయాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఆందోళనకు దిగిన పలువురువిపక్ష సభ్యులను సస్పెండ్ చేశారు. బుధవారం మరో ఇద్దరు విపక్ష ఎంపిలపై స్పీకర్ వేటు వేశారు. ఈసమావేశాల మొత్తానికి వారిని సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. సభాపతి ఆదేశాలు ధిక్కరించిన సభ్యుల సస్పెన్షన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణి ఓటుతో లోక్‌సభ ≫2

# శ్వేతపత్రం తప్పుల తడక




అసెంబ్లీలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

### దివాళా ప్రచారం చేస్తే రాష్ట్రప్రగతికి గొడ్డలి పెట్టు

### గత ప్రభుత్వాన్ని బద్నాం చేస్తే, కూర్చున్న కొమ్మ నరుక్కోవడమే: మాజీ మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికస్థితి ఆరోగ్యకరంగా ఉందని ఆర్‌బిఐ, కాగ్ వంటి రాజ్యాంగసంస్థలు ప్రశంసిస్తూ ఉంటే ఆచరణ సాధ్యం కాని హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయలేక తెలంగాణ దివాళా తీసిందనే ప్రచారం చేయడం గర్హనీయమని మాజీ ఆర్థిక మంత్రి సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హారీష్‌రావు గర్హించారు. బుధవారం అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశాక లఘు చర్చను హారీష్‌రావు ప్రారంభిస్తూ గత ప్రభుత్వం బద్నాం చేసే వ్యూహంతో కూర్చున్న కొమ్మను నరుక్కుంటున్నారని ఇది తెలంగాణ ప్రజల భవిష్యత్‌కు మంచిది కాదని హితవు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం రాజకీయ కారణాల రీత్యా కాంగ్రెస్ నాయకులు ఒప్పుకొన్నా ఒప్పుకోకపోయినా తెలంగాణరాష్ట్రం ఆర్థికంగాబలపడటానికి బిఆర్‌ఎస్ బలమైన పునాదులు వేసిందని హారీష్‌రావు అన్నారు. సువిశాలమైన ప్రగతి దారులను నిర్మించినారు. కొత్త ప్రభుత్వం ఆ దారుల వెంట ముందడుగు వేస్తూ ప్రజలే కేంద్రంగా పనిచేయాలన్నారు. రాజకీయ కక్షలు చుట్టూ పరిభ్రమించే వైఖరికి భిన్నంగా అభివృద్ధి కక్షలో పరిభ్రమిస్తే వారికి మంచిది ప్రజాస్వామ్య వ్యవస్థలకు మంచిదని సూచించారు. కానీ ఈ సభలో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు శ్వేత పత్రం వ్యవస్థలకు మంచిందని సూచించారు. కానీ ఈ సభలో ముఖ్యమంత్రి మాట్లాడినతీరు శ్వేతపత్రం తీరును చూస్తూంటే ప్రజలు ప్రగతి అనే కోణం కన్నా రాజకీయ ప్రత్యరుథలపై దాడి, వాస్తవాల వక్రీకరణ కోణమే కనిపిస్తుందన్నారు. ఆర్థిక శ్వేతపత్రం పేజి 5లో కర్ణాటక రాష్ట్రానికి సంబంధించి ≫2

## కొత్త కరోనా వ్యాప్తిపై కలవరం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్20:** దేశంలో కొన్ని రోజుల క్రితం వెలుగు చూసిన కోవిడ్-19 సబ్‌వేరియంట్ జేఎన్.1 వ్యాప్తిపై కేంద్ర ఆరోగ్య శాఖ ఇప్పటికే అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఇదే సమయంలో ఈ సబ్‌వేరియంట్‌కు సంబంధించి మూడు ంష్ట్రాల్లో ఇప్పటి వరకు 21 కేసులు గుర్తించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ పరిధిలోని ఇండియన్ సార్స్-కోవ్1 జీనోమిక్స్ కన్సార్టియం వెల్లడించింది. గోవాలో అత్యధికంగా 19,కేరళ,మహారాష్ట్రలో ≫2

**రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్ర సర్కార్**



## తల్లావజ్ఝలకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు

### 'రామేశ్వరం కాకులు' కథా సంపుటికి పురస్కారం

2లో



పల్లవి ప్రశాంత్‌ను పోలీస్ వాహనంలో ఎక్కిస్తున్న దృశ్యం

## బిగ్‌బాస్ ఫేమ్ పల్లవి ప్రశాంత్ అరెస్టు

### కొల్లూరు గ్రామంలో ఉద్రిక్తత

### జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**గజ్వేల్, డిసెంబర్ 20 (ప్రభాతవార్త):** రెండు రాష్ట్రాలను ఉర్రూతలూగించిన బిగ్‌బాస్ షోలో విజయం సాధించిన పల్లవి ప్రశాంత్ విజయం సాధించిన అనంతరం స్టూడియో వద్ద తన అభిమానులు తోటి కంటెస్ట్ అయిన అమర్‌దీప్ వాహనంపై రాళ్ళు రువ్వడం, కారు అద్దాలను ధ్వంసం చేయడంతో పాటు ఆరు ఆర్టీసీ బస్సుల అద్దాలను పగులగొట్టారు.ఈ విషయంపై ఆర్టీసీ ఎండి సజ్జనార్ బస్సులను ధ్వంసం ≫2

## మేడిగడ్డ వద్దన్నారు..

### 8 యేళ్ల క్రితమే ప్రభుత్వాన్ని హెచ్చరించాం

"ప్రాణహితను ప్రశ్నార్థంకగా మార్చొద్దు అని తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ 2015 ఆగస్టు 18 తేదీన వార్త సంచిక తొలి పేజీలో విశేష కథనాన్ని ప్రచురించింది. అప్పటికి కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభ దశలోనే ఉంది. 2007లో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 17 వేల 875 కోట్ల రూపాయల (లైన్ ఎస్టిమేట్) వ్యయంతో ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు తుమ్మిడిహట్టి నుండి ఎల్లంపల్లి రిజర్వాయర్ వరకు డిజైన్‌లు, ప్లాన్లు అన్నీ పూర్తి చేసుకుంది. కానీ, 2008లో రివైజ్ ఎస్టిమేట్‌తో నిర్మాణ వ్యయం 38,500 కోట్ల (డిటైల్డ్ ఎస్టిమేట్)కు పెంచారు. 2014 వరకు అంతంతమాత్రం నిధులు కేటాయించడంతో ఆశించిన మేర పనులు కాలేదు. ఆ తరువాత టీఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడటంతో మేడిగడ్డ నుంచి ≫2

'ప్రాణహిత'ను ప్రశ్నార్థకంగా మార్చొద్దు?' పూర్తి కథనం ఈ https://www.vaartha.com/392782-2/ వెబ్‌సైట్‌లో చదవొచ్చు.



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
కపిల్ చిట్స్ 34
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# 'ప్రాణహిత'ను ప్రశ్నార్ధకంగా మార్చొద్దు?

తెలంగాణ ప్రగతికి అంతకు మించిన ప్రాజెక్టు మరొకటి లేదు
'మేడిగడ్డ'తో అదనపు భారం
'చేంవెళ్ల' గూర్చి కూడా ఆలోచించండి
లాభదాయకమైన కాలువల వ్యవస్థపై ఉన్న శ్రద్ధ డ్యాం నిర్మాణంపై లేదు
ఆనాటి పాలకులదే ఈ పాపం

ఎనిమిదేళ్ల కిందట (18 ఆగస్టు 2015న) వార్తలో 'ప్రాణహిత'ను ప్రశ్నార్ధకంగా మార్చొద్దు?' శీర్షికతో ప్రచురించిన కథనం



బుధవారం భూదాన్‌పోచంపల్లిలో చేనేత ఉత్పత్తులను పరిశీలిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## కొత్త కరోనా వ్యాప్తిపై కలవరం

ఒక్కొక్కటి చొప్పున కోవిడ్-19 సబ్‌వేరియంట్ కేసులు నమోదైనట్లు తెలిపింది. ఇదిలా ఉండగా దేశ వ్యాప్తంగా కరోనా వ్యాప్తి క్రమంగా పెరుగుతున్నటు కనిపిస్తోంది. కేంద్ర ఆరోగ్య శాఖ బుధవారం వెల్లడించిన సమాచారం ప్రకారం ఒక్కరోజే 614 కేసులు,మూడు మరణాలు నమోదయ్యాయి. మే 21 తర్వాత ఈ స్థాయిలో కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి. దీంతో దేశంలో కోవిడ్ క్రియాశీల కేసుల సంఖ్య 2311 చేరింది. ఈ నేపథ్యంలో కోవిడ్ వ్యాప్తిని ఎదుర్కొనే సన్నద్ధతపై అని రాష్ట్రాల అధికారులతో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

# అప్పు6 లక్షల కోట్లు పైనే

హైదరాబాద్ ఫార్మ,డిఫెన్స్,ఐటి వంటి రంగాలు అగ్రగామిగా ఎదగడానికి మార్గం సుగమం అయ్యింది. దీనికి విరుద్ధంగా గత పది సంవత్సరాలలో రాష్ట్రం,మరియు స్పెషల్ పర్పస్ వేహికల్ (ఎస్‌పివి) చేశారు. 2014-15 రూ.72658 తెలంగాణకు ప్రత్యేక ఉద్దేశక వాహక అప్పులు(ఎస్‌పివి) ఉండేవి. ప్రభుత్వ హామితో రాష్ట్రంలో 17ఎస్‌పివిలు సంస్థలు 1,85,029కోట్ల మొత్తం రుణాలు సేకరించారు. ఈ రుణాలు 1,27,208 కోట్ల రూపాయలు చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై ఉంది.ప్రభుత్వ హామిలేని కార్పొరేషన్ల మొత్తం 59414 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఈ పది సంవత్సరాలలో చేసి అప్పలకు దామాషా నిష్పత్తిలో ఆస్తులు సృష్టించడంలో విఫలమైనారు.ఫలితంగా రాష్ట్రం బడ్జెట్, బడ్జెటేతర రుణాలు గణనీయంగా పెరగడం వల్ల రుణ చెల్లింపుల భారం రాష్ట్ర రెవెన్యూ రాబడిలో 34శాతం పెరిగింది. రెవెన్యూ రాబడిలో ఉద్యోగుల జీతాలు రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్‌ల భారం 35శాతంకు చేరింది. 2014-15లో జీతాలు పెన్షన్ల భారం 17130 కోట్ల ఉండేది 17శాతం వార్షిక వృద్ధి రేటులో దాని వంతు వుండేది. ఇపుడు వేతన స్కేళ్ళు సవరించడంతో 23శాతంకు పెరిగిది. జీతాలు పెన్షన్ భారం రూ.55925 కోట్లు చేరింది. 2014-15లో మొత్తం రెవెన్యూ రాబడులు 51042 కోట్లు గా ఉన్నవి. రెవెన్యూ వసూళ్ళు మొత్తంపెరుగుతున్న ధోరణిని చూపించాయి. 2015-21లో క్షీణత కలిగింది.రెవెన్యూ రాబడి వృద్ధిరేటు చాలా అస్థిరంగా ఉంది. 2014-15లో 49.16శాతం వుంటే రెవెన్యూరాబి రేటు అస్థిరంగా ఉంది. 2020-21లొ 1.59శాతంకు పడిపోయింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి నిష్పత్తిలో రెవెన్యూరాబడి 2015-16లొ గరిష్ఠంగా 13.2 శాతం ఉండగా 2018-19 నాటికి 11.8శాతంకు పడిపోయింది. భారత జిఎస్ సగటు కంటే తెలంగాణ జిఎస్‌డిపి నిష్పత్తి 3.3శాతం తక్కువ పాయింట్లు ఉన్నాయి. 2021-22లొ తెలంగాణకంటే ఐదు రాష్ట్రాలు మాత్రమే తక్కువరాబడి కలిగి వున్నాయి.తొమ్మిదేళ్ళలో మొత్తం రుణ చెల్లింపు భారం గణనీయంగా పెరిగింది. 2014-15లో అసలు వడ్డీభారం 6954కోట్లు కాగా తర్వాత 2020-21 రెండంకెల అభివృద్ధిచెందింది 2023-24 సంవత్సరంలో వార్షిక సగటు వృద్ధి రేటు 22శాతంతో రాష్ట్ర మొత్తంరుణ చెల్లింపుల భారం 32,939 కోట్ల రూపాయలకు చేరింది.ఈ రుణ చెల్లింపుల భారాన్ని బడ్జెట్ రుణాల చెల్లింపులతో పోల్చి చూస్తే వార్షిక వృద్ధిరేటు చాల ఎక్కువగా 73శాతం కు పెరిగింది. కార్పొరేషన్లకు సొంతగా చెప్పుకొనే ఆదాయం లేకవడంతో రాష్ట్రప్రభుత్వంపై భారం పడటంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల భారం పడుతోంది.మూలధన వ్యయం 24 ప్రభుత్వశాఖలలో జరుగుతోంది. రూ.3,49,843 కోట్లతో 24 ప్రభుత్వశాఖలలో 39175 అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. 2023 డిసెంబర్ 4 నాటికి ఒక లక్షా 89వేల 903 కోట్ల రూపాయలు ఖర్చుచేయబడింది. మిగిలిన ఒకలక్షా 59,940 కోట్లు ఇంకా ఖర్చు చేయాల్సి ఉంది. రానున్న బడ్జెట్‌లో వీటి కోసం 86957కోట్లు ఖర్చు చేయాల్సి వుంది. వివిధ ఆర్థిక సంస్థల నుంచి 72,983కోట్లు అప్పులు తీసుకోవాల్సి వుంది. 2023 డిసెంబర్ 19 నాటికి ఉద్యోగులకు కాంట్రాక్టర్లకు సరఫరాదారులకు ఇతరులకు 4,78,168 బిల్లులకు సంబందించి 40154 కోట్ల రూపాయలు క్లియర్ చేయాల్సి ఉంటుంది.2014-15లొ 303 రోజులు నగదు నిల్వలు ఉండగా 2022-23లో 30 రోజులకు చేరింది.రాష్ట్రం మొత్తం ఆర్థిక నిర్వహణ వేస్ అండ్ మీన్స్,ఓవర్‌డ్రాఫ్ట్‌లపై ఆధారపడేలా చేశారు.2015 -21 నుంచి కాగ్ రాష్ట్రప్రభుత్వం సరైన ఆర్థిక పద్దతులు పాటించకుండా రాష్ట్రంలో తన ఆదాయ లోటును తక్కువ చూపిందని పేర్కొనడం శ్వేతపత్రంలో ఎత్తి చూపారు.గ్రాంట్‌ఇన్‌ఎయిడ్ వర్గీకరణ, రెవెన్యూ రాబడులకు పొందిన రుణాలను జమచేయడం సబ్సిడీలను రుణాలుగా పరిగణించంతో ఇది జరిగిందని నివేదించారు.దీని మూలంగా 2015-21 ఆర్థిక సంవత్సరాలలో ద్రవ్యలోటును 7,636కోట్ల రూపాయలకు తగ్గించి చూపారు. 2014-15 రాష్ట్ర ఆదాయం కంటే వ్యయం 9140 కోట్లరూపాయలకు తగ్గింది. ఈ లోటు 2015-16లో ద్రవ్యలోటు 18856 కోట్ల రూపాయలకు చేరుకొంది. 2016-17లో ద్రవ్యలోటు 35,281కోట్లకు చేరుకొంది. విద్యవైద్యరంగంపై దేశంలో సగటున 14.7శాతం వ్యయం చేస్తే తెలంగాణలో7.6శాతం మాత్రమే ఖర్చుచేసి చివరి స్థానంలో ఉంది. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ,మిషన్‌భగీరథ వంటి మెగాప్రాజెక్టుల పేరుతో రుణాలు తీసుకోవడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సమూలంగా మారిపోయి ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించింది.

# తల్లావజ్జలకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు

### 'రామేశ్వరం కాకులు' కథా సంపుటికి పురస్కారం

**హైదరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులను బుధవారం ప్రకటించారు. మొత్తం 24 భాషల సాహితీకారులను అవార్డులకు ఎంపిక చేసినట్లు అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు ప్రకటించారు. తెలుగు నుంచి రామేశ్వరం కాకులు...మరికొన్ని కథలు పుస్తకానికి ఈ అవార్డు వరించింది. లఘు కథల పుస్తకాన్ని తల్లవజ్జల పతంజలి శాస్త్రి రచించారు. కాగా, దేశవ్యాప్తంగా 24 భాషలకు సంబంధించి ఉత్తమమైనవిగా గుర్తించిన పుస్తకాలకు ఈ అవార్డులను ప్రకటించారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
**DrawDate on:20/12/23**

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:218 | DAY - KUIL SERIES Dr No:218 |
| 1st Prize Rs.100000/- 562707 | 1st Prize Rs.100000/- 231822 |
| 2nd Prize Rs.7000/- 23294 | 2nd Prize Rs.7000/- 43968 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03512 12774 25331 38772 40539 | 18531 36740 45743 46220 48966 |
| 49457 53934 69607 74457 75383 | 71658 87086 90636 93678 96026 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2642 2690 3411 4815 5940 6981 7799 | 0186 0823 1103 1189 3258 3330 3422 |
| 8388 8803 9028 | 5448 6818 6877 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1336 4222 4794 5019 5346 8309 9217 | 0153 1069 2114 3207 3261 3701 3939 |
| 9447 9862 9910 | 5666 5696 8117 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0294 1439 3138 4504 6166 7715 9515 | 0120 1357 3765 4856 5825 7331 8583 |
| 0310 1455 3211 4572 6177 7925 9541 | 0196 1366 3781 4871 5850 7332 8877 |
| 0311 1922 3229 4652 6256 8164 9617 | 0313 1567 3805 4931 5852 7398 9254 |
| 0392 1942 3302 4742 6286 8255 9649 | 0329 1569 3851 4979 5898 7425 9255 |
| 0395 2072 3380 4750 6303 8282 9686 | 0371 2098 3864 5209 6202 7481 9329 |
| 0654 2136 3481 4810 6774 8303 9793 | 0653 2320 3963 5272 6328 7579 9429 |
| 0744 2147 3536 4846 6879 8724 9804 | 0706 2431 4090 5293 6396 7753 9606 |
| 0807 2153 3722 4893 6889 8807 9868 | 0925 2458 4183 5320 6406 7890 9681 |
| 1012 2366 3949 5098 7175 9010 9884 | 1017 2583 4204 5382 6526 7929 9689 |
| 1106 2801 4098 5371 7268 9177 9977 | 1029 2940 4273 5537 6599 8145 9916 |
| 1123 2899 4259 5749 7314 9196 | 1106 3081 4330 5571 6615 8215 |
| 1140 2963 4304 5817 7493 9365 | 1145 3384 4466 5652 6665 8363 |
| 1159 2994 4317 5865 7533 9403 | 1181 3412 4493 5680 6775 8373 |
| 1339 3031 4337 5898 7542 9481 | 1204 3628 4794 5780 6954 8468 |
| 1376 3130 4484 6142 7652 9485 | 1279 3647 4806 5810 7071 8469 |

**ROSA DEAR PEARL WEDNESDAY**
**DrawDate on:20/12/23**

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:218 | DAY - DEAR SERIES Dr No:218 |
| 1st Prize Rs.100000/- 778571 | 1st Prize Rs.100000/- 651159 |
| 2nd Prize Rs.7000/- 50994 | 2nd Prize Rs.7000/- 53022 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13146 15658 33449 33804 41331 | 00922 23316 25944 36725 41908 |
| 47487 54471 60057 61836 85365 | 48689 65821 68167 78019 99191 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0206 1140 3288 3797 5123 6562 6892 | 0061 0486 1281 3067 4926 5796 6946 |
| 7139 9197 9891 | 8804 9451 9547 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0063 0943 1511 4106 6466 6525 6834 | 1148 1214 1590 5926 6699 6868 7140 |
| 6893 7195 9979 | 7415 8853 9825 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0140 1892 3879 4718 6345 7436 9327 | 0005 1118 2509 3864 6309 7633 8836 |
| 0308 1992 3907 4832 6430 7447 9358 | 0221 1143 2823 4103 6368 7641 9043 |
| 0908 2024 3970 4906 6476 7474 9392 | 0225 1256 2828 4110 6526 7706 9076 |
| 0947 2462 3981 4910 6484 7569 9394 | 0348 1324 2830 4527 6581 7842 9278 |
| 1216 2527 3998 5165 6563 7655 9498 | 0401 1417 2882 4555 6687 7933 9611 |
| 1428 2631 4031 5200 6687 7792 9511 | 0430 1420 2909 4572 6706 7935 9621 |
| 1437 2809 4043 5267 6783 8370 9575 | 0525 1617 2960 4648 6811 8227 9788 |
| 1488 2937 4160 5381 6817 8399 9666 | 0625 1783 2963 4963 6840 8238 9797 |
| 1512 2961 4318 5395 6832 8616 9731 | 0628 1825 2983 5035 7093 8381 9894 |
| 1549 3023 4349 5492 6969 8685 9884 | 0703 1943 3128 5468 7130 8393 9901 |
| 1578 3403 4382 5754 7077 8929 | 0878 1977 3178 5512 7149 8438 |
| 1694 3501 4396 5916 7143 8977 | 0952 2068 3354 5634 7160 8482 |
| 1714 3588 4424 6061 7296 9227 | 0977 2367 3415 5658 7412 8503 |
| 1770 3677 4506 6222 7365 9257 | 0979 2403 3690 5831 7454 8631 |
| 1810 3736 4629 6289 7391 9292 | 1015 2437 3752 6071 7485 8703 |

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
**DrawDate on:20/12/23**

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:218 | DAY - VAIRAM SERIES Dr No:77 |
| 1st Prize Rs.100000/- 199180 | 1st Prize Rs.50000/- 719868 |
| 2nd Prize Rs.7000/- 00707 | 2nd Prize Rs.7000/- 62772 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08943 11049 20833 35017 58840 | 16682 19483 36308 39670 41802 |
| 64171 64749 69831 75371 90678 | 49434 82426 92231 97940 99797 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1952 4150 4501 5329 5987 6403 7067 | 0513 1362 1796 1958 4000 4832 6324 |
| 7282 7573 8277 | 7446 8335 9564 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1685 1772 2131 2281 2862 3624 6496 | 0547 2855 3255 3376 6256 6281 6872 |
| 8566 9381 9510 | 6971 7766 8622 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0087 1374 3059 4349 6107 7679 9244 | 0058 1834 3306 4557 6582 8010 9402 |
| 0269 1599 3097 4647 6124 7695 9329 | 0230 1954 3472 4769 6591 8173 9405 |
| 0325 1737 3104 4661 6281 7714 9431 | 0587 1957 3552 4821 6721 8229 9526 |
| 0461 1760 3331 4717 6400 7741 9449 | 0654 2033 3553 4830 6731 8551 9571 |
| 0577 1790 3537 4733 6609 7835 9632 | 0756 2202 3658 5102 6761 8559 9642 |
| 0740 2077 3663 4769 6627 8170 9703 | 0823 2234 3760 5111 7100 8601 9674 |
| 0801 2100 3815 4946 6667 8187 9718 | 0832 2300 3777 5273 7104 8639 9860 |
| 0806 2207 3860 4947 6771 8348 9806 | 0917 2453 3863 5278 7238 8710 9867 |
| 0872 2528 3879 5178 6864 8442 9838 | 0979 2606 3918 5366 7344 8711 9937 |
| 0908 2567 3881 5182 6945 8573 9861 | 1178 2619 3925 5448 7416 8828 9988 |
| 0921 2597 3886 5439 7168 8582 | 1192 2752 3980 5461 7450 8874 |
| 0979 2665 3958 5469 7337 8599 | 1289 3019 4026 5582 7517 8882 |
| 1042 3014 3985 5485 7462 8711 | 1315 3112 4274 5912 7740 9116 |
| 1164 3019 4018 5583 7571 8853 | 1577 3181 4451 6054 7797 9297 |
| 1241 3031 4323 6017 7609 8886 | 1677 3253 4481 6451 7926 9314 |

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
**DrawDate on:20/12/23**

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:218 | DAY - MANI SERIES Dr No:77 |
| 1st Prize Rs.50000/- 629205 | 1st Prize Rs.50000/- 546808 |
| 2nd Prize Rs.7000/- 27576 | 2nd Prize Rs.7000/- 68088 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02242 20532 22180 38906 43908 | 02561 12796 19127 30831 43900 |
| 53976 55623 65299 71107 80754 | 53135 56699 69063 76016 82652 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0313 1542 2975 3006 3439 5470 5716 | 1140 2441 2953 3093 3165 4069 4187 |
| 7478 8811 9918 | 6404 7528 9037 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0562 2011 3218 3436 4119 4459 7859 | 1432 4963 6235 6236 6855 6977 7223 |
| 8294 8763 9734 | 8565 8912 9076 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0170 1554 2852 3761 5703 7571 9137 | 0013 1121 2714 4200 5945 7487 8907 |
| 0433 1566 2940 3768 5760 7587 9160 | 0075 1185 2786 4368 5957 7858 8978 |
| 0474 1687 2968 3859 5806 7627 9288 | 0094 1236 2804 4584 5981 8111 9079 |
| 0725 1740 2997 3925 5822 7682 9404 | 0133 1557 2888 4710 6152 8282 9250 |
| 0781 1835 3102 4342 5828 7727 9445 | 0295 1583 3001 4753 6260 8380 9259 |
| 0787 1898 3189 4354 6097 7904 9448 | 0345 1619 3153 4831 6307 8457 9535 |
| 0804 2065 3194 4510 6513 8188 9467 | 0445 1657 3301 4951 6453 8601 9577 |
| 0855 2136 3240 4522 6530 8197 9687 | 0457 1712 3330 5009 6476 8702 9751 |
| 0922 2171 3283 4585 6749 8212 9753 | 0752 1721 3700 5282 6528 8720 9928 |
| 1047 2237 3306 4865 6777 8393 9926 | 0810 2320 3749 5315 6823 8760 9949 |
| 1096 2385 3391 4958 6934 8579 | 0818 2510 3799 5405 6905 8816 |
| 1118 2554 3475 5245 7319 8767 | 0851 2515 3918 5572 7181 8844 |
| 1140 2564 3520 5250 7384 8937 | 0959 2532 3981 5787 7216 8849 |
| 1435 2672 3650 5487 7475 8941 | 1104 2553 4084 5798 7245 8864 |
| 1526 2768 3667 5570 7520 8978 | 1106 2637 4141 5820 7460 8878 |

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
**DrawDate on:20/12/23**

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:218 | DAY - VISHNU SERIES Dr No:218 |
| 1st Prize Rs.50000/- 522863 | 1st Prize Rs.50000/- 734991 |
| 2nd Prize Rs.7000/- 49664 | 2nd Prize Rs.7000/- 56136 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08182 15107 27201 44863 54737 | 02176 10716 33036 42328 49427 |
| 62625 71233 80886 85783 87908 | 52745 57564 67316 86735 91699 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0516 2250 4543 4709 5520 6113 6398 | 1940 2420 3364 3893 4624 5302 7331 |
| 6893 7037 8482 | 8215 8646 8813 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0503 1959 2267 2794 4448 6250 6980 | 0027 0475 1542 1722 1734 2042 3241 |
| 7865 8507 8765 | 5364 6994 7607 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1111 2603 3815 4892 7109 8805 | 0044 1502 2421 4402 5968 7461 8863 |
| 0071 1175 2627 3917 4956 7128 8853 | 0260 1504 2467 4405 6097 7625 8964 |
| 0075 1196 2762 3976 5170 7179 9167 | 0286 1580 2483 4459 6248 7875 9002 |
| 0306 1437 2834 4081 5265 7210 9223 | 0316 1594 2803 4646 6317 7886 9194 |
| 0338 1492 2868 4219 5314 7280 9334 | 0360 1638 2824 4763 6462 7986 9198 |
| 0342 1525 2902 4296 5317 7514 9420 | 0477 1739 2982 4795 6495 8007 9422 |
| 0370 1626 2966 4326 5423 7769 9564 | 0507 1802 2996 4980 6535 8206 9563 |
| 0447 1638 3208 4354 5534 7791 9806 | 0578 1865 3093 4992 6554 8243 9739 |
| 0459 1666 3317 4409 5587 7828 9883 | 0685 1903 3234 5043 6892 8261 9783 |
| 0512 1972 3347 4426 5939 7974 9959 | 1034 2160 3272 5588 6980 8301 9994 |
| 0569 2040 3452 4433 6225 7997 | 1208 2161 3604 5713 7133 8466 |
| 0709 2119 3524 4607 6472 8080 | 1235 2174 4092 5811 7273 8623 |
| 0759 2261 3529 4640 6885 8396 | 1327 2210 4263 5871 7357 8625 |
| 1022 2451 3534 4735 6960 8498 | 1342 2286 4265 5872 7425 8696 |
| 1032 2510 3781 4807 7093 8537 | 1402 2399 4362 5901 7426 8851 |

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
**DrawDate on:20/12/23**

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:218 | DAY - LION SERIES Dr No:77 |
| 1st Prize Rs.50000/- 735946 | 1st Prize Rs.50000/- 523310 |
| 2nd Prize Rs.7000/- 68148 | 2nd Prize Rs.7000/- 78208 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13265 13667 24283 35321 46690 | 12632 23662 34848 45324 45949 |
| 57234 68633 79852 81876 92545 | 56293 67741 78655 89540 91211 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1075 1620 3234 4463 4518 4734 5926 | 0151 0950 2343 3015 4653 5229 5633 |
| 7268 7804 9176 | 7517 8782 9419 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0342 0918 1018 1112 2475 6393 7230 | 1421 2239 2792 2826 3764 5090 7064 |
| 7520 7678 9198 | 8088 8602 9296 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0018 1193 3071 4555 6134 7269 8843 | 0462 1893 3171 5000 6723 7927 9154 |
| 0172 1300 3228 4680 6270 7493 9027 | 0506 1918 3248 5098 6952 7940 9248 |
| 0187 1491 3229 4686 6281 7581 9104 | 0523 1933 3384 5109 6961 7963 9359 |
| 0326 1711 3267 4827 6373 7590 9213 | 0605 2067 3629 5214 7083 8006 9401 |
| 0411 1729 3310 4841 6660 7811 9330 | 0633 2154 3661 5245 7085 8023 9530 |
| 0576 1832 3356 4850 6685 7904 9616 | 0750 2171 3670 5403 7092 8176 9546 |
| 0687 2215 3370 4878 6700 7934 9652 | 0834 2195 3773 5443 7140 8329 9705 |
| 0719 2424 3521 4985 6734 8008 9787 | 0889 2458 3809 5484 7157 8365 9717 |
| 0759 2513 3562 5045 6806 8101 9926 | 0983 2557 3857 5888 7239 8367 9847 |
| 0830 2569 3614 5144 6846 8274 9933 | 1053 2672 3859 6006 7313 8533 9882 |
| 0857 2582 4038 5292 7022 8303 | 1313 2805 3908 6331 7433 8692 |
| 0900 2634 4284 5529 7054 8432 | 1318 3079 3940 6483 7491 8717 |
| 0908 2888 4412 5535 7071 8774 | 1507 3097 4927 6564 7553 8772 |
| 0957 2971 4461 5561 7095 8810 | 1534 3109 4949 6604 7745 8823 |
| 1048 3024 4523 5816 7181 8842 | 1596 3133 4975 6675 7809 8947 |

# మేడిగడ్డ వద్దన్నారు..

ప్రారంభించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆలోచనలు మొదలయ్యాయి. వాస్తవంగా తుమ్మిడి హట్టిని వద్దని మేడిగడ్డ వద్ద ప్రారంభించాలని ప్రతిపాదన ముందుకు వచ్చినప్పుడు ఆనాటి టీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణకు చెందిన నీటి పారుదల శాఖలో పని చేసి రిటైర్ అయిన ముగ్గురు చీఫ్ ఇంజనీర్లు, ఒక రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్‌కు చెందిన మరొక ప్రతినిధితో కూడిన బృందం ప్రభుత్వం సమకూర్చిన హెలిక్యాప్టర్‌లో వెళ్లి సమగ్ర సర్వేను నిర్వహించారు. లోతైన అధ్యయనం చర్చోపచర్చల అనంతరం మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు ప్రారంభించడం సరికాదని స్పష్టమైన సూచనలతో ఒక నివేదిక ప్రభుత్వానికి అందించారు. ఒకవేళ తుమ్మిడిహట్టి వద్ద వద్దనుకుంటే కొద్దిగా కిందికి వెళ్లి పరిసరాల్లో మరొక ప్రాంతాన్ని పరిశీలించవచ్చునని ఆ నివేదికలో అభిప్రాయపడ్డారు. అంతేకాని మేడిగడ్డ వద్ద మాత్రం ప్రాజెక్టు నిర్మాణం అనుకూలం కాదని స్పష్టంగా ఆ నివేదికలో పేర్కొన్నారు. అందుకు ఎన్నో కారణాలు కూడా వెల్లడించారు. ఆ నివేదికను పట్టించుకోకుండానే కాళేశ్వరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. దీంతో నిర్మాణ వ్యయం పెరిగింది.అంతేకాదు, పెరిగిన నిర్వహణ వ్యయం ఒక్క ఏడాదే కాదు ప్రతీ ఏడాది భరించాల్సి వస్తుంది. అందువల్ల అదనంగా భారం పడుతుందని వార్త హెచ్చరించింది. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి వరకు ఎంత వ్యయం చేయవలసి వస్తుందో అదే తుమ్మిడిహట్టి వద్ద నుంచి ఎల్లంపల్లి వరకు ఎంత ఖర్చు అవుతుందో అంచనా లెక్కలతో సహా వార్త వివరంగా ప్రచురించింది. మరొకపక్క కోట్లాది రూపాయలు వ్యయం చేసి తుమ్మిడిహట్టి నుండి ఎల్లంపల్లి వరకు చేపట్టిన ఐదు ప్యాకేజీల్లో ఒకటి రెండు ప్యాకేజీల కొంతమేరకు అప్పటికే పనులు పూర్తయ్యాయి. పెద్దవాగుపై అక్విడేట్ నిర్మాణానికి అవసరమైన పిల్లర్ల పని కూడా ప్రారంభించారు. ఆ మేరకు 18 వందల కోట్ల రూపాయల వరకు బిల్లులు కాంట్రాక్టర్లకు చెల్లించారు. ఇపుడు ఆ పనులు నిరుపయోగం అయ్యాయి. తవ్విన కాల్వలు పూడిపోయే దశకు చేరుకున్నాయి. మేడిగడ్డ బ్యారేజి పిల్లర్లు కుంగడంతో ఇతర సమస్యలు కూడా ముందుకు వచ్చాయి. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని స్థాయిల్లోనూ చర్చ జరుగుతున్నది. ఈ వ్యవహారాన్ని ఎనిమిదేళ్ల క్రితమే 'ప్రాణహిత'ను ప్రశ్నార్థకంగా మార్చొద్దు?' అనే శీర్షికతో వార్త ప్రచురించింది. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం పరిశీలించాల్సిన అంశాలు కూడా అందులో కొన్ని ఉన్నాయి. నష్ట నివారణ చర్యలు తీసుకోవడానికి ఆ వ్యాసం కొంతమేరకు తోడ్పడుతుంది.

-ఎడిటర్

## బాక్సర్ హుసాముద్దీన్‌కు అర్జున అవార్డు

పోటీల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా చేసిన కోచ్‌లకు ఈ అవార్డును ఇస్తుంది.

**అర్జున అవార్డులకు ఎంపికైనా ఆటగాళ్లు వీరే..**

అర్జున అవార్డు గ్రహీతల్లో అర్చరీ నుండి ఒజాస్ ప్రవీణ్, అదితి గోపీచంద్ స్వామి, అథ్లెటిక్స్ నుండి శ్రీశంకర్, పారుల్ చౌదరి, బాక్సింగ్ నుండి మహ్మద్ హుసాముద్దీన్, చెస్ క్రీడాకారిణి వైశాలి, ఈక్వెస్ట్రియన్ ప్లేయర్ దివ్యకృతి సింగ్, గోల్ఫ్ నుండి దీక్షా దగర్‌లు ఉన్నారు. ఇక హాకీ క్రీడాకారులు కృష్ణ బహదూర్, సుశీలా చానులు, కబడ్డీ ప్లేయర్లు పవన్‌కుమార్, రీతూ నేగీ, ఖోఖో క్రీడాకారుడు నస్రీన్ కూడా అర్జున అవార్డులను పొందారు. లాన్ బౌల్స్ నుండి పింకి, షూటింగ్ క్రీడాకారులు ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, ఈశా సింగ్, స్క్వాష్ నుండి హరిందర్ పాల్ సింగ్ సంధూ, టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి అహ్యాక ముఖర్జీ, రెజ్లింగ్ యోధులు అంతిమ్ పంగల్, నరోమ్ రోషిబినాదేవి, పారా అర్చరీ నుండి శీతల్ దేవి, అంధుల క్రికెట్ నుండి ఇల్లూరి అజయ్ కుమార్‌రెడ్డి, పారా కనోయింగ్‌కు సంబంధించి ప్రాచి యాదవ్‌లకు అర్జున అవార్డులు దక్కాయి.

**ద్రోణాచార్య అవార్డులు..**

దేశ వ్యాప్తంగా ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైనా వారిలో రెజ్లింగ్‌లో లలిత్ కుమార్, చెస్‌లో ఆర్‌బి రమేశ్, పారా అథ్లెటిక్స్‌లో మహావీర్ ప్రసాద్ సైని, హాకీలో శివేంద్ర సింగ్, మల్లఖంబ్‌లో గణేష్ ప్రభాకర్‌తో పాటు, ద్రోణాచార్య అవార్డలలో అందచేసే లైఫ్ టైమ్ కేటగిరీ అవార్డులలో గోల్ఫ్ కోచ్ జస్కిత్ సింగ్ గ్రెవాల్, కబడ్డీ కోచ్ భాస్కరన్, టేబుల్ టెన్నిస్ కోచ్ జయంత కుమార్ పుషిలాల్ ఉన్నారు.

**ధ్యాన్‌చంద్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డులు..**

కాగా ధ్యాన్‌చంద్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డులు పొందిన వారిలో బ్యాడ్మింటన్ నుండి మంజూష కన్వర్, హాకీ నుండి వినీత్‌కుమార్ శర్మ, కబడ్డి నుండి కవితా సెల్వరాజ్‌లు ఉన్నారు.



బుధవారం పార్లమెంటు వద్ద ప్రధాని మోడీతో భేటీ అయిన బెంగాల్ సిఎం మమత

# శ్వేతపత్రంతప్పులతడక

బడ్జెట్ అంచా వ్యయాలకు సంబంధించి కాగ్ రిపోర్టు చూశామని అందులో బడ్జెట్ అంచనా రూ.2,31,142 కోట్ల ఉంటే రూ.2,31,642 కోట్లు అని చూపించారు. వ్యయాల్లో కూడా రూ.2,61,932 కోట్లు కాగ్ రిపోర్టు ఆధారంగా 2,54,252 కోట్లు ఉన్నారు. దాదాపు ఏడువేల కోట్ల రూపాయలు అధికంగా వ్యయాలుచూపారనిఆయన దుయ్యబట్టారు. శ్వేత పత్రంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యయం-తెలంగాణ వాటా కింద 1956-57నుంచి 2013-14వరకు 41.68శాతం ఖర్చు చేసినట్లు గంపగుత్త లెక్క తీశారని తెలిపారు. ఈ లెక్కలు శుద్ధ తప్పని హరీష్ కొట్టిపారేశారు. కావాలంటే దీనిపై హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. మొత్తం లెక్కలు తీసి నిజానికి ఎంత ఖర్చయ్యిందో చూపించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. తమకు అందిన సమాచారం ప్రకారం తెలంగాణ అధికారులపై నమ్మకం లేక రిటైర్డ్ అధికారి సస్పెండ్ అయిన ఏపి అధికారులతో ప్రిపేర్ చేయించారని అన్నారు.ఆ వివరాలు,వాస్తవాలను అవసరం వచ్చినప్పుడు బయట పెడుతామని తెలిపారు. ఈ రిపోర్టు ఏఏ అంశాలలో గత ప్రభుత్వాన్ని తప్పు పట్టొచ్చో ఏఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నాయో చూపించాలో తమకు కన్వినెంట్‌గా ఉన్న దాన్ని బట్టి రెడీ చేయించినట్లు కనపడుతుందని హరీష్‌రావు అన్నారు. గత పదేళ్ళలో చాలా రంగాల్లో ప్రగతి సాధించిందని అనేక రంగాల్లో మెరుగ్గాఉన్నామని ఆయన అన్నారు. సాధారణంగా అప్పులను డెడ్ టు జిఎస్‌డిపి రేషియో చూస్తాం. కానీ ఈ టెబుల్‌ను ఇందులో పెట్టకుండా డెట్ టు రెవెన్యూ రిసిప్ట్‌ను చూపించారు. జాతీయంగా అయినా అంతర్జాతీయంగా అయినా అప్పులను డెట్ టు జిఎస్‌డిపి రేషియోలో కొలుస్తారు. కానీ ఇందులో ఆ టేబుల్ ఎక్కడా చూపించలేదు. అది కూడా ఒక్క కరొనా సంవ్సరాన్ని తీసుకొని దాని ప్రకారం చూసించే ప్రయత్నం చేశారని హరీష్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. వాస్తవానికి రిజర్వ్ బ్యాంక్ లెక్కల ప్రకారం డెట్ టు జిఎస్‌డిపి రేషియో చూస్తే అప్పులు తక్కువ తీసుకున్న రాష్ట్రల్లో కింది నుంచి ఐదో స్థానంలో ఉన్నాం అని టి.హరీష్ సభకు వివరించారు. మనకంటే 22 రాష్ట్రాలు ఎక్కువ అప్పులు తీసుకున్నాయి. మొన్నటిదాక కాంగ్రెస్ అధికారంలో వున్న రాజస్థాన్‌లో 2022-23 నాటికి 537013 కోట్ల రూపాయలు అప్పులు కర్నాటక కూడా 53,5157 కోట్ల ఉన్నాయి. కానీ ఇవన్నిచూపించకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం గత తొమ్మిదేండ్లలో 3,36,916 కోట్ల రూయాలు మూలధనం వ్యయం జరిగిందని కానీ ఈ రిపోర్టులో దానిని చూపించే ప్రయత్నం చేయలేదని హరీష్‌రావు ఆరోపించారు. మూలధన వ్యయం రాష్ట్రభవిష్యత్‌లో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సొంత ఆదాయ వనరుల విషయంలో దేశానికి మార్గదర్శకంగా వుందని రిజర్వుబ్యాంక్, కాగ్ కూడ ప్రశంసలు అందుకున్నది తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. మెడికల్ అండ్ హెల్త్ విషయంలో రూ. 2,432 కోట్లు వుంటే రూ.12,161 కోట్లు కేటాయించామని తెలిపారు. వైద్యం ఆరోగ్యంపై ఆరు రెట్లు బడ్జెట్ పెంచాం అన్నారు.

# కాళేశ్వరం అద్భుతం కాదు.. వృథా వ్యయం

వస్తుందని చూపించారని విమర్శించారు. మిషన్ భగీరథను గూర్చి గొప్పలు చెబుతున్నారని, 2014 కి ముందు మనం మంచి నీళ్లు తాగలేదా? నీళ్లేలేవా ? ఊరూరా నీళ్ల ట్యాంకులే లేవు అన్నట్లుగా మాట్లాడుతున్నారని, అదేదో శివుని తలమీది నుంచి గంగను తీసుకువచ్చి కాళేశ్వరంలో పారించి తిరిగి నల్లాల ద్వారా అద్భుతం అని చెప్పుకోవడం, రోల్ మోడల్ అని సత్యదూరమైన ఉపన్యాసాలిస్తున్నారని నిప్పులు చెరిగారు.

2019 -20 లో గ్రామపంచాయితీల ద్వారు రూ.1,030 కోట్లు, మున్సిపాలిటీల ద్వారా రూ. 360 కోట్లు, కార్పొరేషన్ల ద్వారా రూ.169 కోట్లు, పరిశ్రమల ద్వారా రూ. 4,145 కోట్లు మొత్తం రూ. 5,706 కోట్లు వస్తాయని బ్యాంకులను కేసిఆర్ సర్కార్ మభ్యపెట్టిందని మొత్తంమీద రూ. 10,800 కోట్లు ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తామని అప్పులు తెచ్చారని విమర్శించారు. వాస్తవంగా సాగునీరు, తాగునీటితో వ్యాపారం చేస్తామని రాసిచ్చారని ఈ అప్పులకు సంతకాలు చేసిందెవరు ?, రైతుల నుండి ఆ డబ్బులు ముక్కుపిండి వసూలు చేసే పరిస్థితి కల్పించారని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

2015 -16 కంప్ట్రోలర్ ఆఫ్ అడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ప్రకారం తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టుకునేందుకు అప్పులు తీసుకోవాల్సిన దుస్థితి ఉందని మండిపడ్డారు. 2018- 19 బడ్జెట్ రూపకల్పన కూడా లోప భూయిష్టంగా ఉందని, ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోవాలని లేకపోతే రాష్ట్రం నష్టపోతుందని కాగ్ మొట్టికాయలు వేసిందని సిఎం ఆరోపించారు. తాను చెప్పేవన్నీ వాస్తవాలని, సభను తప్పుదోవపట్టించిన హరీష్ రావుపై చర్యలు తీసుకునే విషయం పరిశీలించాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 21-12-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, మార్గశిర మాసం, దక్షిణాయనం హేమంత ఋతువు, శుక్లపక్షం
నవమి ఉ.9.37, రేవతి రా.10.08, వ.ఉ.10.33-12.06, దు.ఉ.10.14-10.58, 2) మ.2.40-3.25
శుభసమయం లేదు, మూల కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కళా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు. స్వల్ప ధనలాభ సూచన.

**వృషభం :** పరపతికలిగిన వారితో పరిచయాలు ఉపకరిస్తాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మిథునం :** ఆదాయ వ్యయాలలో సమతుల్యత లోపించకుండా జాగ్రత్త వహించండి. ధనలాభం.

**కర్కాటకం :** టీం వర్క్‌ను టీం స్పిరిట్‌తో పూర్తి చేస్తారు. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవరం

**సింహం :** అవసరాలకు తగినంతగా ధనాన్ని సమకూర్చుకోగలుగుతారు.

**కన్య :** జీవితభాగస్వామితో స్వల్పమైన వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. వాహన యోగం.

**తుల :** ప్రయాణాలు, చర్చలు మొదలైన అంశాలతో కాలయాపన చేస్తారు. ఏకాంతాన్ని కోరుకుంటారు.

**వృశ్చికం :** క్రమశిక్షణాయుతమైన జీవితాన్ని అలవరచుకోవడానికి శ్రీకారం చుడతారు.

**ధనుస్సు :** పనులను విజయపథంలో నడిపించడానికి పట్టుదలను కలిగి ఉంటారు.

**మకరం :** ప్రత్యర్థి వర్గంపై విజయాన్ని సాధిస్తారు. సౌమ్యమైన ప్రవర్తన కలిగి ఉంటారు.

**కుంభం :** పాత ఋణాలను కొంతవరకుత తీరుస్తారు. చిరుతిండ్లను ఇష్టపడతారు.

**మీనం :** ఆచితూచి వ్యవహరిస్తారు. అయినప్పటికీ మానసికంగా శారీరకంగా వత్తిడికి లోనవుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఎంపీల సస్పెన్షన్

ఆమోదించింది. అనంతరం స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఎంపిలు థామస్ చళికందన్, ఎఎం ఆరిఫ్‌పై వేటు వేశారు. ఈ శీతాకాల సెషన్ మొత్తానికి వారిని సస్పెండ్ చేశారు. పార్లమెంట్ చరిత్రలో ఒక సెషన్‌లో ఇంతమందిపై వేటు వేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. లోక్‌సభలో ఇప్పటికే గతవారం 13 మందిని, సోమవారం మరో 33 మందిని సస్పెండ్ చేయగా మంగళవారం 49 మందిపై వేటు పడింది. దీంతో దిగువ సభ నుంచి సస్పెండ్ అయిన ఎంపిల సంఖ్య 97కి చేరింది. రాజ్యసభలో ఆ సంఖ్య 46గా ఉంది.

## పల్లవి ప్రశాంత్ అరెస్టు

చేసిన కారణంగా పల్లవి ప్రశాంత్‌తో పాటు అతని అభిమానులపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా పల్లవి ప్రశాంత్ విజయం అనంతరం గజ్వేల్ మండలం కొల్గూరుకు వచ్చిన అతన్ని ఉదయం నుండి పోలీసులు అరెస్ట్ చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎట్టకేలకు రాత్రి 7 గంటల ప్రాంతంలో పక్కా సమాచారంతో పల్లవి ప్రశాంత్‌ను కొల్గూరు గ్రామంలో అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు. అక్కడ అభిమానులు, గ్రామస్తులు పల్లవి ప్రశాంత్‌ను అరెస్ట్ చేయవద్దని పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. పోలీసులు వారందరినీ పక్కకు జరిపి పల్లవి ప్రశాంత్‌తో పాటు తన సోదరుడు మహావీర్‌ను కొల్గూర్ నుండి కోమటిబండ రింగ్‌రోడ్డు మీదుగా హైద్రాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కేసులో పల్లవి ప్రశాంత్‌ను ఏ-1గా చూపించారు. పల్లవి ప్రశాంత్ అరెస్ట్‌తో కుటుంబసభ్యులు, అభిమానులు నిరాశపడ్డారు.

**తనపై కేసు నమోదు చేయడం బాధాకరం**

ఇదిలా ఉండగా పల్లవి ప్రశాంత్ ఓ యూట్యూబ్‌లో మాట్లాడుతూ 105 రోజులుగా బిగ్‌బాస్‌లో ఉండి విజయం సాధించిన ఆనందం ఎంతోసేపు లేకుండా చేశారని, ఆ గొడవకు నాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అది ఎవరు చేశారో తనకు తెలియదని, తనపై కేసు నమోదు చేయడం బాధాకరమన్నారు.

# చేనేత రంగంలో జరుగుతున్న కృషి గొప్పది

## ఈ కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయం: రాష్ట్రపతి ద్రౌపదిముర్ము



బుధవారం భూదాన్‌పోచంపల్లి సభలో జాతీయ గీతం ఆలపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

**వలిగొండ, ప్రభాతవార్త:** చేనేత రంగంలో జరుగుతున్న కృషి గొప్పదని, తమ కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయమని భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. శీతాకాల విడిదిలో భాగంగా బుధవారం భూదాన్ పోచంపల్లి సందర్శనకు వచ్చిన భారత రాష్ట్రపతికి హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కేంద్ర జౌళిశాఖ కార్యదర్శి రచన షా, రాష్ట్ర చేనేత శాఖ కార్యదర్శి అలుగు వర్షిణి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే ఘన స్వాగతం పలికారు. తెలుగు రాష్ట్రపతి పోచంపల్లిలోని శ్రీరంజన్ సిల్క్ ఇండస్ట్రీ ప్రొడక్షన్ కంట్రోల్ యూనిట్స్ ను సందర్శించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన పెవిలియన్ థీమ్ సందర్శించి నూలు నుండి వస్త్ర ఉత్పత్తి పరిణామక్రమాన్ని తెలియజేసే చేనేత స్టాళ్ళను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆచార్య వినోబా భావే చిత్రపటానికి రాష్ట్రపతి పూలమాల వేసి ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. మహిళలు చరఖాలతో నూలు వడకడాన్ని రాష్ట్రపతి పరిశీలించారు. అనంతరం సభా వేదికలో పాల్గొన్నారు. చేనేత రంగంలో కృషి చేస్తున్న అవార్డు గ్రహీతలు భోగ సరస్వతి, లోక శ్యామ్‌కుమార్, కూరపాటి వెంకటేశం, చేనేత రంగం పట్ల తమ అనుభవాలను పంచు కున్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ప్రసంగిస్తూ మీ మధ్యలోకి ఇలా రావడం చాలా సంతోషంగా ఉందని, చేనేత రంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకారంగా ఉందని, 35 లక్షల మంది ప్రతి రోజు తమ జీవనోపాధిని పొందు తున్నారన్నారు. తెలంగాణలో నేసిన వస్త్రాలు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచాయని, పోచంపల్లి, వరంగల్, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట వస్త్రాలకు ఒక ప్రత్యేకత ఉన్నదని, వీటికి జీ.ఐ. టాగ్ రావడం జరిగిందని అన్నారు. చేనేత రంగాన్ని భవిష్యత్ తరాలకు తీసుకు వెళుతున్న మీరు నేసే చీరలను చూసి ఆనందం కలిగిందని, ఇది భారతీయ సంస్కృతిలో ఒక భాగమని అన్నారు. యూఎన్‌డబ్ల్యూటీవో ప్రపంచ పర్యాటక రంగంలో 2021 సంవత్సరంలో పోచంపల్లి ప్రాంతాన్ని పర్యాటక గ్రామంగా ప్రకటించడం పట్ల మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. చేనేత రంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి అండగా ఉండాలని అన్నారు. చేనేత రంగంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నా ప్రాంతం నుండి కొంతమందిని ఇక్కడికి తీసుకువచ్చి చేనేత రంగం పని తీరును పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే అని సౌకర్యాలు వాడుకొని మీరు ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఫ్యాషన్ డిజైన్ రంగంలో పోచంపల్లి చేనేత కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయమని, చేనేత కళను భావితరాలకు అందించడం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం హర్షణీయమని, పోచంపల్లి చేనేత కార్మికులు ఇచ్చిన సలహాలను పరిగణలోకి తీసుకుంటానని హామీ ఇచ్చారు. పోచంపల్లి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అన్నారు.

కాగా రాష్ట్రపతి హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో హెలికాప్టర్ రెక్కల గాలికి ఏసీపీతో సహా ఇద్దరు కానిస్టేబుల్స్ కింద పడగా స్వల్ప గాయాలయ్యాయి.

# సస్పెండ్ అయిన ఏపి అధికారితో శ్వేతపత్రం!

### సిఎం పాత గురువు, శిష్యులు వండివార్చారు

### హరీష్‌రావు వ్యాఖ్యలకు అభ్యంతరం తెలిపిన శ్రీధర్‌బాబు

### ఆర్భాటాలకు అప్పుల డబ్బులు ఖర్చుచేశారు : పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబర్20, ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఎగ్గొట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం పేరుతో డ్రామా చేస్తోందని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే మాజీ ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డి పాతగురువు శిష్యులు ఈ శ్వేతపత్రం స్టోరిని వండి వార్చారని హరీష్‌రావు మండి పడ్డారు. ఏపిలో సస్పెండ్ అయి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఈ శ్వేతపత్రం తయారీ వెనుక ఉన్నార న్నారు. ఏ ప్రభుత్వం వద్ద బీరువాల్లో నగదు వుండదని ఇది నిరంతర ప్రక్రియ అంటూ హరీష్‌రావు అనడంతో శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ శ్వేతపత్రం తయారు చేసివారు ఎవరో ఋజువులతో చెప్ప గలరా మీరు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. సీనియర్ శాసనసభ్యులు హరీష్‌రావుగారు జీతాలు నెలనెల ఒకటో తారీఖు ఇవ్వక పోవడం దివాళా తీయడం కాదా అని ప్రశ్నించారు. హరీష్ రావు వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. అప్పుతెచ్చి ఆర్భాటాలకు నిరుపయోగమైన వాటికి ఖర్చుచేశారని అందుకే నెలనెల నిర్ణీత కాలంలో జీతాలు పెన్షన్ ఇవ్వలేదని ఆరోపించారు. హుస్నాబాద్‌లో మునిసిపల్ అధికారులు శిథిలావస్థలో వున్న ఇంటిని ఖాళీ చేయాలని సూచించిన వారికి అందులోనే వుంటున్నారు ఎందుకంటే వారికి డబుల్‌బెడ్ ఇవ్వలేదన్నారు. ప్రాధాన్యత క్రమంలో కుండా నిధులు వెచ్చించారని ప్రభాకర్ అన్నారు.

# బోరుబావివద్ద మోటార్లపై ఉత్తమ్ హరీష్‌రావు మాటలయుద్ధం

**హైదరాబాద్, డిసెంబర్ 20,ప్రభాతవార్త :** మోటార్లకు మీటర్లు అంశంపై బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం మొదలైంది. మోటార్లకు మీటర్లు పెట్టమని కేంద్రం చెప్పిందని ఎమ్మెల్యే హరీశ్‌రావు అనగా ఆ మాటలపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు. మోటార్లకు మీటర్లు పెట్టమని కేంద్రం చెప్పిందా లేదా అని హరీష్‌రావు ప్రశ్నించగా విద్యుత్‌బిల్లులు కట్టమని కేంద్రం ఎక్కడా చెప్పలేదని మంత్రి అన్నారు. హరీష్‌రావు అప్పులు ఎడాపెడా తీసుకోవడం మా విధానం కాదని వివరించడానికి ఉదయ్‌స్కీమ్ ఎందుకు చేరలేదో వివరించారు. "మేము అప్పులు తీసుకోవాలనుకుంటే విద్యుత్ సవరణల విషయంలో కేంద్రప్రభుత్వం0.5శాతం ఎఫ్‌ఆర్‌బిఎంలో వెసులుబాటు కల్పిస్తామని చెప్పింది. నిజంగా మాకు రాష్ట్ర ప్రయోజనాలకంటే అప్పులే ముఖ్యమని అనుకుంటే రూ.35వేల కోట్లు అదనంగా వచ్చేవి. నాటి కేంద్రప్రభుత్వం షరతుల్లో బోరుబావుల దగ్గర మీటర్లు పెట్టించి కరెంటు బిల్లులు వసూలు చేయాలని నిర్ణయిస్తే కెసిఆర్ వ్యతిరేకించారు. ఈ ప్రభుత్వం ఎఫ్‌ఆర్‌బిఎం తీసుకోవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాం" హరీష్‌అన్నారు.70లక్షల మంది రైతుల సంక్షేమం కోసం మాత్రమే తాము మీటర్లకు అంగీకారం తెలుపలేదు. దీనికి నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందిస్తూ హరీష్‌రావు మాటలు అవాస్తవం, రైతులకు వ్యవసాయపు కరెంటుకు బిల్లులు కట్టమని ఏచట్టం కేంద్ర ప్రభుత్వంచెప్పలేదు. గతంలో మీ ముఖ్యమంత్రి ఇదే విషయంలో అబద్దంమాట్లాడినారు ఇప్పుడు మీరు కూడాఇదేఅబద్ధం మాట్లాడుతున్నారు నేను అప్పుడు పార్లమెంట్ కమిటిసభ్యుడిగా వున్నాను అని అన్నారు. హరీష్ రావు వెంటనే మీటర్లు పెట్టాక బిల్లులు కట్టమనడం ఖాయం ఎందుకంటే గ్యాస్ సబ్సిడి నగదు బదిలీ చేస్తామని గతంలో చెప్పి ఇప్పుడు మొత్తం గ్యాస్ బిల్లు వినియోగ దారుడితో కట్టిస్తున్నది అదే ప్రభుత్వం ఒకసారి మోటార్లు పెడితే గదే గతవుతుందని ఆయన అన్నారు.

# రూ.2కోట్ల ఎరతో రూ.40 లక్షలు తస్కరణ

### రూ.30 లక్షల నగదు, తెల్ల కాగితాలు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన డీఎస్పీ రెహమాన్



బుధవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రెహమాన్

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** తామేదో గుప్త నిధులు సేకరిస్తున్నామంటూ ప్రజల నుంచి మాయమాటలు చెప్పి డబ్బులు సంపాదించు కుంటున్న ఓ ముఠా గుట్టు రట్టు అయింది. ఎట్టకేలకు వారిని పోలీసులు పట్టుకున్నారు,. గొర్రెల వ్యాపారులను బురిడీ కొట్టించి వారి వద్ద నుంచి రూ.40 లక్షలు లాక్కున్న ఘటనలో అసలు నిందితులను కేవలం పది రోజుల వ్యవధిలోనే లక్ష్మీదేవిపల్లి పోలీసులు ఛేదించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ పెద్దన్న కుమార్‌తో కలిసి డీఎస్పీ రెహమాన్ వివరాలు వెల్లడించారు. ఏ1 నింధితుడిగా ఉన్న మానికల కృష్ణ ఆధ్వ ర్యంలో ఒక గ్యాంగ్ ఏర్పడి గత కొంత కాలం నుంచి గుప్త నిధులకు సంబంధించిన విషయంలో ప్రజలను మోసం చేస్తూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుంటారు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన గొర్రెల వ్యాపారి బోయిన బుచ్చయ్య, వేల్పుల కిరణ్, కనకటి లింగయ్యలను ఎంపిక చేసుకొని తమ వద్ద గొర్రెలు ఉన్నా యని, వారిని నమ్మించి పాల్వంచకు పిలిపించి వారిని సాటివారిగూడెం వద్ద మొర్రేడువాగు అడవిలోకి తీసుకొని మా దగ్గర గొర్రెలు లేవని, గుప్త నిధులకు సంబంధించి రూ.2 కోట్లు ఉన్నాయని, రూ.30 లక్షలు ఇచ్చి ఈ గుప్త నిధులకు సంబంధించి రూ.2 కోట్లు తీసుకొని వెళ్లమని చెప్పి ఆ గొర్రెల వ్యాపారులకు అందులో నుంచే రూ.50 వేలు ఇచ్చి వారిని నమ్మించారు. వారు నమ్మి ఈ నెల 9వ తేదీన రూ.40 లక్షలు తీసుకొని ముద్దాయిలు తమ వద్ద ఉన్న తెల్లకాగితాలు కట్టలను తెల్ల సూపర్ బస్తాలలో ప్యాక్ చేసి వ్యాపారులకు ఇచ్చి వారి వద్ద నుంచి రూ.40 లక్షలు తీసుకొని పారిపోయారు. తర్వాత అందరూ పంచుకోగా ప్రధాన నింధితుడైన మానికల కృష్ణ ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకొని మిగతా డబ్బులను అందరికీ పంచేవాడు. ఈ నేపథ్యంలో తాము మోసపోయామని గుర్తించిన వ్యాపారులు లక్ష్మీదేవిపల్లి పోలీసులను ఆశ్రయించిఫిర్యాదు చేశారు. ఈ నేపద్యంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో అనుమానాస్పదంగా వస్తూ పోలీసులను చూసి తప్పిం చుకోబోగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.30,46,000 నగదుతో పాటు కారును సీజ్ చేశారు. ఏ1 ముద్దాయి అయిన మానికల కృష్ణపై 2011 కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలో రూ.20 వేలు, 2013లో వీఎం బంజర పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.5 లక్షలు, 2013లో దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.50 లక్షలు, 2016లో తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.3 లక్షలు, 2017లో కూసుమంచి పోలీస్ స్టేషన్‌పరిధిలో చీటింగ్ కేసు నమోదైందని, ఈ కేసుల్లో అతన్ని జైలుకు కూడా పంపించారన్నారు. ఈ విషయాన్ని వారా' దినపత్రిక ఈ నెల 12వ తేదీన ముందే ప్రచురితం చేసింది.

**పట్టుబడిన వారిలో** బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజరకు చెందిన మానికల కృష్ణ, అదే మండలం నకిరిపేటకు చెందిన ధరంసోత్ శ్రీను, పాల్వంచమండలం శ్రీనివాసకాలనీకి చెందిన గూడవల్లి ప్రశాంత్, బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజరకు చెందిన రవి, నకిరిపేటకు చెందిన తేజావత్ శివ, అదే గ్రామానికి చెందిన బానోత్ నరేష్‌లు ఉన్నారు.

**పరారీలో ఉన్న వారు..** మోరంపల్లిబంజరకు చెందిన నేల్లుల వెంకన్న, ములకలపల్లి మండలం పూసుగూడెంకు చెందిన లక్ష్మణ్, అదే గ్రామానికి చెందిన భూక్యా నాగ, పూసుగూడెంకు చెందిన తేజావత్ రాము, నకిరిపేటకు చెందిన ధరావత్ రవిలు ఉన్నారు.

# నేను కాదు..సిఎమ్మే తప్పుదోవ పట్టిస్తున్నారు: హరీష్ రావు

**హైదరాబాద్, డిసెంబర్ 21 , ప్రభాతవార్త :** సభను తానేం తప్పుదోవపట్టించడం లేదని సిఎం రేవంత్ రెడ్డే తప్పుదోవపట్టిస్తున్నారని బిఆర్‌ఎస్ సభ్యుడు టి హరీష్ రావు అన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై లఘు చర్చ సందర్భంగా హరీష్ రావుపై సిఎం ఎ రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు హరీష్ రావు సమాధానం ఇచ్చారు. సిఎంగా రేవంత్ రెడ్డి కొత్తగా బాధ్యతలు స్వీకరించారని, ఆయనకు సమస్యలు అర్థం కావడానికి కొంత సమయం పడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు తీసుకున్న రుణంతో పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు కూడా వినియోగించినట్లు వెల్లడించారు. అంతేగాక నిమ్స్, ఫార్మాసిటితో పాటు పలు ప్రాజెక్టులకు వినియోగించామని చెప్పారు. రాష్ట్రం అప్పుల కుప్ప అయితే అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావని హెచ్చరించారు. తాము సుస్థిర ప్రభుత్వం అందించినప్పటికీ ప్రజలు ఓడించారని, మీకు అధికారం ఇచ్చారని, మీ తెలివితేటలతో మా కంటె బాగా పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. మేం ఇంటింటికి నీళ్లిచ్చాం.. మీరు 24 గంటలు నీళ్లివ్వండి..కరెంట్ కూడా నిరంతరాయంగా ఇవ్వండని కోరారు. కానీ గత బిఆర్ ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేయొద్దని, రాష్ట్రానికి చెడ్డపేరు తేవద్దని హరీష్ రావు సూచించారు.

# విదేశీ కరెన్సీ మార్పిడి పేరిట అమాయకులకు టోకరా

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర నేరగాళ్ల ముఠా



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతరాష్ట్ర నేరగాళ్లు.

నిందితుల వద్ద నుంచి జప్తు చేసిన నగదు, ఇతర వస్తువులు.

**హైదరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** విదేశీ కరెన్సీని తక్కువ ధరకు మా ర్పిడి చేస్తామని నమ్మించి అమాయకులను నిండా ముంచుతున్న ఓ అంతరాష్ట్ర నేరగాళ్ల ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏడు లక్షల 47 వేల రూపాయల నగదును, ఒక ద్విచక్ర వాహనాన్ని, ఏడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి శ్రీ బాల బుధవారం మీడియాకు వెల్లడించారు. ఢిల్లీకి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ షేక్ (48), వాహిద్ షేక్ (30), కుల్సుం (30), నిషా (26), బిహార్‌కు చెందిన హాసిం ఆలం (24), యుపికి చెందిన షేక్ నిసర్ అహ్మద్ (35)లు ఒక ముఠాగా ఏర్పడి కొంతకాలంగా గల్ఫ్ దేశాలలో చలామణి అయ్యే దిర్హామ్స్‌లను కొద్దిమేర తమ వద్ద వుంచుకుని వీటి పేరిట మోసాలు చేయసాగారు. తమ వద్ద వున్న విదేశీ కరెన్సీని తక్కువ ధరకు ఇస్తామని అమాయకులను నమ్మిస్తారు. ఇందుకోస ం భారత కరెన్సీని తెప్పిస్తారు. అనంతరం తాము ఎంచుకున్న అమాయకులను జనం ఎక్కువగా వుండే ప్రాంతం వద్దకు రప్పిస్తారు. దీని తరువాత వారి వద్ద నుంచి భారత కరెన్సీ తీసుకుని, దిర్హామ్స్ పేరిట తెల్ల కాగితాలు వుండే బండిళ్లను ఇస్తారు. ఈ బండిళ్లలో పైన, కింద నాలుగేసి దిర్హామ్స్‌లను వుంచి మిగతావన్నీ తెల్ల కాగితాలను వుంచుతారు. దీని తరువాత ఈ బండిళ్లను జనం మధ్య విప్పవద్దని, ఇంటికి వెళ్లి చూసుకోవాలని చెప్పి ఉడాయిస్తుంది నేరగాళ్ల ముఠా. ఈ ముఠా ఇప్పటి వరకు బోయిన్‌పల్లి, తిరుమల్‌గిరి, సంగారెడ్డి పరిధు ల్లో ఇటువంటి నేరాలు చేశాయి. తాజాగా ఈ ముఠా బోయిన్‌పల్లిలో మరో నేరా నికి పాల్పడి ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులకు మంగళవారం రాత్రి దొరికి పోయింది.

పట్టుబడ్డ ముఠా నుంచి ఏడు లక్షల 47 వేల రూపాయల నగదు, ఒక ద్విచక్ర వాహనం, ఏడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు.

# చలి తీవ్రతపై ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** తెలంగాణలో చలి తీవ్రత మరింత పెరిగింది. మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పడిపోతాయని తెలంగాణ స్టేట్ డవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌లను జారీ చేసింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, మిగిలిన జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆరెంజ్ అలెర్ట్ ఉన్న ఏడు జిల్లాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ఎల్లో అలెర్ట్ జారీ చేసిన జిల్లాల్లో 10 నుండి 15 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే ప్రమాదం ఉందని వెల్లడించింది. ఆయా జిల్లాల్లో 7 నుండి 8 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే వీలుందని తెలిపింది.

# వైద్య,ఆరోగ్య శాఖలో బదలీలు

### డీహెచ్‌గా డా.రవీందర్ నాయక్, డీఎంఇగా డా.త్రివేణి

**హైదరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** వైద్య,ఆరోగ్య శాఖలో కీలక పోస్టులకు కొత్త బాధ్యులను నియమించారు. ఇందులో భాగంగా డీహెచ్‌గా డా.రవీందర్ నాయక్, డీఎంఈగా డా.త్రివేణి భూపాల్‌ను నియమిస్తున్నట్లు ప్రభుత్వ కార్యదర్శి డా.క్రిస్టినా చొంగ్తు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా డా.రవీందర్ నాయక్ ప్రస్తుతం ప్రజారోగ్య శాఖలో లెప్రసీ విభాగంలో అడిషనల్ డైరెక్టర్‌గా ఉన్నారు. ప్రస్తుత డీహెచ్ డా.గడల శ్రీనివాస రావు ను ఈ పోస్టు నుంచి రిలీవ్ చేస్తున్న ట్లు ఆమె విడుదల చేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు. కాగా, ప్రస్తుతం డీఎంఈగా కొనసాగుతున్న డా. రమేశ్ రెడ్డి స్థానంలో డా.త్రివేణిని నియమించారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
'e' Procurement Tender Notice No.78/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:20.12.2023

Tender Notice No: : 78/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:20.12.2023
Number of works -13,Value of works Rs. 1310.73 Lakhs
Tender Opening Dt. 20.12.2023, Closing Date 30.12.2023
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-VIII Cell No. 8187897572

Note: For any other details required in respect of above Tender Notice, please contact E.E- VIII:@ www.apeprocurement.gov.in website.

JTO EE-VIII S.E (Works-IV)



FORM NO. 14
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication
OFFICE OF THE RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex, Abids,Hydeabad 500 001
DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RC/2585/2017 15-12-2023
HDFC Bank Ltd
Versus
M/s Shiva Sai Dairy Products And Others
To
(CD 1) M/s. Shiva Sai Dairy Products, 10-196/5, Durganagar, Beside SBI Bank, Bairamalguda, Sagar Road, Hydrabad.
(CD 2) Sri M Parvath Reddy, Partner/Personal Guarantor of M/s. Shiva Sai Dairy Products, No. 10-196/5, Durganagar, Beside SBI Bank, Bairamalguda, Sagar Road, Hyderabad. Also at: Sri M. Parvath Reddy Partner/Personal Guarantor of M/s. Shiva Sai Dairy Products, Plot No. 119, Road No. 6, Durga Nagar Colony, Bairamalguda, R.R. Dist-500079.
(CD 3) Mrs. B Praveena, Partner/Personal Guarantor of M/s. Shiva Sai Dairy Products, 10-196/5, Durganagar, Beside SBI Bank, Bairamalguda, Sagar Road, Hyderabad. Also at: Mrs. B Praveena, Partner/Personal Guarantor of M/s. Shiva Sai Dairy Products, H. No. 21-58/1, Flat No. 102, V. V. Nagar, Dilsukhnagar, Hyderabad - 500060.
(CD 4) Mrs. Kondapuram Lalitha, Partner/ Personal Guarantor of M/s. Shiva Sai Dairy Products, 10-196/5, Durganagar, Beside SBI Bank, Bairamalguda, Sagar Road, Hyderabad. Also at: Mrs. Kondapuram Lalitha, Partner/ Personal Guarantor of M/s. Shiva Sai Dairy Products, H. No. 2-2-1125.125, Narsimha Basti, New Nallakunta, Hyderabad - 500044.
(CD 5) Mrs. Kotha Samantha, Partner/ Personal Guarantor of M/s. Shiva Sai Dairy Products, 10-196/5, Durganagar, Beside SBI Bank, Bairamalguda, Sagar Road, Hyderabad. Also at: Mrs. Kotha Samantha, Partner/ Personal Guarantor of M/s. Shiva Sai Dairy Products, H. No. 18-8-254/1/A/28, West Rakshapuram, Hyderabad - 500059.
(CD 6) Mr. Penmasta V N Ravi Varma, Partner/ Personal Guarantor of M/s. Shiva Sai Dairy Products, H. No. 1-135, Ellapakuru Sivaru, Matlapalem, 1 Block, Matlapalem, West Godavari District - 534 266. Also at: Mr. Penmasta V. N. Ravi Varma, Partner/ Personal Guarantor of M/s. Shiva Sai Dairy Products, 10-196/5, Durganagar, Beside SBI Bank, Bairamalguda, Sagar Road, Hyderabad.
(CD 7) Mrs. Madireddy Nirmala, W/o. Parvath Reddy, Plot No. 119, Road No. 6, Durga Nagar Colony, Bairamalguda, R. R. District - 500079.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) in OA/1681/2017 an amount of Rs.1,48,87,678.83 (Rupees One Crore Forty Eight Lakhs Eighty Seven Thousands Six Hundred Seventy Eight and Paise Eighty Three Only) along with pendentellite and future interest @ 18% simple interest Yearly w.e.f. 12-10-2017 till realization and costs of Rs. 0 (Only) has become due against you (Jointly and severally/Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 01/03/2024 at 10.30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 15-12-2023.
Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL
HYDERABAD (DRT 2)


# మూడు క్రిమినల్ సవరణ బిల్లులకు లోక్‌సభ ఆమోదం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** భారత న్యాయ సంహిత, భారత నాగరికత సురక్ష సంహత,భారత సాక్ష్య అధినీయం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.బ్రిటిష్ కాలం నాటి ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లస్థానంలో కొత్త చట్టాలు అమలులోకి రానున్నాయి. ఇక, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రేపు రాజ్యసభలో ఈ మూడు బిల్లులు ప్రవేశపెట్టనున్నారు.అంతకు ముందు లోక్‌సభలో అమిత్‌షా మూడు బిల్లుకు సంబధించి అమిత్‌షా మూడు బిల్లుల సంబంధించి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ .. ఈ బిల్లులు న్యాయం చేయడానికి తప్ప, శిక్షించడానికి కాదు. వేగంగా న్యాయం చేయడానికి డిజిటల్, ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ సైతం సాక్ష్యంగా పరిగణలోకి తీసుకొచ్చామని అన్నారు. వందేళ్లవరకు ఈ చట్టాలు దేశంలో న్యాయ ప్రక్రియలో ఉపయోగపడతాయని అన్నారు. మైనర్‌పై గ్యాంగ్ రేప్ చేస్తే జీవిత కాలశిక్ష .మైనర్ చనిపోతే నిందితులకు ఉరిశిక్ష.దేశద్రోహానికి జీవితకాల శిక్ష నుంచి 7 ఏళ్లకు మార్పు. నేరం చేసి వేరే దేశానికి పారిపోయినవారు 90 రోజుల్లో కోర్టు ముందు లేదంటే వారి తరఫున ప్రభుత్వ న్యాయవాదిని పెట్టి తీర్పు ప్రకటిస్తాం అలాంటి నేరస్థులను విదేశాలనుంచి తీసుకొని వచ్చి ఉరితీస్తాం.మహిళలకు ఈ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసుకునే అవకాశం అరెస్ట్ అయిన వ్యక్తి కుటుంబీకులకు సమాచారం ఇవ్వాలి. దర్యాప్తు ఎవరైనా ఎక్కడి నుంచైనా జీరో ఎఫ్‌ఐఆర్ దాఖలు చేయవచ్చు. 24 గం.ల్లో దాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ మార్చుకోవచ్చు.నిరాధారంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో పెట్టుకోవడానికి వీలులేదు.అరెస్ట్ అయిన వారి కేసు వివరాలు వారు కుటుంబ సభ్యులకు తెలిపేందుకు ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఒక అధికారి నియామకం ఆర్థిక నేరస్థుల ఆస్తులను వేలం వేసి ప్రభుత్వం ఖజానాకు ఆ డబ్బును మల్లిస్తాం. నేరం సందర్భంగా పట్టుకున్న వాహనాలను కోర్టు ద్వారా 30రోజుల్లో అమ్మేయాలని నిర్ణయం. పోలీస్ స్టేషన్స్ ఆధునీకరణ చేయాలని నిర్ణయం. ఏడేళ్ల జైలు శిక్షపడే కేసుల్లో ఫోరెన్సిక్ టీమ్ దర్యాప్తు తప్పనిసరి.

# కళ్లల్లో కారం కొట్టి కర్రలతో దాడి చేసి..

### మహబూబ్‌నగర్ జిల్లాలో బూరెడ్డిపల్లిలో భూతగాదాలు..

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** భూవివాదంలో ఇరువర్గాలు పరస్పరం దాడి చేసుకున్న ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీలోని బూరెడ్డిపల్లిలో చోటుచేసుకున్నది. వివరాల్లో వెళ్తే..బూరెడ్డిపల్లి సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ వ్యక్తికి చెందిన పొలంలో మరో వర్గం వారు హద్దు రాళ్ల ఏర్పాటు చేసుకుంటుండగా విషయం తెలుసుకున్న మరో వర్గం వారు అక్కడికి చేరుకున్నారు. అడ్డుకునే క్రమంలో తోటులాటు జరిగాయి. అయితే పథకం ప్రకారమే ఓ వర్గం నాయకులు కారం పొడి, కట్టెలతో అక్కడికి చేరుకున్నారు. ఈక్రమంలో ఇరువర్గాలు దాడులకు దిగడంతో ముందే తమ వెంట తెచ్చుకున్న కారం పొడి



ఇరువర్గాలు దాడులు చేసుకుంటున్న దృశ్యం

కండ్లల్లో కొట్టి కర్రలతో దాడికి దిగారు. గుంపులుగా అక్కడికి చేరుకోవడంతో సినిమా తరహాలో తీవ్ర వాతావరణం చోటుచేసుకున్నది. గమనించిన కొందరు డయల్ 100కు సమాచారం అందించడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని చెదరగొట్టారు. అయితే ఈ విషయమై జడ్చర్ల పట్టణ ఎస్సై చంద్రమోహన్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. భూవివాదంలో ఇరువర్గాలు కొట్టుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నది.


JM FINANCIAL HOME LOANS

JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : U65999MH2016PLC288534
కార్పొరేట్ కార్యాలయం : 3వ అంతస్తు, బిల్డింగ్ B, A-వింగ్, సుప్రీమ్ IT పార్క్, ప్లాట్ నం. 68-E OFF దత్తాపాద రోడ్, బోరివల్లి ఈస్ట్, ముంబై-400 066

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 (రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద

రూల్స్ యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ మరియు చట్టం క్రింద JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (JMFHLL) యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు అయినందున చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం ఆయా నోటీసు తేదీల నుండి 60 రోజులలోగా ఆయా డిమాండు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు దిగువ లిస్టెడ్ (ఆబ్లిగేటర్స్ ఒకరు లేదా కలిపి రిఫరు చేయబడును)/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు, రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/ హామీదారులకు పిలుపునిస్తూ దిగువ పేర్కొన్న తేదీలలో ఇప్పటికే వివరమైన డిమాండు నోటీసును జారీ చేసినారు. రిజిస్టర్డ్ పోస్ట్ A.D ద్వారా సదరు నోటీసుల కాపీలు సర్వ్ చేయబడినవి మరియు దిగువ సంతకందారు వద్ద అందుబాటులో ఉండును మరియు సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు, సాధారణ పనివేళల్లో ఏదైనా పని రోజున దిగువ సంతకందారు నుండి ఆయా కాపీలను అవసరమైనచో సేకరించు కొనవచ్చును.

పై విషయమై మరొకసారి సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులకు ఇందుమూలముగా సూచించునది ఏమనగా సదరు ఆబ్లిగేటర్స్ ద్వారా నిర్వహించబడిన ఇతర డాక్యుమెంట్లు/రైటింగ్స్ మరియు రుణ అగ్రిమెంటుతో చదువబడే రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు దిగువ పేర్కొన్న ఆయా తేదీల నుండి దిగువ వివరించిన విధంగా తదుపరి వడ్డీతో పాటు ఆయా వారి పేర్ల ఎదురుగా దిగువ సూచించిన మొత్తం, ఆయా నోటీసుల తేదీ నుండి 60 రోజులలోగా JMFHLL కి చెల్లించవలెను. రుణ చెల్లింపు బకాయి కొరకు సెక్యూరిటీగా, సదరు ఆబ్లిగేటర్స్ ద్వారా JMFHLL కి దిగువ సెక్యూర్డ్ ఆస్తులు తనఖా పెట్టబడినవి.

| రుణఅకౌంట్ నంబరు | రుణగ్రహీత/సహరుణగ్రహీత /హామీదారుల పేరు | రావలసిన బకాయి మొత్తం | 13(2) నోటీసు తేదీ మరియు NPA తేదీ |
|---|---|---|---|
| HHYD 23000038904 | 1. శ్రీ మద్ది సాయిరాజ్ యాదవ్ 2. శ్రీమతి మద్ది అన్నపూర్ణ | రూ. 37,38,096/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల, తొంభై ఆరు మాత్రమే) 11-డిసెంబర్-2023 నాటికి బకాయి | 13(2) యొక్క తేదీ: 11-డిసెంబర్-2023, NPA యొక్క తేది : 5-డిసెంబర్-2023 |

సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తులు/తనఖాపెట్టిన ఆస్తుల వివరణ
నారాపల్లి SRC క్రింద, తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పోచారం గ్రామం మరియు మునిసిపాలిటీ వద్ద సర్వే నం.లు 28 మరియు 29లో బహిరంగ భూమి యొక్క ఉత్తరపు భాగంపై (747.33చ.గజాల మొత్తం బ్లాక్ ఏరియాలో) 50 చ.గజాల విస్తీర్ణ భూమి యొక్క అవిభాజ్య వాటాతో కలిపి (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని) 1323 చ.అడుగుల యొక్క బిల్ట్-అప్ ఏరియా కలిగివున్న అరుణా రెసిడెన్సీ"గా తెలిసివున్న భవనంలోని PTIN నం. 1228321125, ఇం.నం.1-28/A/201, రెండవ అంతస్తులో, ఫ్లాట్ నం.201 అది మొత్తం అంతా మరియు సరిహద్దులచే : **తూర్పు :** కారిడార్. **పడమర :** బహిరంగం. **ఉత్తరం :** బహిరంగం. **దక్షిణం :** లిఫ్ట్ మరియు డక్ట్.

★ రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు సంభవించు ఇన్సిడెంటల్ ఖర్చులు, ధరలు, చార్జీలు వగైరా, పైన పేర్కొన్న తేదీలలో ఆయా డిమాండు నోటీసులలో పేర్కొన్న రేటు వద్ద అదనపు వడ్డీ, తదుపరి వడ్డీతో. పైన తెలిపిన విధంగా JMFHLL కి చెల్లించుటలో సదరు ఆబ్లిగేటర్స్ విఫలమైనచో, అపుడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద స్థిరాస్తులు/పై సెక్యూర్డ్‌ఆస్తులపై JMFHLL ప్రొసీడ్‌అగును మరియు పరిణామాలు మరియు ధరలకు అనుగుణంగా సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు వర్తించు నిబంధనలను అన్నింటినీ భరించవలసి ఉంటుంది.
JMFHLL యొక్క ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా లేదా అమ్మకం, లీజు రూపంలో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి/స్థిరాస్తులను బదిలీ చేయుటకు సదరు చట్టం క్రింద సదరు ఆబ్లిగేటర్స్/చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు నిషేధించబడినారు. నిబంధనలు లేదా చట్టం యొక్క ఏర్పాట్లను అతిక్రమించిన లేదా అతిక్రమించే ఏవ్యక్తికి అయినా చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా పెనాల్టీ లేదా/మరియు ఇంప్రిజన్‌మెంట్ విధించు అవకాశంకలదు.

ప్రదేశం : హైదరాబాద్
తేదీ : 21-12-2023

సం/- అధీకృత అధికారి
JM ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ తరఫున

వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.

-రోష్ షోకాల్డ్

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతో సహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తున్నది, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదేపదే చెబుతున్నారు. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా విషయంలో ఉక్కుపాదం మోపాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ అందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఉద్బోధించారు. అలాగే ఈరక్కసిని పారద్రోలేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా కృషిచేయాల్సిన అవసరం ఉందని కూడా ఆయన ఈ సందర్భంగా వక్కాణించారు. ఆయనే కాదు అంతకుముందు ఉన్న బిఆర్ఎస్ నేతలు ఈ విషయంలో ఎన్నో హెచ్చరికలు చేశారు అయినా ఆశించిన లక్ష్యాలను సాధించలేకపోయారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అలాగని పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. దాడులు చేస్తున్నారు. కోట్లాది రూపాయల మాదకద్రవ్యాలను పట్టుకుంటున్నారు. మొన్న ఆ మధ్య చెన్నైలో ఏకంగా 160 కోట్ల రూపాయల విలువైన మత్తుమందులు పట్టుబడ్డాయి. అంతకుముందు గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో 21వేల కోట్ల రూపాయల విలువైన హెరాయిన్ పట్టుబడింది. నిన్న, మొన్న హైదరాబాద్‌లో కూడా అంతో ఇంతో ఈ మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఈరోజు, ఆరోజు అనికాదు. దేశవ్యాప్తంగా చూస్తే ప్రతి రోజూ వేలాది కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతున్నాయి. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటియాభై ఎనిమిది లక్షల మంది మైనర్లు మత్తుపదార్థాలకు అలవాటు పడినట్లు గత యేడాది కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా సర్వేలు నిర్వహించినట్లు పదహారు కోట్ల మంది వరకు మద్యానికి అలవాటుపడ్డారని, మూడుకోట్ల పదిలక్షల మందివరకు గంజాయి తాగుతున్నారని, మరో రెండు కోట్ల అరవైలక్షల మంది డ్రగ్స్‌కు అలవాటుపడినట్లు ఆ నివేదిక స్పష్టం చేసింది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంవైపు నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, మరికొన్ని వ్యాయామశాలలు, ఇంకొన్ని రెస్టారెంట్లు, పబ్‌లు మొదలు విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగర శివారులోని పారిశ్రామిక వాడలదాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. దేశంలో సరఫరా, వినియోగం అవుతున్న మత్తుమందుల్లో ఐదోవంతు కూడా పట్టుబడడం లేదు. పట్టుబడిన కేసుల్లో తొంభైశాతానికిపైగా న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే పట్టుబడి జైలుకు వెళ్లివచ్చినవారు సైతం మళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా, నార్కోటిక్ విభాగం అధికారులన్నా ఈ మత్తుమందు వ్యాపారుల్లో భయభక్తులు లేవు. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు రుజువు చేసి నిందితులకు శిక్షలు వేయించడంలో అధికారగణం విఫలమవుతున్నది. దర్యాప్తు లోపాల కారణంగా నిందితులు శిక్షల నుంచి తప్పించుకుంటున్నారు. కేసులు నమోదు చేసినప్పుడు ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తుల్లోనూ న్యాయస్థానం ముందురుజువు చేయడంలో ఉండడంలేదనే వాదనను తోసిపుచ్చలేం. డ్రగ్స్‌కు సంబంధించిన కేసుల్లో నిందితులకుశిక్షపడాలంటే ఛార్జ్‌షీట్ పకడ్బందీగా ఉండాలి. న్యాయస్థానాల ఎదుట నిరూపించదగిన సాక్ష్యాలను సేకరించాలి. అందులో విఫలమవుతున్నారనేది రికార్డులే వెల్లడిస్తున్నాయి. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నోదేశాలు పకడ్బందీ వ్యూహాలతో, పదునైన చట్టాలతో అడుగులు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, ఇరాన్, థాయిలాండ్, సౌదీ అరేబియా, కాంబోడియా, ఉత్తరకొరియా, కొలంబియా తదితర దేశాలు మత్తుమందు నేరాల్లో మరణశిక్ష విధిస్తున్నాయి. ఫిలిప్పీన్స్‌లో అయితే ఆ పాలకులు మరోఅడుగు ముందుకు వేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైన వందలాది మందిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధానికి వేలాది కోట్లడాలర్లు వెచ్చిస్తున్నది. ఇలా ఎన్నో దేశాలు రకరకాల వ్యూహాలతో ఈమత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మన దేశంలో ఏదో నామమాత్రపు కేసులు, హెచ్చరికలతో చేతులు దులుపుకుంటున్నారు. ఉన్నచట్టాలను కూడా సమర్థవంతంగా అమలు చేయలేకపోతున్నారు. ఫలితంగా మత్తు వ్యాపారం అంతకంతకు పెరిగిపోతున్నది. యువతభవితను దెబ్బతీస్తున్న మాదక ద్రవ్యాల సవాల్‌ను రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన తరుణమిది. ఈ బాధ్యత ప్రభుత్వంపైనే వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు త్రికరణశుద్ధిగా ఈ యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.



గతాన్ని సమీక్షించుకొననివాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశలేనివాడు మనిషిగా మనలేడు.

ప్లేటో



మనిషి మనసులో మెరుస్తున్న లక్షణాలు అనేకం ఉన్నాయి. వాటిలో విచక్షణకన్నా ఉపయోగకరమైంది మరొకటి లేదు.

ఎడిసన్

## ప్రజావాక్కు



### భద్రతా వైఫల్యం బాధ్యతారాహిత్యం

**ఒకేసారి** 78మంది ఎంపిల సస్పెన్షన్ వేటుతో పార్లమెంటు చరిత్ర సృష్టించింది. ఇంతవరకూ 1989లో63 మంది సస్పెండ్ కావడం రికార్డు. ఇప్పుడు ఈ78 మందితో కలిసి ఈ శీతాకాల సమావేశాల్లో 92 మంది సస్పెండ్ అయినట్టు. ఈసంఖ్య 2014 నుండి ఈ సమావేశాల ముందు వరకూ సస్పెండ్ అయిన సభ్యుల సంఖ్యకు దాదాపు సమానం. వారి సంఖ్య 94. వెరసి పార్లమెంట్ ఒక కొత్త సంప్రదాయానికి తెరతీసింది. సభకు ఆటంకం కలిగించే వారిని, సస్పెండ్ చేయక తప్పని పరిస్థితుల్ని కల్పించే వారిపై ఈ బహిష్కరణ వేటు వేయక తప్పదు. అయితే అది ఆఖరు ప్రయత్నం కావాలి. మిగతా అన్ని దారులూ అంటే చర్చించడం, ఒక అడుగు వెనక్కి తగ్గడం ద్వారా ఒప్పించడం లాంటి ప్రయత్నాలు జరగాలి. ఎలాగైనా పార్లమెంట్ చర్చలు కొనసాగించడం ప్రాధమ్యం కావాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ప్రశ్నించేహక్కు ఉండాలి

**ఓటుహక్కు** వినియోగించుకుని కోరుకున్నప్రభుత్వాన్ని ఏర్పరుచుకున్న ప్రజల కోర్కెలుతీర్చని ప్రభుత్వాలే ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఏవర్గమైనా తమ హక్కులకు, తమ ఉనికికి భంగం కలుగుతున్నప్పుడు దానికోసంపోరాడడం, ఉద్యమాలు చేయడం సహజమే. సహేతుకమే. అలాచేయకపోయి ఉంటే నేటికివిదేశీ పాలనలో వారి దాస్యశృంఖలాలలోనే మగ్గుతుండేవాళ్లం. స్వాతంత్ర్య సమరయోధులెందరో అహింసాయుత పోరాటాలతో అనుకున్నది సాధించబట్టే నేడు స్వాతంత్ర్యవాయువులుపీల్చగలుగుతున్నారు. ప్రశ్నలకుసమాధానం దొరకని రోజున అదే పోరాటంగా మారుతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### బస్సుఛార్జీలపై పునరాలోచించాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 9 డిసెంబరు 2023వ తేదీ నుండి కల్పించడం జరిగింది. దీనివల్ల మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డుచూపించి రాష్ట్రంలోని ఎక్కడినుండి ఎక్కడికైనా ఉచిత ప్రయాణం చేయవచ్చు. గతంలో ఆర్టీసీ సంస్థ నష్టాలలోఉంది. ఆర్టీసీ సంస్థను ఆర్థికంగా కాపాడుకోవడానికి బస్సు ఛార్జీలను తగ్గించడంవలన కానీ 50శాతం టికెట్ తీసుకుంటేసంస్థకు కొంత ఆర్థికభారం తగ్గుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### సౌకర్యాలు కల్పించాలి

**ఎదుటివ్యక్తిని** కూర్చోమని చెప్పడం మన భారతదేశ సంప్రదాయం. ఇది మన సంస్కృతిలో ఒక భాగం. ప్రజలు తమ పనులకోసం, వారికున్న సమస్యల పరిష్కారాల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు అక్కడవారు కూర్చోవడానికితగిన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజలు వారి పనులకోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు ఒక్కోసారి సంబంధిత అధికారులు సమయానికి ఉండకపోవచ్చు. లేదా వేరే అత్యవసర పనుల్లో నిమగ్నమై ఉండొచ్చు. అలాంటి సమయాల్లో వచ్చినవారు అక్కడే వేచి చూడాల్సి ఉంటుంది. అయితే వచ్చినవారు కూర్చోవడానికి సరైన సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రకమైన సమస్యలు కొన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో దర్శనమిస్తున్నాయి. కావునా అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ప్రజలు వచ్చినప్పుడు వారు కూర్చోవడానికి సరైన సౌకర్యం కల్పించాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### వాతావరణంలో మార్పులు

**అదేమి** కాలధర్మమో గాని ప్రతికూల పరిస్థితులో గాని ఇదివరకటి చలికాలాలు మనల్ని గజగజ వణికించేవి. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చలికాలాలు మనుషలను గజగజగ వణికించడం అటుంచితే ఇప్పుడవి చిరుచెమటలు పట్టిస్తున్నాయి. ఒక విధంగా భూతాపం పెరుగుదల కారణంగానే చలికాలాల్లో చలి తీవ్రత క్రమంగా తగ్గుతూ వస్తున్నది. ఒకవిధంగా చెప్పాలంటే ఇలాంటిప్రతికూల వాతావరణ గందరగోళ పరిస్థితులు ఏర్పడటానికి గలప్రధాన కారణాలను గురించి విశ్లేషిస్తే జనాభా పెరుగుదల, పారిశ్రామిక విప్లవ ఫలితంగా అడవుల నరికివేత, వ్యవసాయం సహా రకరకాల అవసరాల కోసం పశుపోషణ పెరుగుదల, మోటారు వాహనాల ఉత్పత్తి వినియోగం పెరగడం, పెట్రో ఉత్పత్తుల పెరుగుదల.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల

### గోహింస మహాపాపం

**గోమాత** దైవస్వరూపం. పెద్దలు గోసంరక్షణ చేస్తూ ఉదయాన్నే గోవును చూసి తృప్తిపడుతుంటారు. భూమాతలాగా ఆవు కూడా ఎంతో శాంతమైనది. మనం దాన్ని కొట్టి సాధించినా పాలు ఇవ్వడంమానదు. పశువులన్నింటిలో ఆవులు అమాయక ప్రాణులు. కల్మషం మచ్చుకైనా లేని జీవులు. పాలు మాత్రమే కాదు గోమయం కూడా మనకెంతో ఉపయోగమైనది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కొత్త తరానికి అవకాశం బిజెపికి బలం

*బిజెపి ఈ మూడు రాష్ట్రాలలో గెలిచి కేంద్రంలో మరొకసారి అధికారంలోకి రావడానికి తన అవకాశాలను సజీవంగా ఉంచుకోగలిగింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో తెలంగాణలో గెలవు కాంగ్రెస్‌కి ఓదార్పు విజయం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్‌లో గెలువు బిజెపిబలాన్ని పెంచే విజయం. 2024 లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమి ఎన్డీయే కూటమి లలో ఎవరు పైచేయి సాధిస్తార నేది ఎన్నికల ఫలితాలు తేల్చబోతున్నాయి. భారతీయ జనతాపార్టీ కేంద్రంలో మరొకసారి విజయం సాధించడానికి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ఆ పార్టీ సాధించిన విజయం ఆ పార్టీ బలాన్ని పెంచుతుంది అనటంలో సందేహం లేదు.*



డాక్టర్ తిరునాహరి శేషు

రెండువేల పద్నాలుగు మోడీ నేతృత్వంలో జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో బలైమన పార్టీగా ఎదిగింది. దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో 12 రాష్ట్రాలలో అధికారంతోపాటు మరొక నాలుగు రాష్ట్రాలలో సంకీర్ణ భాగస్వామ్య పార్టీగా అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడానికి రాజకీయ వ్యూహాలలో భాగంగా కొత్త తరానికి అవకాశం ఇస్తూ మూడు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులను ఎంపిక చేసినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణతోసహా ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికలలో కీలక రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో గెలిచిన భారతీయ జనతా పార్టీ ఆ రాష్ట్రాలలో బిజెపి ముఖ్యమంత్రుల ఎంపికలో అనుసరించిన రాజకీయ వ్యూహంతో బిజెపి దేశవ్యాప్తంగా తన బలాన్నిపెంచుకునే ఎత్తుగడ వేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలిచిన భారతీయజనతా పార్టీ రాబోయే లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా సోషల్ ఇంజినీరింగ్‌తో కొత్తతరానికి అవకాశాలు కల్పిస్తూ ముఖ్యమంత్రులుగా ఎంపిక చేసినట్లు కనిపిస్తుంది. ముఖ్యమంత్రుల ఎంపికలో ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క ఎత్తుగడ వేసినట్లుగా కనిపిస్తుంది. 2018లో ఈ మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ జయకేతనం ఎగరవేసింది. కానీ నాలుగు నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఈ మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్ దారుణమైన పరాజయాన్ని మూటగట్టుకున్న నేపథ్యంలో బిజెపికి కూడా ఆ పరిస్థితులు పునరావృతం కాకూడదని ముఖ్యమంత్రుల ఎంపికలోజాగ్రత్త పడిందనే చెప్పాలి. ఈ మూడు రాష్ట్రాలలో 66 లోక్‌సభ స్థానాలు ఉంటే 17వ లోక్‌సభలో బిజెపి ఏకంగా 62 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించింది. మళ్లీ 18వ లోక్‌సభకి జరిగే ఎన్నికలలో కూడా ఆస్థాయి విజయాన్ని నమోదు చేయాలనే ఉద్దేశ్యంతోనే భారతీయ జనతాపార్టీ ముఖ్యమంత్రుల ఎంపికలో అనేక కోణాలను పరిశీలించినట్లుగా కనిపిస్తుంది. ముఖ్యమంత్రి ఎంపికలో కులం వర్గం, ప్రాంతం విద్యార్హతలు ఇమేజ్, ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు లాంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని బిజెపి చేసిన ఎంపిక ఆయారాష్ట్రాలలో బిజెపిని మరింత బలోపేతం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2018లో ఈ మూడు రాష్ట్రాలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రుల ఎంపికలో ముఖ్యంగా మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో జ్యోతిరాదిత్య సింధియా, సచిన్ పైలెట్లను ముఖ్యమంత్రులుగా ఎంపిక చేయకపోవడం వలన అటు లోక్‌సభ ఎన్నికలలోను, ఇప్పుడు జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దారుణమైన ఓటమిపాలైన విషయాన్ని గ్రహించిన బిజెపి తన ముఖ్యమంత్రుల ఎంపికలో జాగ్రత్తపడిందనే చెప్పాలి. ఐదు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన శివరాజ్ చౌహాన్‌ని మూడు పర్యాయాలు ముఖ్యమంత్రులుగా పనిచేసిన వసుంధర రాజె సింధియా, రమణసింగ్‌లను కాదని వారి స్థానంలో మోహన్ యాదవ్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్‌లాల్ శర్మ గిరిజన నాయకుడైన విష్ణుదేవ్ సాయి లాంటి కొత్తతరం నేతలను ముఖ్యమంత్రులుగా ఎంపిక చేసి బిజెపి ఒక ప్రయోగం చేసిందనే చెప్పాలి. ఈ ప్రయోగం రాబోయే లోక్‌సభ ఎన్నికలలో పార్టీ గెలుపుకి సహకరిస్తుందని బిజెపి బలంగా విశ్వసిస్తుంది.




మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎంపికలో బిజెపి లోక్‌సభ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సామాజిక సమీకరణాలకు పెద్దపీటవేస్తూ ముఖ్యమంత్రులను ఎంపిక చేసినట్లుగా కనిపిస్తుంది. మధ్యప్రదేశ్ లాంటి ఒక బలమైన రాష్ట్రంలో లాడ్లీ బెహన్ లాంటి పథకాలతో ప్రజలలో మంచి ప్రతిష్ట కలిగిన శివరాజ్ సింగ్ చౌహాన్ లాంటి నాయకుడిని కూడా పక్కకు తప్పించి యూపి, బీహార్ లాంటి రాష్ట్రాలలోని బలమైన యాదవ సామాజికవర్గాన్ని తమవైపునకు తిప్పుకోవటం అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవులను కట్టడి చేసే వ్యూహంలో భాగంగా ఓబిసి వర్గానికి చెందిన మోహన్ యాదవ్‌ని మధ్యప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా ఎంపిక చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో కూడా మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన రమణసింగ్‌ని కాదని 26 గిరిజన ప్రాబల్యం కల శాసనసభ నియోజకవర్గాల్లో 22 నియోజకవర్గాల్లో బిజెపిని గెలిపించిన నేపథ్యంలో గోండు గిరిజన నాయకుడైన విష్ణుదేవ్ సాయి ఎంపిక, బలమైన రాజపుత్ర వర్గానికి చెందిన మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వసుంధర రాజె సింధియాని కాదని బ్రాహ్మణ వర్గానికి చెందిన భజన్‌లాల్ శర్మని ఎంపిక చేయడంతో సోషల్ ఇంజినీరింగ్‌కి బిజెపి ఎంత ప్రాధాన్యత ఇచ్చిందో అర్థమవుతుంది. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉపముఖ్యమంత్రుల ఎంపికలో సామాజిక సమీకరణాలకి పెద్దపీట వేసి ఉత్తరభారతదేశంలో రాబోయే లోక్‌సభ ఎన్నికలలో సానుకూలమైన ఫలితాలు సాధించాలని బిజెపి భావిస్తుంది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ ఎంపిక మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలోని 149లోక్‌సభ నియోజకవర్గాలపై ప్రభావం చూపుతుందని బిజెపి భావిస్తుంది. 2019లోక్‌సభ ఎన్నికలలో ఈరాష్ట్రాల నుండి బిజెపి గెలిచినా 107 లోక్‌సభ స్థానాలలో తన బలాన్ని నిలుపుకోవాలని బిజెపి వ్యూహంగా కనిపిస్తుంది. ఉత్తరప్రదేశ్‌తోసహా అనేక రాష్ట్రాలలో బిజెపి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములా ఆ పార్టీకి అనేక విజయాలను సాధించి పెట్టింది. కానీ బిజెపి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో విఫల ప్రయోగంగా మిగిలిపోయింది. బిసి సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తామనే హామీ బిసి సామాజిక వర్గాలకు ఎక్కువ శాసనసభ స్థానాల కేటాయింపు ఎస్సీ వర్గీకరణ గిరిజన విశ్వవిద్యాలయం సమ్మక్క, సారలక్క పండగని జాతీయ పండుగగా గుర్తింపుని ఇస్తామనే హామీ బిజెపికి ఓట్లను విజయాన్ని సాధించి పెట్టలేకపోయినాయి. బిసి, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల నుండి ఆపార్టీకి వచ్చిన ఓట్లశాతం చాలా తక్కువగా ఉండటం వలన బిజెపి ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటకలో అధికారం కోల్పోవడం తెలంగాణలో ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోవడం భారతీయ జనతాపార్టీని కలవరపెడుతుంది. దక్షిణాది రాజకీయాలను అర్థంచేసుకోవడంలో బిజెపి అధినాయకత్వం సక్సెస్ కాలేదనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. దక్షిణ భారతంలోని ఐదు రాష్ట్రాలలో ఉన్న 129 లోక్‌సభ స్థానాలలో ప్రస్తుతం ఉన్న 29లోక్‌సభ స్థానాలను నిలబెట్టుకోవడంతోపాటు అదనంగా మరిన్నిస్థానాలను గెలుచుకోవాలనే బిజెపి ఆశలు నెరవేరే అవకాశాలు కనిపించడంలేదు. బిజెపి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో గెలుపు ఆపార్టీ కేంద్రంలో హ్యాట్రిక్ విజయం సాధిస్తుందనే అభిప్రా యానికి బలం చేకూర్చుతుంది. కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో అధికారాన్ని కోల్పోవడం, మధ్యప్రదేశ్‌లో ఆశలు గల్లంతవటం ఆ పార్టీపైనే కాదు కాంగ్రెస్ పార్టీ ఈ మూడు రాష్ట్రాల ఎన్నికలలో వ్యవహరించిన తీరుతో ఇండియా భాగస్వామ్య పక్షాలలో కూడా అసంతృప్తికి కారణమైంది. ఇప్పటికే సమాజ్‌వాది పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నితీష్‌కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలితో అసంతృప్తిగాఉన్నారు. మరొకవైపు బిజెపి ఈ మూడు రాష్ట్రాలలో గెలిచి కేంద్రంలో మరొకసారి అధికారంలోకి రావడానికి తన అవకాశాలను సజీవంగా ఉంచుకోగలిగింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో తెలంగాణలో గెలవు కాంగ్రెస్‌కి ఓదార్పు విజయం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో గెలువు బిజెపిబలాన్ని పెంచే విజయం. 2024 లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమి ఎన్డీయే కూటమి లలో ఎవరు పైచేయి సాధిస్తార నేది ఎన్నికల ఫలితాలు తేల్చబోతున్నాయి. భారతీయ జనతాపార్టీ కేంద్రంలో మరొకసారి విజయం సాధించడానికి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ఆ పార్టీ సాధించిన విజయం ఆ పార్టీ బలాన్ని పెంచుతుంది అనటంలో సందేహం లేదు. •

# తెలంగాణ ప్రభుత్వానికి కొత్త పథకం తెచ్చిన తంటా!

**శిరందాసు నాగార్జున**

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఓ కొత్త పథకం పెద్ద తంటా తెచ్చిపెట్టింది. ప్రభుత్వ పథకాల వల్ల ఎక్కువ మంది లబ్ధిపొందుతారు. సాధారణంగా ఆ పథకం పరిధిలోకి రానివారు కొందరు ఈర్ష్యపడుతుంటారు. అంతేకానీ ఎవరూ నష్టపోరు. అయితే ఈ పథకం ఒక వర్గానికి తీవ్ర నష్టం కలిగించింది. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో భాగంగా 'మహాలక్ష్మి' పథకం ప్రకటించింది. ఇందులో తెలంగాణ మహాలక్ష్మి ఆర్థిక సహాయం పథకం, తెలంగాణ మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం, తెలంగాణ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మూడు ఉన్నాయి. అందులో మొదటగా 'ఉచిత బస్సు ప్రయాణ పథకం'ని ఈ నెల 9న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మహిళలు అత్యంత ఆనందం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఈ పథకం ద్వారా బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్స్ అందరూ తెలంగాణ అంతటా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ పథకాన్ని 7,290 బస్సులకు వర్తింపచేస్తున్నారు. దీనికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఎక్కువ మంది బస్సులు మాత్రమే ఎక్కుతున్నారు. మెట్రో రైళ్లు, ఆటోలు ఎక్కేవారు బాగా తగ్గిపోయారు. దీంతో బస్సులన్నీ మహిళలతో కిక్కిరిసి పోతున్నాయి. ఉచిత బస్సు ప్రయాణం గురించి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ప్రతిరోజూ టిఎస్ఆర్‌టిసి బస్సుల్లో ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్నారని చెప్పారు. మహాలక్ష్మి పథకం వల్ల బస్సుల ఆక్యుపెన్సీ పెరుగుతుందన్నారు. ఈ పథకం వల్ల మహిళా ప్రయాణికుల సంఖ్య యేడాదికి 40శాతం నుంచి 55 శాతానికి పెరుగుతుందని అంచనా. ఇంతవరకు బాగానే ఉంది. మహిళలందరూ ఎక్కడం వల్ల ఆటోలు ఎక్కే మహిళలు లేరు. రాష్ట్రంఅంతటా




ఇదే సమస్య. ఈ పథకం వల్ల తాము ఉపాధి పోయి వీధిన పడుతున్నామని ఆటోడ్రైవర్లు ఆందోళనకు దిగారు. మహిళలందరూ ఆర్టీసీ బస్సులు ఎక్కితే, ఎన్నో ఏళ్లుగా ఆటోలనే నమ్ముకున్న తాము బతికేదెలా అని వారు ప్రశ్నిస్తున్నారు. తాము కుటుంబాలతోసహా రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని వారు వాపోతున్నారు. ఈ పథకం మహిళలకు మంచిదైనా, తమకు కష్టాలు తెచ్చిపెట్టిందని గగ్గోలు పెడుతున్నారు. ఆటో డ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షలకుపైగా ఉంటారని ఒక అంచనా. తమ ఇళ్ల అద్దెలు, పిల్లల చదువులకు ఫీజులు ఎలా కట్టాలని ప్రశ్నిస్తున్నారు. ఇంతకుముందు విద్యార్థుల బలిదానాలు జరిగాయని, ఇప్పుడు ఆటోడ్రైవర్ల బలిదానాలు జరగాలా? అనివారు ప్రశ్నిస్తున్నారు. ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించారు. మహాలక్ష్మి పథకం రద్దుపై పునరాలోచన చేయాలి. లేకపోతే డ్రైవర్లపై ఉన్న అన్ని రకాల ట్యాక్స్‌లను రద్దు చేసి, తమకు ప్రతినెలా రూ.20వేలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఆటో రిక్షా కోసం రోజుకు రూ.400 అద్దె చెల్లించాలని, డీజిల్, పెట్రోల్ కోసం మరో రూ.400 ఖర్చు చేస్తున్నామని, ఇప్పుడు తమ సంపాదన పడిపోయిందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం వల్ల ఎన్నడూ లేని మరో సమస్య వచ్చి పడింది. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని స్వాగతిస్తున్నామని, అయితే తమను అన్ని రకాలుగా ఆదుకోవాలని, ఆర్టీసీ బస్సుల్లో పురు షులకు కొన్ని సీట్లు కేటాయించాలని పురుషులు డిమాండ్ చేస్తున్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల మహిళలతో బస్సులు నిండిపోతున్నాయి. కర్ణాటకలో మాదిరిగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర డ్రైవర్ల సం ఘాల జెఏసీ కన్వీనర్ డిమాండ్ చేశారు. వాహన రంగ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. •

# విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**లకావత్ చిరంజీవి నాయక**

విద్యార్థులకు జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనది. జీవితంలో విద్యార్థి దశ మరవలేనిది. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలి. ప్రతి ఒక్కరూ నిరంతరం ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటారు. కావున ప్రతి ఒక్కరిని విద్యార్థి లాగే భావించాలి. కానీ నేడు పాఠశాలలో కళాశాలలో, విశ్వవిద్యాలయాల్లో చదివే వారిని విద్యార్థులు అని పిలుస్తు న్నారు. పూర్వకాలంలో బాలలకు ఐదేళ్లు నిండితేనే పాఠశా లలో వేసేవారు. ఇప్పుడు పట్టుమని రెండేళ్లు కూడా నిండ కుండానే బచ్‌పన్, కిండర్, గార్డెన్, ప్లే కాన్సెప్ట్ లాంటి బడు లలో వేస్తున్నారు. ఒకప్పుడు ఐదవ తరతగతి దాటితేనే ఆరవ తరగతి ఇంగ్లీష్ విద్య అందుబాటులోకి వచ్చేది. వారు చిన్న వయసులోనే తల్లిదండ్రుల ప్రేమకు దూరమవుతున్నా రు. బుడిబుడి అడుగులు కూడా వేయలేని వయసులో బడిబాట పట్టి పసివయసులోనే విద్యార్థిగా మారుతున్నా డు. పలక బలపం పట్టి అఆ ఇఈలు దిద్దే చేతులు పెన్ను పేపరు పట్టి ఎబిసిడిలు రాస్తున్నారు. బడిబాట పట్టి విద్యా ర్థులుగా మారుతున్నారు. అమ్మా.. ఆవు అంటూ పలికే నాలుకలు.. ఎఫర్ ఆపిల్.. బి ఫర్ బాల్ అనే దశకు ఎదుగుతున్నారు. పలక, బలపం మాయమై పెన్ను పేపరుతోనే చదువులు మొదలువుతున్నాయి. జర్మనీ నియంత హిట్లర్ సామ్రాజ్యం విస్తరణ కాంక్షతో పొరుగు దేశాల మీద దాడి చేసేవారు జకోస్లోవేకియాలోని ప్రాగ్ నగరంలోని ఉన్న విశ్వవిద్యాలయానికి నాజీ సేవల ప్రవేశాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. దీంతో నాజీలో అక్కడ మరణకాండని సృష్టించి పదిమంది విద్యార్థి నాయకులను పొట్టన పెట్టు కున్నారు. మరో 1,200మంది విద్యార్థులను కాన్సంట్రేషన్ క్యాంపునకు తరలించినారు. ఆ తర్వాత మూడేళ్లకు లండన్ లో సమావేశమైన అంతర్జాతీయ విద్యార్థుల సమైక్యమండలి నాటి వీరోచిత విద్యార్థుల పోరాటానికి, వారి బలిదానానికి గుర్తుగా ఏర్పాటుచేశారు. అప్పటి నుంచి సోవియట్, యూనియన్ దీనిని ప్రతి యేటా ఘనంగా నిర్వహిస్తుంది. విజ్ఞానం కోసం తపించే వారంతా నిజమైన విద్యార్థులని నేడు ప్రపంచమంతా అంగీకరిస్తుంది. విద్యకు వయసుతో సంబంధం లేదు.



మన దేశంలో పురాతన శాసనాల గురించి ప్రాచీన గ్రంథాల గురించి చరిత్ర, ఆర్కియాలజీ అంశాలలో కృషి చేసి పేరెన్నిక గన్న చాలా మందికి డిగ్రీలు చేప్పటినప్పటికీ వారు ఆయా అంశాలలో నిష్ణాతులు నిత్యవిద్యార్థులు శ్రమిస్తూనే ఉంటారు. వయోజన విద్య, యువ విద్య, బాలల విద్య, ఇలా విద్యపేరిట అనేక పథకాలు అమలులో ఉన్నాయి. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ప్రతి విద్యార్థికి ఉండవలసి లక్షణాలు. పెద్దలను గౌరవించడం, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండడం నేర్చుకోవాలని తపన ఉండాలి. విద్యతోపాటు సాంస్కృతిక, కళారంగాలలో రాణించాలి. నేడు ట్విట్టర్‌లో ఉంటూ సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. దేశభక్తి సన్నగిల్లింది. విదేశీసంస్కృతి అలవాటయింది. పార్కులు, పబ్బులు అంటూ విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం, తల్లిదండ్రులను దూషించడం పరిపాటిగా మారింది. జల్సాలకు అలవాటు పడి పార్టీలు చేసుకోవడం, మద్యం సేవించడం తినడం, పేకాడడం, బెట్టింగ్ లాంటివి ఎక్కువవుతున్నాయి. నాయకత్వ లక్షణాలు లేకుండా పోతున్నాయి. దేశమంటే మట్టికాదు మనుషులు తోటివారిని ప్రేమగా, ఆప్యాయంగా, గౌరవంగా చూడాలి. ఒక లక్ష్యం ఏర్పరుచుకొని దానిని చేరుకోవడానికి నిరంతరం విద్యార్థులు కృషి చేయాలి. స్వామి వివేకానంద బోధనలను అధ్యయనం చేయాలి. మహనీయుల గాథలను చదవాలి. సేవ చేయడం అలవాటు చేయాలి. ప్రతి సెకను విలువైనదిగా భావించాలి. విజయం సాధించాలి. ఈ దేశ భవిష్యత్తు మీ మీదనే ఉందని గుర్తించాలి. విద్యార్థులు ఒకప్పుడు ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యలు చదవాలంటే మహా నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. మారిన కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రొఫెషనల్ విద్యలు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు విద్యాభ్యాసంపై ఆసక్తి కనబరుస్తున్నారు. విజ్ఞానం సంపాదించడం, అది కూడా సక్రమ మార్గంలో ఉండడం, కృషి, పట్టుదల, క్రమశిక్షణ మున్నగునవి విద్యార్థికి ఉండాల్సిన లక్షణాలు. పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల అవగాహన విద్యార్థికి అదనపు లక్షణాలు. తాను సమాజానికి ఉపయోగపడతారు. విద్యార్థులు విద్యార్థి దశను వృథా చేయకుండా జీవితానికి పూలబాట వేసుకునేందుకు వినియోగించుకోవాలి. అదే విధంగా అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి. •

# ప్రజాస్వామ్యాన్ని బలి చేయొద్దు



## ఎంపీల సస్పెన్షన్‌పై సోనియాగాంధీ

## చట్టబద్ధమైన డిమాండ్ లేవనెత్తితే వేటు వేస్తున్నారని అభియోగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రస్తుత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఊపిరి ఆడకుండా చేస్తోందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ విమర్శించారు. మునుపెన్నడూ పార్లమెంట్ నుంచి ఈ స్థాయిలో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయలేదనని అన్నారు. అది కూడా సహేతుకమైన, చట్టబద్ధమైన డిమాండ్‌ను లేవనెత్తినందుకు వేటు వేశారని దుయ్యబట్టారు. పార్లమెంటులో సభ్యుల సస్పెన్షన్లను ఉద్దేశించి బుధవారం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటులో సోమవారం రికార్డు స్థాయిలో 78 మంది లోక్‌సభ సభ్యులు సస్పెండ్ కాగా మంగళవారం మరో 49 మందిపై వేటువేసిన విషయం విదితమే. గురువారం నుంచి ఇప్పటి వరకు మొత్తం 141 మంది సస్పెండయ్యారు. డిసెంబరు 13న పార్లమెంటులో జరిగిన అలజడి సంఘటన క్షమించరానిదని సోనియా గాంధీ అన్నారు. దీన్ని ఎవరూ సమర్థించలేరని తెలిపారు. అయితే దీనిపై స్పందించడానికి ప్రధానమంత్రి మోడీకి నాలుగు రోజుల సమయం పట్టిందని విమర్శించారు. అది కూడా ఇంత గంభీరమైన విషయంపై ఆయన తన అభిప్రాయాలను పార్లమెంటు వెలుపల వ్యక్తం చేశారని తెలిపారు. ఇది సభను అపహాస్యం చేయడమేనని విరుచుకుపడ్డారు. దేశ ప్రజల పట్ల ఆయన నిర్లక్ష్యపూరిత వైఖరికి ఇది నిదర్శమని విమర్శించారు. జమ్మూకశ్మీర్‌కు సంబంధించి కొన్ని కీలక బిల్లులకు ఈ పార్లమెంట్ సెషన్‌లో ఆమోదం లభించాయని సోనియా గాంధీ గుర్తుచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ వంటి దేశభక్తులను కించపరిచేందుకు కొంత మంది చరిత్రను వక్రీకరించి, చారిత్రక వాస్తవాలను కప్పిపెడుతూ నిరంతర దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి యత్నాల్లో ప్రధానమంత్రి, హోంమంత్రి స్వయంగా ముందుంటున్నారని విరుచుకుపడ్డారు. కానీ తాము ఇలాంటి యత్నాల్లో ప్రధాన మంత్రి, హోంమంత్రి స్వయంగా ముందుంటున్నారని విరుచుకుపడ్డారు. కానీ తాము ఇలాంటి చర్యలకు బెదరబోమని, నిజం చెప్పేందుకు నిరంతర పట్టుదలతో కృషి చేస్తామన్నారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి నిరాశ కలిగించిందని చెప్పేసి ఊరుకోవడం సరికాదన్నారు. ఇప్పటికే పార్టీ పేలవ ప్రదర్శనపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఓ దశ సమీక్ష నిర్వహించారని తెలిపారు. ఓటమికి గత కారణాలేంటో విశ్లేషించారని వెల్లడించారు. తాము అనేక కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటున్నామని తెలిపారు. అయినప్పటికీ ఆత్మవిశ్వాసంతో వాటన్నింటినీ అధిగమిస్తూ ముందుకెళ్తామని ధీమా వ్యక్తంచేశారు. దేశంలో 'ఏకపార్టీ పాలన' నెలకొల్పాలని ప్రధాని మోడీ, బిజెపి భావిస్తున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. అందుకే పార్లమెంటు నుంచి ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపించారు. పార్లమెంటులో భద్రతా ఉల్లంఘనపై హోంమంత్రి నుంచి ప్రకటన కోరినందుకు 141 మంది సభ్యులను సస్పెండ్ చేశారన్నారు. మరోవైపు నిందితులు సభలోకి చొరబడడానికి కారణమైన బిజెపి ఎంపీని ఇప్పటి వరకు ప్రశ్నించలేదన్నారు. పటిష్ట భద్రత ఉన్నా, దుండగులు లోపలికి ఎలాప్రవేశించగలిగారని నిలదీశారు.



## లాండ్ ఫర్ జాబ్స్ కేసులో

# లాలూ, తేజస్వికి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో బీహార్ మాజీ సిఎం, ఆర్జేడి చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు, ఆర్జేడీ మంత్రి తేజస్వి యాదవ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. ఈ నెల 22న తేజస్విని, 27న లాలూను తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది.

2004 నుంచి 2009 వరకు యూపిఎ ప్రభుత్వంలో లాలూ ప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో నిబంధనలు ఉల్లంఘించి, ఎలాంటిప్రకటనలు, పబ్లిక్‌నోటీసు లేకుండా అనుకూలమైన వారిని రైల్వేలో నియమించారని దర్యాప్తు సంస్థలు ఆరోపించాయి. ముంబై, జబల్‌పూర్, కోల్‌కతా, జైపూర్ లోని వివిధ రైల్వే జోన్స్‌లో కొంతమంది పాట్నా నివాసితులకు ఉద్యోగాలు ఇచ్చారని పేర్కొన్నాయి. క్విడ్ ప్రోకో కింద ఆ అభ్యర్థులు లాలూ కుటుంబా నికి చాలా తక్కువ ధరకు భూమిని అమ్మినట్లు అభియోగాలు మోపాయి.

అయితే ఈ ఆరోపణలను లాలూ కుటుంబం ఖండించింది. కాగా, ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ రెండు నెలల కిందట రెండో చార్జిషీట్ దాఖలు చేసింది. అయితే లాలూ యాదవ్, ఆయన భార్య, బీహార్ మాజీ సిఎం రబ్రీదేవి, కుమారుడు తేజస్వి ఢిల్లీకోర్టును ఆశ్ర యిం చారు. అక్టోబర్‌లో వారికికోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ మంజూరైన రెండు నెలల తర్వాత లాలూ, తేజస్వికి తాజాగా ఇడి సమన్లు జారీ చేసింది.




## పార్లమెంట్‌లో నిరసన ఘటన.. ఉపరాష్ట్రపతికి మోడీ ఫోన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన నిరసన ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎన్నికైనా ప్రజా ప్రతినిధుల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఇతరుల మర్యాదకు భంగం కలిగించేలా ఉండకూడదని హితవు పలికారు. అలాగే ఈ ఘటనపై ప్రధాని మోడీ కూడా తనకు ఫోన్ చేశారని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వెల్లడించారు. దానిపై మోడీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని ట్విటర్ వేదికగా తెలియచేశారు. 'పార్లమెంట్ ప్రాంగణంలో చోటు చేసుకున్న నిరసన ఘటనపై ప్రధాని మోడీ నాకు ఫోన్ చేశారు. ఈ పవిత్ర ప్రదేశంలో ఎంపీలు వ్యవహరించిన తీరుపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 20యేళ్లుగా తానుకూడా అలాంటి అవమానాలే ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. కానీ పార్లమెంట్ వేదికగా రాజ్యాంగ పదవిలో ఉన్న వారి విషయంలో ఇలా జరగడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు.

ఈ ఘటన నా కర్తవ్య నిర్వహణను అడ్డుకోలేదని మోడీకి వెల్లడించాను ఇవన్నీ నా మార్గాన్ని మార్చలేవని, నేను రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశాను అని ధన్‌ఖడ్ ట్వీట్‌లో వెల్లడించారు. పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలనే డిమాండ్‌తో ఉభయసభలు దద్దరిల్లడంతో గురువారం నుంచి ఇప్పటి వరకు మొత్తం 141 మంది సభ్యులు సస్పెండ్ అయ్యారు. దీనిపై విపక్షాలు భగ్గుమన్నాయి. సస్పెన్షన్ల అనంతరం విపక్ష సభ్యులు పార్లమెంటు భవన మెట్లపై కూర్చొని నిరన తెలిపారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను అనుకరిస్తూ తృణమూల్ నేత కల్యాణ్ బెనర్జీ చేసిన హాస్య ప్రదర్శనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విడియో తీశారు. కొందరు నేతలు స్పీకర్‌ను అనుకరించారు. ఈఘటన తనను బాధకు గురి చేసిందని ధన్‌ఖడ్ తప్పుబట్టారు. మరోపక్క టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీపై కేసు నమోదైంది. న్యాయవాది అభిషేక్ గౌతమ్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు.

## మార్నింగ్ టీ ఆలస్యమైందని

# భార్య తల నరికిన భర్త!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** సరైన టైంకు మార్నింగ్ టీ తీసుకు రాలేదని భార్య తల నరికేశాడు భర్త. టీ తయారీ ఆలస్యం అవుతుందని భార్య చెప్పడంతో.. మెడభాగంపై తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో అటాక్ చేశాడు. ఢిల్లీసమీపంలో ఉన్న ఘజియా బాద్‌లో ఈ సంఘటన జరిగింది. 50 ఏళ్ల సుందరి అనే మహిళను చంపిన కేసులో ధర్మవీర్‌ను అరెస్టు చేశారు. టీ విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, ఆ తర్వాత ధర్మవీర్ తనభార్యను చంపేసినట్లు పోలీసులు తెలిపారు. మరో రూమ్‌లో తమ నలుగురు పిల్లలు నిద్రిస్తున్న సమయంలోనే ఈ ఘటన జరిగింది. అరుపులు వినబడడంతో సమీపంలో ఉన్నవారు ఇంటికి వచ్చారు. అప్పటికే సుందరి రక్తపు మడుగులో ఉంది. పోస్టుమార్టమ్ కోసం ఆమె శరీరాన్ని పంపారు. టీ తయారీ విషయంలో గొడవ ప్రారంభం కాగానే వెనుక నుంచి సుందరి మెడపై తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో అటాక్‌చేశాడు. అటాక్ జరిగిన క్షణాల్లోనే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు ఏసీపీ ప్రకాశ్ రాయ్ తెలిపారు.

# ట్రంప్ పోటీలో లేకపోతే..



## కొలరాడో తీర్పుపై వివేక్

**వాషింగ్టన్, డిసెంబరు 20:** రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా తనపై అనర్హత వేటు వేస్తూ కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీరుపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇదంతా అధ్యక్షుడు జో బైడెన్ కుట్రేనని మండిపడ్డారు. మరోవైపు ఈ తీర్పుపై రిపబ్లికన్ నేత, అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న వివేక్ రామస్వామి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ట్రంప్ పోటీలో లేకపోతే, తాను కూడా వైదొలుగుతానని ప్రకటించారు. 2021 నాటి యుఎస్ కేపిటల్ భవనంపై దాడిని ట్రంప్ ప్రేరేపించిన కారణంగా కొలరాడోలో జరిగే రిపబ్లికన్ ప్రైమరీ ఎన్నికల్లో ఆయన పోటీ చేయకుండా ఆ రాష్ట్ర సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం విదితమే. దీనిపై భారత సంతతి నేత వివేక్ రామస్వామి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ట్రంప్‌ను పోటీపడేందుకు అనుమతించకపోతే నేను కూడా కొలరాడో ప్రైమరీ బ్యాలెట్ నుంచి వైదొలుగుతా. అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న ఇతర రిపబ్లికన్ నేతలు రాన్ డిశాంటిస్, క్రిస్ క్రిస్టీ, నిక్కీ హేలీ కూడా ఇదేవిధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నా. లేదంటే ఈ చట్టవిరుద్ధమైన నిర్ణయాన్ని వారు మౌనంగా సమర్థించిన వారవుతారు. ఇలాంటి తీర్పుల కారణంగా దేశం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది' అని రామస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఎన్నికల పోటీ చేయకుండా నన్ను నిలువరించేందుకు జో బైడెన్, ఆయన సమూహం చేస్తున్న ఇలాంటి విపరీత చర్యలు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించలేదు. అధ్యక్ష ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు వారు అమెరికా రాజ్యాంగాన్ని తీవ్రస్థాయిలో ఉల్లంఘిస్తున్నారు.

జో బైడెన్ ప్రజాస్వామ్యానికి ముప్పు. మేం ఘోరంగా ఓడిస్తామని వారికి తెలుసు. అందుకే చట్టసంస్థలను ఆయుధాలుగా చేసుకుని ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారు' అని ట్రంప్ మండిపడ్డారు. వచ్చే యేడాది మార్చిలో కొలరాడోలో జరిగే రిపబ్లికన్ ప్రైమరీ బ్యాలెట్‌లో ట్రంప్ పోటీచేయకుండా కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. దీంతో అమెరికా అధ్యక్ష పదవిని రెండోసారి చేపట్టాలని కలలుకంటున్న ట్రంప్‌కు ఈ తీర్పు గట్టి షాకిచ్చింది. అయితే దీనిపై తాము అమెరికా సుప్రీంకోర్టులో అప్పీల్ చేయనున్నట్లు ట్రంప్ అటార్నీ వెల్లడించింది. తీర్పును సవాల్ చేసేందుకు వచ్చే యేడాది జనవరి 4వ తేదీ వరకు ట్రంప్‌కు అవకాశం ఉంది.

# యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేం: జెలెన్‌స్కీ



**కీవ్, డిసెంబరు 20:** రష్యాతో యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. యుద్ధం కోసం ఐదు లక్షల మంది ఉక్రెయిన్ పౌరులను సైన్యంలోకి తీసుకోవాలన్న ప్రతిపాదనను తిరస్కరించినట్లు తెలిపారు. దీనికి ప్రజా మద్దతు ఉండదని సైన్యంతో చెప్పినట్లు వెల్లడించారు. రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమై రెండేళ్లు పూర్తి కావొస్తున్న సందర్భంగా ఆయన విదేశీ మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. 'రష్యాతో యుద్ధం వచ్చే యేడాది ముగుస్తుందా? అన్న ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పలేరు. ఉక్రెయిన్ ప్రజలు, సైనిక కమాండర్లు, మాకు మద్దతు తెలుపుతున్న పశ్చిమ దేశాల మిత్రులకు కూడా తెలియదు.

అయితే యుద్ధంలో మా లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు వేయబోం' అని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. మరోవైపు ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయంపై స్పందిస్తూ, వాషింగ్టన్‌పై పూర్తి విశ్వాసం ఉందని, తమకు ద్రోహం చేయదని భావిస్తున్నట్లు జెలెన్‌స్కీ చెప్పారు. వచ్చే యేడాది అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉక్రెయిన్‌కు చేస్తున్న సాయంపై డెమొక్రటిక్, రిపబ్లికన్ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఉక్రెయిన్‌పై ప్రతికూల ప్రభావం చూపుతాయని జెలెన్‌స్కీ అన్నారు. కొద్ది రోజుల క్రితం మాస్కో వేదికగా నిర్వహించిన వార్షిక మీడియా సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక విషయాన్ని వెల్లడించారు. రష్యాకు చెందిన దాదాపు 6.17 లక్షల మంది సైనికులు ప్రస్తుతం యుద్ధభూమిలో ఉన్నారన్నారు. వారిలో దాదాపు 2.24 లక్షల మందిని సుశిక్షిత సైనిన బలగాలతో కలిసి పోరాడేందుకు వీలుగా సమీకరించినట్లు వెల్లడిం చారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు ప్రకటన చర్చనీయాంశమైంది.

# సంస్కృతంలో ఎమ్మెల్యేల ప్రమాణం

## రాజస్థాన్ అసెంబ్లీలో అనూహ్య ఘటన



**జైపూర్, డిసెంబర్ 20:** రాజస్థాన్‌లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కొలువుదీరింది. బుధవారం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. చాలా మందది ఎమ్మెల్యేల ప్రమాణం చర్చనీయాంశంగా మారింది. సంస్కృతంలో ప్రమాణం చేసిన ఎమ్మెల్యేల్లో యూనస్‌ఖాన్, ఉదయ్‌లాల్ భదానా, గోపాల్ లాల్ శర్మ, జోగేశ్వర్ గార్గ్, కైలాష్ చంద్రమీనా, గర్బి, గోపాల్ శర్మ, ఛగన్ సింగ్ రాజ్‌పురోహిత్, జుబేర్‌ఖాన్, రామ్‌ఘర్ జేతానంద్ వ్యాస్, జోరారామ్ కుమావత్ కూడా సంస్కృతంలో ప్రమాణం చేశారు.

రాజస్థాన్ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కొలువుదీరింది. బుధవారం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. చాలా మంది ఎమ్మెల్యేల ప్రమాణం చర్చనీయంశంగా మారింది. వాటిలో ఒకటి దివానా నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన యూనస్‌ఖాన్. సభలో యూనస్‌ఖాన్ సంస్కృతంలో ప్రమాణం చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అతనితో పాటు అసెంబ్లీలో పలువురు ఎమ్మెల్యేలు సంస్కృతంలో ప్రమాణం చేయడం విశేషం. సంస్కృతంలో ప్రమాణం చేసిన ఎమ్మెల్యేల్లో యూనస్‌ఖాన్, ఉదయ్‌లాల్ భదానా, గోపాల్ లాల్ శర్మ, జోగేశ్వర్ గార్గ్, కైలాస్ చంద్ర మీనా, గర్బి, గోపాల్ శర్మ, ఛగన్‌సింగ్ రాజ్‌పురోహిత్, జుబేర్‌ఖాన్, రామ్‌ఘర్ జేతానంద్ వ్యాస్, జోరారామ్ కుమావత్ కూడా సంస్కృతంలో ప్రమాణం చేశారు. యూనస్‌ఖాన్ మూడోసారి దివానా నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దివానా నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన రెండో అభ్యర్థి యూనస్ ఖాన్.

అంతకుముందు 1993లో దివానా స్థానం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందారు. దివానా నియోజకవర్గం నుంచి మూడోసారి గెలిచి యూనస్‌ఖాన్ అసెంబ్లీకి చేరుకున్నారు. 2003లో యూనస్‌ఖాన్ ఇక్కడ నుండి మొదటిసారి భారతీయ జనతా పార్టీ టిక్కెట్‌పై గెలిచారు. దివానా స్థానం నుండి గెలిచిన మొదటి ముస్లిం అభ్యర్థి అయ్యాడు. ఆ తర్వాత 2013లో కూడా యూనస్‌ఖాన్ ఇక్కడి నుంచి గెలుపొందారు.

అయితే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో చివరి క్షణంలో బిజెపి యూనస్ ఖాన్‌ను పార్టీ అభ్యర్థిగా చేసింది. అయితే ఈసారి ఎన్నికల్లో అభ్యర్థిని మారుస్తూ మరొకరికి అవకాశం కల్పించింది బిజెపి. అయితే బిజెపి రెబెల్ అభ్యర్థిగా బరిలోకి దిగిన యూనస్‌ఖాన్, స్వతంత్ర ఎమ్మెల్యేగా బంపర్ మెజార్టీ సాధించి, అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇక రాజస్థాన్ 16వ అసెంబ్లీ తొలి సెషన్ నేటి నుంచి అంటే డిసెంబర్ 20 నుంచి డిసెంబర్ 21 వరకు జరగనుంది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సెషన్‌లో డిసెంబర్ 20న ప్రొటెం స్పీకర్ కాళీచరణ్ సరాఫ్ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించారు. రెండో రోజు డిసెంబర్ 21న మిగిలిన ఎమ్మెల్యేల ప్రమాన స్వీకారం, రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక జరగనుంది. రాజస్థాన్‌లోని ఈ అసెంబ్లీలో కూడా అనేక కొత్త మార్పులు కనిపించనున్నాయి.

# ఇటలీ ఆలోచనా ధోరణి భారత్ చట్టాలను అర్థం చేసుకోలేదు

## కేంద్ర మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** వలస పాలన నాటి క్రిమినల్ చట్టాల స్థానంలో తీసుకువచ్చిన మూడు బిల్లులు మానవ కోణంలో నేర న్యాయవ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకువస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. పెనాల్టీల విధింపుతో సరిపెట్టకుండా నూతన బిల్లులతో న్యాయం జరుగుతుందని చెప్పారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, సంహిత, భారతీయ సాక్ష్య బిల్లులపై బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చకు హోం మంత్రి బదులిస్తూ ఈ మూడు ప్రతిపాదిత చట్టాలు ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనాన్ని కలిగి ఉన్నాయని, దేశద్రోహాన్ని నేరంగా పరిగణిస్తూ రాజ్యానికి వ్యతిరేకంగా నేరాలు పేరుతో కొత్త సెక్షన్‌ను ప్రవేశపెడుతున్నాయని షా చెప్పారు. ఈ మూడు బిల్లుల ముసాయిదాపై సమగ్రంగా చర్చించిన అనంతరమే సభ అనుమతి కోసం ప్రవేశపెట్టామని అమిత్ షా పేర్కొన్నారు. ప్రస్తుత నేర చట్టాలు ఐపిసి, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ న్యాయం అందించేందుకు బదులు శిక్షించే ఉద్దేశంతో వలసవాద ధోరణికి అద్దం పడతాయని, ఈ మూడు ప్రతిపాదిత బిల్లులతో భారత ఆలోచనా ధోరణికి అద్దం పట్టేలా న్యాయ వ్యవస్థను నెలకొల్పేలా రూపొందాయని చెప్పారు. ఈ మూడు ప్రతిపాదిత నేర చట్టాలు ప్రజలను వలసవాద ఆలోచన, దాని సంకేతాల నుంచి బయటపడేస్తాయని హోంమంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు.

# విపాసనకు కేజ్రీవాల్

## నేటి ఇడి విచారణకు ఆప్ అధినేత డుమ్మా?

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి గురువారం జరిగే ఇడి విచారణకు ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ గైర్హాజర్ అవుతున్నట్లు సమాచారం. చలి కాలంలో కొన్నేళ్లుగా పది రోజుల పాటు విపాసన అనే ధ్యాన శిక్షణా కార్యక్రమానికి హాజరవుతున్నా రు. ఈ ఏడాది కూడా ఇదే కార్యక్రమంలో పాల్గొనేందుకు కేజ్రీవాల్ బుధవారం నాడు ఢిల్లీలోని తన నివాసం నుంచి బయలుదేరారు. గతంలో ఆయన విపాసన కోసం బెంగళూరు, జైపూర్ నగరాలలో జరిగిన విపాసన శిక్షణ కార్యక్రమాలకు హాజరు కాగా ఈ ఏడాది ఆయన ఎక్కడ వెళుతున్నారనేది ఆప్ నేతలు కూడా వెల్లడించలేదు. కే జ్రీవాల్ విపాసన కార్యక్రమానికి వెళ్లిన విషయాన్ని మాత్రమే ఆప్ నేతలు ధృవీకరించారు. అంతకు మించి తమకు ఎలాంటి సమాచారం లేదని వారు తెలిపారు. విపాస న శిక్షణా కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగనుందని వారు చెప్పారు.

**ఇడి ఎలా స్పందిస్తుందో?**

కాగా ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఇడి విచారణకు కేజ్రీవాల్ ఇదివరకు ఒకసారి డుమ్మా కొట్టడం తెలిసిందే. ఈ ఏడాది నవంబర్ రెండవ తేదీన విచారణకు రావాలని ఇడి ఆదేశించగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తాను హాజరు కాలేనని ఆయన తెలపడంతో అందుకు ఇడి అంగీకరించి తదుపరి విచారణకు ఈ నెల 21వ తేదీగా ప్రకటించి ఆ రోజున తప్పకుండా రావాలని కోరింది. అయితే ఈడీ విచారణకు సరిగ్గా ఒక్కరోజు ముందు ఆయన విపాసన శిక్షణా కార్యక్రమానికి బయలు దేరారు. కాగా ఇదే కేసులో సిబిఐ ఒకసారి కేజ్రీవాల్‌ను విచారించడం విదితమే. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో కేజ్రీవాల్‌ను తొమ్మిది గంటల పాటు సిబిఐ విచారించింది. అయితే ఇడి విచారణకు ఆయన గురువారం రాకుంటే ఆ విభాగం అధికారులు ఎలా స్పందిస్తారో? చూడాల్సి వుంది. మరోవైపు ఇడిపై ఆప్ నేతలు ధ్వజమెత్తారు. తమ నేత కేజ్రీవాల్ అస్తమా వ్యాధితో బాధపడుతున్నందున ప్రతీ ఏడాది చలికాలంలో పది రోజుల పాటు విపాసన శిక్షణా కార్యక్రమానికి వెళుతుంటారని, ఇది ముందుగానే ఖరారైన కార్యక్రమంగా వారు వివరించారు. సరిగ్గా విపాసన సమయంలోనే ఇడి అధికారులు విచారణకు పిలవడం కక్షపూరితమైనదిగా వారు అభివర్ణించారు.

# నా కులం మీద కూడా దాడి జరిగింది

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** రాజకీయ నాయకులు రెచ్చగొట్టే భాష వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే సూచించారు. పార్లమెంటు వెలుపల టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ చేసిన మిమిక్రీ వివాదంపై జగ్దీప్ ధన్‌ఖడ్ రాజ్యసభలో కులం ప్రస్తావన చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. తనపై వ్యక్తిగత దాడి జరిగిందని, ఒక రైతు కులాన్ని అవమానపరిచారని జగ్దీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారని ప్రస్తావిస్తూ, ఇక్కడ కుల ప్రస్తావన ఎందుకని ఖర్గే ప్రశ్నించారు. ఎవరూ ఇలామాట్లాడకూడదు. రెచ్చగొట్టేమాటలకు దూరంగాఉండాలి అని ఖర్గే బుధవారం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. చైర్మన్ తనను కులం కారణంగానే అవమానించారని, రైతులను అవమానపరిచారని మాట్లాడారు. నిజానికి ఎన్నోసార్లు నాకు కూడా సభలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. నా కులంపైకూడా దాడి జరిగింది. కానీ నేను ఎప్పుడూ ఆ మాట మాట్లాడలేదు అని ఖర్గే అన్నారు. 140 మందికి పైగా ఎంపిలను ఉభయసభల నుంచి సస్పెండ్ చేయడంపై విపక్ష ఎంపిలు మంగళవారం పార్లమెంటు వెలుపల మాక్ పార్లమెంట్ నిర్వహించడం, ధన్‌ఖడ్ తరహాలో టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ మిమిక్రీ చేయడం, ఈ ఘట్టాన్ని రాహుల్ గాంధీ వీడియోలో చిత్రీకరించడం వివాదమైంది.

## అయోధ్యకు ఎయిర్ ఇండియా విమాన సర్వీసులు

**అయోధ్య, డిసెంబర్ 20:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం వేళ ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ గుడ్‌న్యూస్ చెప్పింది. అయోధ్యనగరానికి విమానయాన సర్వీసులను నడపనున్నట్లు బుధవారం ప్రకటించింది. ఇందులో భాగంగానే ఈ నెల 30వ తేదీన ఢిల్లీ నుంచి అయోధ్యకు తొలి విమానం నడపనున్నట్లు తెలిపింది. ఆ తర్వాత జనవరి 16నుంచి ఈ మార్గంలో ప్రయాణికులకు రోజువారీ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపింది. విమానం డిసెంబర్ 30న ఉదయం 11 గంటలకు ఢిల్లీలో బయల్దేరి.. మధ్యాహ్నం 12.20గం.లకు అయోధ్యకు చేరుకుంటుందని, అదే రోజు మధ్యాహ్నం 12.50గం.లకు మరో విమానం అయోధ్యలో బయల్దేరి మధ్యాహ్నం 2గం.లకు ఢిల్లీ చేరుకుంటుందని వివరించింది.



రోధిస్తున్న బంధువులు(ఇన్‌సెట్‌లో మృతుడు ఆంజనేయులు), జాగిలంతో పోలీసులు

# అన్న చేతిలో ఉప సర్పంచ్ దారుణ హత్య

## భూ తగాదాలే కారణం

**చిన్నశంకరంపేట,డిసెంబర్ 20,ప్రభాతవార్త:** ఆస్తి అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టింది. సొంత తమ్ముడిని అన్న భూ తగాదాలతో దారుణంగా హత్య చేసిన సంఘటన మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. రామాయంపేట సీఐ లక్ష్మీబాబు కథనం ప్రకారం శాంతమ్మకు సిద్దిరాములు, సత్యనారాయణ, ఆంజనేయులు ముగ్గురు కుమారులు ఉన్నారు. వీరికి తలా ఒక ఎకరా వ్యవసాయ భూమి ఉంది. గత కొంత కాలంగా సత్యనారాయణ,ఆంజనేయులుకు మధ్య పొలం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. బుధవారం ఉదయం ఆంజనేయులు తన వ్యవసాయ పొలం వద్ద నారుకు నీరు పెడు తుండగా అప్పటికే అన్న సత్యనారాయణ కాపు కాస్తు ఉన్నాడు. భూమి విషయంలో ఇరువురు వాగ్వావాదానికి దిగగా సత్యనారాయణ ఆంజనేయులును ఇనుపరాడ్డుతో తలపై విచక్షణా రహితంగా కొట్టి చంపారు. ఆంజనే యులు మృతి చెందాడని ధృవీకరించుకొని అక్కడి నుండి పరారయ్యాడు. సంఘటన స్థలానికి గ్రామస్తులు వెళ్లి పోలీసులకు సమాచారం అందించారు. సత్యనారాయణతో పాటు అతని ఇల్ల రికం అల్లుడు భాను ఆంజనేయులు హత్యకు సహకరించాడని కుటుంబసభ్యులు ఆరోపించగా పోలీసులు జాగిలం తెప్పించి వెతికించారు. క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. మృత దేహాన్ని ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా కుటుంబ సభ్యులు ట్రాక్టర్‌ను అడ్డుకొని ఆందోళన చేశారు. ఆంజనే యులు మృతికి కారణమైన సత్యనారాయణతో పాటు అల్లుడు భాను వస్తే గాని ఇక్కడి నుంచి మృతదేహాన్ని కదలనివ్వమని చెప్పారు. సీఐ లక్ష్మీబాబు, స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ వారిని సముదాయించి, న్యాయం చేస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమిం చారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతు నికి భార్య లక్ష్మీ,ఇద్దరు కుమారులున్నారు. భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మల్కాజ్‌గిరి మాజీఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు బుధవారం బాదిత కుటుంబాన్ని పరామర్శిం చాడు.ఆయన వెంట పట్టణ సర్పంచి రాజిరెడ్డి, గంగానరేందర్,మేడిగణేష్ తదితరులున్నారు.

# అనారోగ్యంతో గృహిణి మృతి

## మతిస్థిమితం లేని తమ్ముడు నిర్లక్ష్యంతో ఆరురోజులుగా ఇంట్లోనే శవం

### చుట్టుపక్కల వారి ఫిర్యాదుతో పోలీసు కేసు నమోదు

**కుత్బుల్లాపూర్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** పెళ్లయిన కొన్నేళ్లకే పుట్టింటికి వచ్చిన ఓ గృహిణి తీవ్ర అనారోగ్యంతో మృతిచెందింది. మతిస్థిమితం తమ్ముడు శవదహన సంస్కారాలు ఎలా చేయాలో తెలియక శవాన్ని గత వారం రోజులుగా ఇంట్లోనే ఉంచడంతో దుర్వాసనతో చుట్టుపక్కల వారు పోలీసులకు ఫిర్యాదు చేసి శవాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పవన్, ఎస్ఐ సతీష్ రెడ్డిలు తెలిపిన ప్రకారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ముక్కా రాధాకుమారి(45)కి 20 సంవత్సరాల క్రితం ఆదేప్రాంతానికి చెందిన వ్యక్తితో పెళ్లికాగా రెండేళ్లు భర్తతో కాపురం చేసిన రాధాకుమారి తన తల్లిదండ్రుల వద్దకు వచ్చేసింది. ఎనిమిదేళ్లక్రితం తండ్రి సుబ్బారావు చనిపోవడంతో తమ్ముడితో పాటు తన తల్లి విజయలక్ష్మితో కలిసి జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ హాస్పిటల్ సమీపంలో అద్దెకు ఉంటూ జీవనం సాగిస్తుంది. గతకొంతకాలంగా రాధాకుమారికి ఆరోగ్యం బాగాలేక వారంరోజులక్రితం మృతిచెందింది. అయితే ఆమె తమ్ముడు ప్రవీణ్ కుమార్ జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఓ డ్రగ్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా మతిస్థిమితం లేక అతనిని పనిలో నుండి తొలగించినట్లు తెలిపారు. అక్క మృతి చెందగా ఆమె భర్త, అత్తవాళ్లకు సమాచారం పంపినా వారు స్పందించకపోవ డంతో ఏమి చేయాలో పాలుపోక ప్రవీణ్‌కుమార్ తన అక్క శవాన్ని ఇంట్లోనే దివాన్‌పై పడుకోపెట్టి వారం రోజులైన స్పందించలేదు. దీనితో శవం కుళ్లి దుర్వాసన రావడంతో చుట్టుపక్కలవారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీసుపత్రికి తరలించారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.

# పశ్చిమ మండల డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్



**హైదరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలోని పశ్చిమ మండల డిసిపిగా నియమితులైన విజయ్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేబట్టారు. ఇ ంటెలిజెన్స్‌లో ఎస్‌పిగా వున్న ఆయన ఇంతకు ముందు సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా పనిచేశారు. ఎసిగార్డ్స్‌లోగల డిసిపి కార్యాలయంలో ఆయన పదవిచేబట్టారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన జోయల్ డేవిస్‌ను సిటీ స్పెషల్ బ్రాంచికి బదలీ చేయడం తెలిసిందే.

# రౌడీ గ్యాంగ్‌లకు కొత్వాల్ కోర్టు మార్షల్

**హైదరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** నగరంలో ఆయా ప్రాంతాలలో గొడవలు పడుతూ, కొట్లాటకు దిగుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న నాలుగు రౌడీగ్యాంగ్‌లకు సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి బుధవారం



రౌడీ గ్యాంగ్‌లకు కోర్టు మార్షల్ నిర్వహించి హెచ్చరిస్తున్న కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి

అదనపు జిల్లా మెజిస్ట్రేట్ హోదాలో కోర్టు మార్షల్ నిర్వహించి బుద్దిగా మసలుకోకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో గల తన కార్యాలయంలో జరిగిన ఈ కోర్టు మార్షల్‌లో కాలాపత్తర్, బంజా రాహిల్స్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో నాలుగు రౌడీ గ్యాంగ్‌లకు కమిషనర్ కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు. కాలాపత్తర్ పరిధిలో మహమ్మద్ షానవాజ్ ఘాజీ, మహమ్మద్ అర్బాజ్ ముఠాల మధ్య చాలా కాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ పోరులో ఇప్పటి వరకు రెండు గ్రూపులకు చెందిన ముగ్గురు హత్యకు గుర య్యారు. ఇదే సమయంలో పలువురు గాయపడ్డారు. ఈ ముఠాల సభ్యులపై రౌ డీషీట్లు వున్నా ఎవరూ ఎక్కడా తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో ఈ ముఠాలకు చెం దిన రౌడీలను కాలాపత్తర్ పోలీసులు కమిషనర్ నిర్వహించిన కోర్టు మార్షల్‌లో హాజరు పరిచారు. ఇదే సమయంలో బంజారాహిల్స్‌లో సయ్యద్ మజీద్ అలియాస్ బెంగాలి, సయ్యద్ ఐజాజ్ ముఠాల మధ్య జరిగిన గొడవలు ఎంతకు తగ్గక పోవడంతో ఈ ముఠాలకు చెందిన రౌడీలను కూడా పోలీసులు కమిషనర్ ఎదుట హాజరు పరిచారు. నాలుగు ముఠాలకు చెందిన రౌడీలను కమిషనర్ తీవ్ర పదజాలంతో హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల పోలీసు అధికారులు కూడా హాజరయ్యారు.

# రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో బిగ్‌బాస్ షోపై ఫిర్యాదు

**ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** బిగ్‌బాస్ ఫ్యాన్స్ వీరంగం సంఘటనకు బాధ్యులు అయిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో బిగ్‌బాస్ షోపై ఫిర్యాదు దాఖలైనట్లుగా తెలిసింది. అంతకుముందు బిగ్‌బాష్ షో హోస్ట్‌గా వ్యవహరిస్తున్న హీరో నాగార్జునను అరెస్టు చేయాలని హై కోర్టులో అడ్వకేట్ అరుణ్ కుమార్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.షోలో పాల్గొన్న వారిని అక్రమంగా వంద రోజులు నిర్భంధించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బిగ్‌బాస్ షో హోస్ట్‌గా వ్యవహరిస్తున్న హీరో నాగార్జునను, నిర్వాహకులను అరెస్టు చేయాలని హైకోర్టులో ఫిటీషన్ దాఖలు అయింది. బిగ్‌బాస్‌లో పాల్గొన్న వారిని సైతం విచారిస్తేనే నిజానిజాలు బయటకు వస్తాయని ఫిటీషనర్ కోరారు. ఆర్టీసి సహా ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం చేయడం యొక్క కుట్రను కూడా బయటకు తీయాలని ఫిటీషనర్ కోరారు. ఎఫ్ఐఆర్ కాపీ కోసం జుబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వద్దకు ప్రశాంత్ తరపు న్యాయవాది రాజేష్ కుమార్ రాగా, ముందస్తు బెయిల్ నిందితుడికి లేదా అతడి తరపు న్యాయవాదికి ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వడం కుదరదని జుబ్లీహిల్స్ పోలీసులు తేల్చిచెప్పారు.

# కులగణన చేపట్టి..బిసి రిజర్వేషన్లు పెంచండి

## సిఎం రేవంత్‌రెడ్డిని కోరిన జాజుల శ్రీనివాస్‌గౌడ్



బుధవారం సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 20,ప్రభాతవార్త:** బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలోని వివిధ బిసి, కుల సంఘాల నాయకులు సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. బుధవారం అసెంబ్లీలోని సిఎంఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్రంలోని బిసి సమ స్యలపై సిఎం దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలోని బిసిసమగ్ర కుల గణనను నిర్వహించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బిసి రిజర్వేషన్లను 42శాతంకు పెంచాలని కోరామ న్నారు. అలాగే బిసి రిజర్వేషన్లను పెంచిన తర్వా తనే స్థానిక సంస్థల ఎన్నికలైనా గ్రామపంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని ,బిసి రిజర్వేషన్లు పెంచకుండా గ్రామపంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తే బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందన్నారు. అలాగే బిసి విద్యార్థులకు పూర్తి ఫీజుల రియంబర్స్‌మెంట్ అమలు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈసందర్భంగా సిఎం స్పందిస్తూ బిసి కులగణన చేస్తామని కామారెడ్డిలో జరిగిన బిసి డిక్లరేషన్ సదస్సులో తాము ప్రకటించామని, కాంగ్రెస్ మెనిఫెస్టో ప్రకారం కులగణన నిర్వహించి, బిసికులాల లెక్కలు తీస్తామని హామీ ఇచ్చినట్లు జాజుల పేర్కొన్నారు.ఈ బృందంలో కులసంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్‌చారి,కోఛైర్మన్ చిన్న శ్రీశైలంయాదవ్, బిసి సంక్షేమసంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముది రాజ్, తాటికొండ విక్రంగౌడ్,ఉప్పరశేఖర్ సగర, మహిళా సంఘంఅధ్యక్షురాలు మణి మంజరి పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకానికి అనూహ్య స్పందన

## 11 రోజుల్లో 3 కోట్ల మంది మహిళల ప్రయాణం: త్వరలో 2050 కొత్త బస్సులు : ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

**హైదరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకానికి అనూహ్య స్పందన వస్తోంది. ఈ పథకం అమలులోకి వచ్చిన 11 రోజుల్లోనే రికార్డు స్థాయిలో 3 కోట్ల మంది మహిళలు టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ప్రతీ రోజు సగటున 30 లక్షల మంది మహిళలు రాకపోకలు సాగిస్తు న్నారు. పురుషులతో కలుపుకుంటే మొత్తంగా ప్రతీ రోజు 51 లక్షల మందిని సురక్షితంగా సంస్థ గమ్యస్థానాలకు చేర్చుతోంది. కాగా, ప్రతీ రోజు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికుల్లో 62 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. మహిళల ఉచిత ప్రయాణ స్కీం ఫలితంగా సంస్థ ఆక్యుపెన్సీ రేషియో గణనీయంగా పెరిగింది. గతంలో ఓఆర్ 69 శాతం ఉండగా, ప్రస్తుతం అది 88 శాతానికి పెరిగింది. బుధవారం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలు తీరుపై క్షేత్ర స్థాయి అధికారులతో సంస్థ ఎండీ వీసీ సజ్జన్నార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. దాదాపు 30 డిపోలకు చెందిన డ్రైవర్లు, కండక్టర్లతో స్వయంగా మాట్లాడారు. ఈ స్కీం అమలవుతున్న తీరు, వారికి తలెత్తుతున్న ఇబ్బందులకు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సజ్జన్నార్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉచిత బస్ ప్రయాణానికి మహిళల నుంచి విశేష స్పందన వస్తోందనీ, మహిళలు, బాలికలు, విద్యార్థి నులు, ట్రాన్స్‌జెండర్లు పెద్ద ఎత్తున వినియోగించుకుంటున్నారని వెల్లడించారు. అయితే, కొందరు మహిళలు తమ ప్రయాణ సమయంలో గుర్తింపు కార్డులు తీసుకు రావడంలేదని సంస్థ దృష్టికి వచ్చిందనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్, ఓటర్, డ్రైవింగ్ తదితర గుర్తింపు కార్డులను చూపించి టికెట్లు తీసుకోవాలని సూచించారు. మరోవైపు, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకురావాలనీ ఆర్టీసీ నిర్ణయించింది. అందులో భాగంగానే నాలుగైదు నెలల్లో దాదాపు2050 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకుని వచ్చేలా ప్లాన్ చేస్తున్నామనీ, విడతల వారీగా ఆ బస్సులు త్వరలోనే అందుబాటులోకి వస్తాయని సజ్జన్నార్ వెల్లడించారు.

# డీబార్ అయినందుకు.. మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య

## నారాయణపేట జిల్లా మరికల్‌లో ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** డీబార్ అయినందుకు మనస్తాపం చెంది డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన నారాయణపేట జిల్లా మాగనూరులో చోటుచేసుకున్నది, వివరాల్లోకి వెళ్తే.. మక్తల్ మండలం మాగ నూరు గ్రామానికి చెందిన ఆంజనేయులు మరికల్ మండలం కేంద్రంలోని సరస్వతి డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తున్న క్రమంలో కాపీ కొడుతూ ఇన్విజిలేటర్‌కు పట్టుబడ్డాడు. దీంతో విద్యార్థిని ఇన్విజిలేటర్ చివాట్లు పెట్టడంతో తీవ్ర మనస్తాపం చెందారు. మంగళవారం రాత్రి గ్రామంలోని పొలం వద్దకు చేరుకొని చెట్టుకు ఉరివేసుకున్నాడు. విషయం తెలుసుకున్న సరస్వతీ డిగ్రీ కళాశాలవిద్యార్థులు తరగతులను బహిష్కరించారు. మరికల్ మండల కేంద్రంలోని చౌరస్తాకుచేరుకొని రాస్తారోకో చేశారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. మరికల్‌లో ఉద్రిక్తత వాతావరణ చోటుచేసుకున్నది. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఆంజనేయులు కుటుంబాన్ని ఆదుకునేలా చూడాలని పీయూ జేఏసీ సభ్యులు వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ కు వినతి ప్రతం అందజేశారు.

# ఘట్‌కేసర్‌లో బస్సుఢీకొని చర్చి పాస్టర్ మృతి



మృతిచెందిన హానోక్‌కుమార్(ఫైల్)

**ఘట్‌కేసర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** బస్సు బైక్‌ను ఢీకొట్టగా ఓవ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మేడిపల్లికు చెందిన హానోక్‌కుమార్ (52) తన కూతురు గోను స్వాతి (19)తో కలిసి మోటార్‌సైకిల్‌పై ఉదయం 9:15 గంటలకు ఘట్‌కేసర్‌కు చేరుకున్నారు. తన కూతురు కొండాపూర్ సంస్కృతి కళాశాలలో బిఫార్మసీ రెండో చదువుతుండగా ఆమెను కళాశాలకు తీసుకువెళ్లడానికి బైక్‌పై వస్తుండటంతో బస్‌టెర్మినల్ వద్దకు రాగానే బస్‌టెరి ్మనల్ నుంచి అతివేగంగా బయటకు వచ్చిన చెంగిచర్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టిఎస్08జడ్-0030) బైక్‌ను ఢీకొట్టింది. దీంతో హానోక్‌కుమార్, అతని కూతురు స్వాతిలు కింద పడిపోగా హానోక్‌కుమార్‌పై నుంచి బస్సుచక్రాలు వెళ్లడటంతో తీవ్ర రక్తగాయాలు కావడంతో స్థానికులు ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా బస్సు మలుపడంతోనే ఈప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతుని కూతురు స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని హానోక్‌కుమార్ మృతదేహానికి పోస్టుమార్టమ్ నిర్వహించిన అనంతరం బంధువులకు అప్ప గించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేందర్‌రెడ్డి తెలిపారు. మృతుడు హానోక్ కుమార్ చర్చి ఫాస్టర్‌గా పనిచేస్తున్నాడని అతనికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారని అతని కుటుంబానికి న్యాయం చేసేందుకు ఆర్టీసీ యాజమాన్యం తగిన నష్టపరిహారం చెల్లించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# రాయలసీమ ఎత్తిపోతల పథకంతో తెలంగాణకు నష్టం

## కృష్ణారివర్‌బోర్డుకు ఎపి అక్రమ ప్రాజెక్టులపై ఫిర్యాదు

**హైదరాబాద్,డిసెంబర్20,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమ ప్రాంతంలో కృష్ణానదిపై అక్రమంగా ప్రాజెక్టులు నిర్మిస్తుందని వాటిని అడ్డుకోవాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ సి. మురళీధర్ కృష్ణ రివర్‌బోర్డుచైర్మన్‌కు లేఖ రాశారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి రోజుకు మూడు టిఎంసిల నీటిని తోడుకునేందుకు వీలుగా అర్ధరాత్రి ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో పనులు చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారను. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతి కూడా లేదని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాయలసీమఎత్తిపోతల పథకంపై ముం దుకు పోవద్దని ఎన్‌జిటి, కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ కూడా ఆదేశించింది.

# భారీగా పెరిగిన చికెన్ ధరలు

## కిలో రూ.160 నుండి రూ.240 చేరిన రేటు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** గత కొంత కాలంగా తగ్గిన చికెన్ ధరలు మళ్లీ ఇప్పుడు భారీగా పెరిగాయి. కార్తీక మాసంతో పాటు, అయ్యప్ప దీక్షల కారణంగా ఇటీవల చికెన్ ధరలు భారీగా తగ్గాయి. కిలో 160 రూపాయల దిగువకు అమ్ముడు పోయింది. అయితే తాజాగా కార్తీక మాసం ముగియడంతో పాటు, 70 శాతం అయ్యప్ప దీక్షలు ముగియడంతో మళ్లీ చికెన్ ధరలు భారీగా పెరిగాయి. ప్రధాన నగరాలైన హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ తదితర ప్రాంతాల్లో ఆదివారం కిలో చికెన్ 220 రూపాయల నుండి 240 రూపాయల వరకూ ధర పలికింది. దీంతో ఇటీవల రెండేసి కిలోలు కొనుగోలు చేసి వారు ఇప్పుడు కిలో కొనుగోలు చేసేందుకే కిందకీ, పైకీ చూస్తున్నారు. కోళ్ల ఉత్పత్తికి, డిమాండ్ పెరగడంతో చికెన్ ధరలు పెంచాల్సి వచ్చిందని కోళ్ల పరిశ్రమ నిర్వహకులు చెబుతున్నారు.

# కిలో రూ.25కు దిగొచ్చిన ఉల్లి

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** కొన్ని రోజులుగా వినియోగదారులను ఆందోళనకు గురి చేస్తున్న ఉల్లి గడ్డల ధరలు క్రమంగా దిగిస్తున్నాయి. హైదరాబాద్ మోహిదీపట్నంలోని రైతు బజార్‌లో బుధవారం కిలో ఉల్లిగడ్డ 20 రూపాయలు చొప్పున విక్రయించారు. అదే బయటి మార్కెట్‌లో తోపుడు బండ్లపై కిలో 25 రూపాయలకు అమ్ముతున్నారు. మూడు రోజుల క్రితం రైతు బజార్‌లో కిలో 35 రూపాయలు చొప్పున అమ్మాకాలు జరిపారు. సుమారు రెండు నెలలుగా ఉల్లిగడ్డ ధర 35 నుండి 40 రూపాయల వరకూ ఉండటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే క్రమంగా ఉల్లి ధరలు దిగివస్తుండటంతో ఒకింత ఊరట కలిగినట్లయింది.

# యాసంగిలో జూరాల కింద పంట సాగు చేయొద్దు

## ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జూరాల ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో యాసంగి సాగు చేయవద్దని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా ఉమ్మడి వీపనగండ్ల చిన్నంబావి మండలంలోని రైతులు జూరాల కాలువల కింద యాసంగిలో ఎలాంటి పంటలను సాగు చేసుకోవద్దని వ్యవసాయ శాఖ అధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. జూరాల ఇరిగేషన్ సబ్ డివిజన్ డీఈ జూరాల డ్యామ్‌లో వ్యవసాయానికి సరిపడినంత నీరు లేకపోవడంతో యాసంగి సాగుకు నీటిని విడుదల చేయడం లేదని వ్యవసాయ కార్యాలయాలకు లేఖలు పంపారు. జూరాల డ్యామ్‌లో ఉన్న నీటిని మిషన్ భగీరథ పథకం ద్వారా తాగు నీటి అవసరాల నిమిత్తం పట్టణాలు, గ్రామాలకు సరఫరా చేయడం జరుగుతుందని, అందువల్ల దీని పరిధిలోని ఆయకట్టు రైతులు కాలువల కింద పంటలను సాగు చేసుకోవద్దని స్పష్టం చేశారు.

# కరోనా కొత్త వేరియంట్ కట్టడికి సిద్ధం: వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్20:** కరోనా కొత్త వేరియంట్ జెఎన్.1 విస్తరించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని,అందుకు అన్ని చర్యలు సిద్ధం చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ మన్సూఖ్ మాండవీయ అధ్యక్షతన జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. దేశంలో వేగంగా విస్తరిస్తున్న కరోనా కొత్త వేరియంట్ జెన్.1 మహమ్మారి కట్టడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా రాష్ట్రాల ఆరోగ్య మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిని సిద్ధంగా ఉంచాలని,వీలైతే మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో కరోనా కొత్త వేరియంట్ జెఎన్.1 మహమ్మారి కట్టడికి తీసుకుంటున్న ముందస్తు చర్యలను మంత్రి దామోదర రాజనర్సింహ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శ్వేతపత్రం విడుదల చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?

**హైదరాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదలపై అక్బరుద్దిన్ ప్రశ్నలకు మంత్రి శ్రీధర్‌బాబు కౌంటర్ ఇచ్చారు. శ్వేతపత్రం ఎందుకు విడుదల చేయాల్సి వచ్చిందో అంటూనఅక్బరుద్దిన్ ప్రశ్నించగా, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి బాగాలేదు అని చెప్పడానికి విడుదల చేయాల్సి వచ్చిందంటూ సమాధానం చేశారు. శ్వేతపత్రం విడుదల సందర్భంగా అక్బరుద్దిన్ ఓవైసి మాట్లాడుతూ దీని వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, అలాగని రాజకీయ లబ్ది కోసం విమర్శలు చేయడం సరికాదన్నారు. రాజకీయాల కంటే రాష్ట్ర సమగ్రతను కాపాడటం మన మొదటి కర్తవ్యం అన్నారు. శ్వేతపత్రంలో ఆర్‌బిఐ, కాగ్ రిపోర్టులను ప్రస్తావించారన్నారు. వారికి అనుకూలమైన అంశాలను ప్రస్తావించారన్నారు. శ్వేతపత్రంలో బడ్జెట్ సమాచారం మాత్ర వాడలేదన్నారు. అందుకే రాష్ట్రానికి రక్షించుకునేందుకు తాను మాట్లాడుతున్నానన్నారు. అసెంబ్లీ నుంచి తప్పుడు సమాచారం బయటకు పంపకూడదని హితవు పలికారు. రాష్ట్రానికి ఏదో జరిగిందని సందేశం సభ నుంచి వెళ్లకూడదన్నారు. తప్పు జరిగిందని భావిస్తే ఎలాంటి విచారణ అయినా చేసుకోవచ్చునని, సభను తప్పుదోవ పట్టించిన బ్యూరోక్రాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ వస్తే అంధకారమేనని గతంలో మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారన్నారు. కానీ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత విద్యుత్, తాగునీరు అన్ని వచ్చాయన్నారు. రాష్ట్ర ముమ్మాటికి లాభదాయకమేన్నారు. అప్పులు పెరిగినా అభివృద్ధి కూడా గణనీయంగా జరిగిందన్నారు. రాష్ట్రంలో కాదు, కేంద్రంలో కూడా అప్పులు పెరిగాయన్నారు. కేంద్రం 44.25 లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. దాన్ని ఎందుకు ప్రశ్నించరన్నారు. కేంద్రం గత పది సంవత్సరాలలో 244శాతం అప్పులు పెంచిందన్నారు. శ్వేతపత్రం అంతా తప్పుల తడకగా ఉందన్నారు. 60 సంవత్సరాలలో జరగని అభివృద్ధి 10 సంవత్సరాలలో జరిగిందన్నారు. అవసరమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. నిజాలు తేల్చాల న్నారు. తెలంగాణ దివాళా తీసిందని చెప్పడం సరికాదన్నారు. తెలంగాణ ముమ్మాటికి లాభదా యక రాష్ట్ర అన్నారు. ప్రభుత్వం తాము ప్రవేశపెట్టిన పథకాలు అమలు చేయాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా పథకాలను అమలు చేయాలన్నారు. శ్వేతపత్రం విడుదలలోన ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తుందన్నారు. అయితే లెక్కల్లో తప్పులు కనిపిస్తున్నాయని కాగ్, ఆర్‌బిఐ, బడ్జెట్ ఒక్కొదానిలో ఒక్కోకటి ఉందన్నారు.

**అక్బరుద్దిన్ వర్సెస్ శ్రీధర్‌బాబు**

**తప్పుల తడకగా శ్వేతపత్రం విడుదల చేశారన్న ఎంఐఎం సభ్యులు అక్బరుద్దిన్ ఓవైసి**

**ఆర్థిక పరిస్థితి బాగా లేదని చెప్పడానికి శ్వేతపత్రం విడుదల చేశామని మంత్రి శ్రీధర్‌బాబు**

# శ్వేతపత్రంలో వాళ్లకు అవసరమైన వాటిని హైలైట్ చేశారు

## కరోనా, నోట్ల రద్దుతో ఆర్థిక మాంద్యం: మాజీ మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రంతో వాళ్లకు అవసరమైన వాటిని హైలెట్ చేసుకున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. శ్వేతపత్రంలో పేర్కొన్న వాటిలో కొన్ని సత్యదూరంగా ఉన్నాయన్నారు. కిలో బియ్యం విషయంలో మొత్తం కేంద్రం ఇచ్చిందని చెప్పడం సరికాదన్నారు. మొత్తం 89 లక్షలలో 56లక్షల బియ్యం కేజి బియ్యం కేంద్రం ఇస్తుందని, 34 లక్షలకు ఆరు కిలోలను రాష్ట్రం ఇచ్చిందన్నారు. అంతేకాకుండా ఉచితంగా రెండు సంవత్సరాల పాటు బియ్యం ఇచ్చామన్నారు. కల్వకుర్తి ఆయకట్టు విషయంలో అప్పుడు మీ హయాంలో రాలేదని, ఆ తరువత 3.5లక్షల ఎకరాలకు అందించిందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో కెనాల్ తవ్వితే ఆయకట్టు వస్తుందన్నారు. అదేవిధంగా బ్యాంకుల నగదు నివేదిక గురించి మాట్లాడుతూ వారికి అనుకూలంగా ఉన్నవి చూపించుకున్నారన్నారు. కొన్ని సంవత్సరాలలో 2014-15లో 303 రోజులు, 2015-16లో 364రోజులు, 2016-17లో 304రోజులు, 2017-18లో 245 రోజులు, 2018-19లో 250 రోజులు సర్‌ప్లస్‌లో ఉన్నామన్నారు. కరోనా మహమ్మారి, పెద్దనోట్ల రద్దు కారణంగా ఆర్థిక మాంద్యం ఏర్పడి సర్‌ప్లస్ తగ్గిందన్నారు. ఒక్క తెలంగాణలోనే కాదు ప్రపంచం, దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందన్నారు. కేంద్రంలో కలవాలని సూచిస్తున్నామని, అవసరమైతే అఖిలపక్షాన్ని తీసుకెళ్లండి, మేము కూడా వాస్తమని హరీష్‌రావు అన్నారు. కేంద్రంనుంచి రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన ప్రతిపైసా తీసుకొచ్చేందుకు మేం సహకరిస్తామన్నారు. మేం మీ వెంట ఉంటామన్నారు. మీరు ప్రధాని, కేంద్ర మంత్రులను కలవండి, ఆ ప్రక్రియలో మా ఎంపిలు, మేం సహకారం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

# శ్వేతపత్రంపై సమయం కోరిన విపక్షం

**హైదరాబాద్, డిసెంబర్ 20,ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో శ్వేతపత్రంపై లఘు చర్చకు ప్రధాన ప్రతిపక్షం చర్చకు సమయం కావాలని కోరారు. అక్బరుద్దీన్ ఓవైసి ఎంఐఎం నుంచి బిఆర్‌ఎస్ నుంచి హరీష్‌రావు కనీసం టి బ్రేక్ ఇవ్వమని కోరారు. దీనితో స్పీకర్ ప్రసాద్‌కుమార్ గంటన్నరసేపు వాయిదా వేశారు. మృతిచెందిన మాజీ శాసనసభ్యులు రామాయంపేట నియోజకవర్గం ఆర్ శ్రీనివాసరెడ్డి, పరిగి కొప్పుల హరీశ్వర్‌రెడ్డి,భద్రాచలం నియోజకవర్గం కుంజా సత్యవతికి సంతాపం తెలిపినారు.అనంతరం సభలో ఆర్థికమంత్రి శ్వేతపత్రం ప్రవేశపెట్టారు.

# ఆర్థిక పరిస్థితి ప్రజలకు తెలిస్తే మంచిది: కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** రాష్ట్రఆర్థిక పరిస్థితి ప్రజలకు తెలిస్తే మంచిదని సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం శ్వేతపత్రం విడుదలపై ఆయన మాట్లాడారు. శ్వేతపత్రంలో పలు తప్పులు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా చూస్తే మంచిదన్నారు. శ్వేతపత్రం విడుదల కారణంగా ప్రజలకు ఆర్థిక పరిస్థితి తెలుస్తుందన్నారు. దేశంలో సంపద కొంత మంది చేతుల్లో ఉంటున్నారు. ఆకలితో చాలా మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. లక్షల కోట్లు అప్పులు చేస్తున్నారని, అయితే ఆ సంపద ఎక్కడిపోతుందో తెలియాలన్నారు. శ్రమదోపిడి జరుగుతుందన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు విధానం ఉండదని అప్పటి సిఎం కెసిఆర్ ప్రకటించారని, కానీ ప్రస్తుతం అదే వ్యవస్థ కొనసాగుతుందన్నారు.

# పదేళ్ల బడ్జెట్లల్లో 82.3 శాతమే ఖర్చు

### అంచనాలు, వాస్తవానికి మధ్య భారీ అంతరం

### ఉమ్మడి హయాంలో 13 శాతమే తేడా

### ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రంలో ప్రభుత్వం వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయంలో బడ్జెట్ కేటాయింపుల్లో చేసే వ్యయం ఆందోళన కరంగా ఉందని రేవంత్‌రెడ్డి సర్కార్ వెల్లడించింది. బడ్జెట్‌లో పేర్కొన్న అంచనాలకు, వాస్తవంగా చేసిన వ్యయానికి ఎక్కడా పొంతన లేకుండా పోయిందని, ఈ రెంటి మధ్య తీవ్ర వ్యత్యాసం ఉండటం సరికాదని తెలిపింది. రాష్ట్రం ఏర్పడి నప్పటి నుండి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నత కాలం వరకూ పదేళ్ల బడ్జెట్‌లో 82.3 శాతానికే వ్యయం పరిమితమైందని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బుధవారం శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. అందులో పేర్కొ్న వివరాల ప్రకారం బడ్జెట్ అంచనాలకు వాస్తవ వ్యయం నిష్పత్తి, విశ్వసనీయతకు కొలమానంగా ఉంటుంది. ఇది ప్రణాళిక ప్రక్రియ నాణ్యత, బడ్జెట్ క్రమశిక్షణకు కట్టుబడి ఉండటాన్ని సూచిస్తుంది. కేసీఆర్ ప్రభుత్వ హయంలో 2014-15లో రూ.1,00,638 కోట్ల బడ్జెట్ అంచనాలకు గాను 61.9 శాతం మేర రూ.62,306 కోట్లు మాత్రమే ఖర్చయింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.1,00,638 కోట్లతో ప్రారంభమైన బడ్జెట్ అంచనాలు 2022-23 నాటికి రూ.2,56,859 కోట్లకు పెరిగాయి. ఇదే సమయంలో వాస్తవ వ్యయ గణాంకాలు కూడా 2014-15లో రూ.62,306 కోట్ల నుండి 2022-23 నాటికి రూ.2,04,085 కోట్లకు పెరిగాయి. అయితే మొత్తం బడ్జెటన అంచనాల్లో వాస్తవ వ్యయ శాతం వాటా ఆందోళన కరంగా ఉంది. బడ్జెట్ అంచనాల శాతంలో వాస్తవ వ్యయం 2014-15లో కనిష్ట స్థాయి 61.9 శాతం వద్ద ఉండగా, 2014-23 మధ్య కాలంలో సగటున తెలంగాణ బడ్జెట్ వ్యయంలో 82.3 శాతం మాత్రమే ఖర్చు చేసింది. సంవత్సరాల వారీగా చూస్తే 2015-16లో రూ.21,25,689 కోట్లకు 84.5 శాతం మేర రూ.97,811 కోట్లు, 2016-17లో రూ.1,30,416 కోట్లకు 93.3 శాతంగా రూ.1,21,735కోట్లు, 2017-18లో రూ.1.49,646 కోట్లకు 80.3 శాతం చొప్పున రూ.1,20,211 కోట్లు, 2018-19లో రూ.1,74,454 కోట్లకు 77.6 శాతంగా రూ.1,35,328 కోట్లు, 2019-20లో రూ.1,46,492 కోట్లకు 97.5 శాతం మేర రూ.1,42,857 కోట్లు, 2020-21లో రూ.1,82,914 కోట్లకు 86.1 శాతంగా రూ.1,57,547కోట్లు, 2021-22లో రూ.2,30,726 కోట్లకు 79.3 శాతంగా రూ.1,82,998 కోట్లు, 2022-23లో రూ.2,56,859 కోట్ల అంచనా బడ్జెట్‌లో 79.5 శాతం మేర రూ.2,04,085 కోట్ల వ్యయం చేసింది. మొత్తంగా ఈ 9 ఏళ్లలో అంచనా బడ్జెట్ రూ.14,87,834 కోట్లకు గాను సగటున 82.3 శాతం చొప్పున రూ.12,24,877 కోట్ల రూపాయలు వ్యయం చేసింది. ఇక ప్రస్తుత 2023-24లో రూ.2,90,396 కోట్ల అంచనా బడ్జెట్‌లో గత నెలాఖరు వరకూ 51 శాతం చొప్పున రూ.1,48,053 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ఇక సాధారణ రాష్ట్రాలతో పోల్చితే అంచనా బడ్జెట్, వాస్తవ వ్యయాల మధ్య తెలంగాణ రాష్ట్రం అత్యధిక అంతరాలను కలిగి ఉంది. 2021-22లో అంచనా బడ్జెట్ వ్యయంలో 79.3 శాతం మాత్రమే ఖర్చు చేయడంతో తెలంగాణ రాష్ట్ర పనితీరు దేశంలోని 18 రాష్ట్రాల్లో చివరి నుండి రెండవ స్థానంలో ఉంది. ఈ విధంగా ప్రతిపాదిత బడ్జెట్ అవాస్తవంగా ఉండటంతో వివిధ ప్రభుత్వ శాఖలు తమ నిర్థిష్ట లక్ష్యాలను చేరుకోలేకపోయాయి. నూతనంగా ఏర్పడిన తెలంగాణకు సంబంధించి అంచనాలు, ఖర్చుల మధ్య అంతరం 20 శాతంగా ఉండటం దాని ప్రభావం మొత్తం అభివృద్ధిపై పడుతోంది. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో 2004-05 నుండి 2013-14 వరకూ చూస్తే అంచనా బడ్జెట్‌కు వాస్తవంగా చేసిన వ్యయానికి మధ్య కేవలం 13 శాతం మాత్రమే ఉండటం విశేషం. ఈ కాలానికి గాను అంచనా బడ్జెట్ మొత్తంగా రూ.10,04,326 కోట్లకు గాను 87 శాతం చొప్పున రూ.8,73,929 కోట్ల వ్యయం అప్పటి ప్రభుత్వం చేసింది. ఇక కేంద్ర ప్రభుత్వ స్థాఇలో కూడా బడ్జెట్, వాస్తవ వ్యయానికి మధ్య సగటు వ్యత్యాసం 3 శాతం కంటే తక్కువగా ఉంది. ఈ విధంగా తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ ఖర్చులను సాధించ లేకపోవడానికి కాణం రాబడి అంచనాల కంటే వాస్తవంగా వచ్చిన ఆదాయంలో లోటుగా చెప్పవచ్చు. బడ్జెట్ తయారీ దశలోనే నిర్దేశించ బడిన ప్రతిష్టాత్మక వ్యయ లక్ష్యాలు ఎన్నడూ సాధించబడ లేదు. బడ్జెట్ వ్యయాలు, వాస్తవ రాబడుల మధ్య అంతరాన్ని తగ్గించే వాస్తవిక పద్దతులను రూపొందించడంపై దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా రాష్ట్రంలో బడ్జెట్ అంచనా విధానాలను హేతుబద్ధీకరించాల్సిన అవసరాన్ని తెలియచేస్తోంది అని శ్వేతపత్రంలో తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది.



బుధవారం అధికారులతో సమావేశమైన మండలి చైర్మన్ గుత్తా, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

## పార్లమెంట్ మాదిరిగానే అసెంబ్లీ, మండలి ఒకేచోట ఉండే విధంగా అసెంబ్లీ భవన్‌లో మార్పులు

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ ఆర్ అండ్ బి అధికారులతో సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్20:** పార్లమెంట్ మాదిరిగానే అసెంబ్లీ, శాసనమండలి రెండు కూడా ఒకేచోట ఉండే విధంగా అసెంబ్లీ భవన్‌లో మార్పులు,చేర్పులు చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ సన్నద్ధమైంది. ఈ మేరకు పనులు వేగవంతంగా చేపట్టేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని కమిటీ హాల్‌లో ఆర్ అండ్ బి అధికారులతో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ మాదిరిగానే అసెంబ్లీ, శాసనమండలి రెండు కూడా ఒకేచోట ఉండాలని ప్రభుత్వం ఆలోచన చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. రెండు సమావేశ మందిరాలు కూడా ఒకేచోట ఉంటే శాసనసమండలి, శాసనసభ సభ్యులకు, మంత్రులకు అధికారులకు అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని,అలాగే చర్చలు సజావుగా సాగి చట్టాలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే బడ్జెట్ సమావేశాల లోపు అన్ని పనులు పూర్తి చేసుకొని ఇక్కడే బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఆర్ అండ్ బి అధికారులు పనులను వేగవంతంగా చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సూచించారు. ఈ సమావేశంలో అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 28వ తేదీ నుంచి రూ.500కే గ్యాస్ సిలిండర్?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్20:** మహాలక్ష్మీ పథకం కింద ఈనెల 28 నుంచే గ్యాస్ సిలిండర్‌ను రూ.500కు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఎన్నికల హామీని అమలు చేయాలని భావిస్తోంది. ఇందుకోసం సివిల్ సప్లై శాఖ ఉన్నతాధికారులు విధివిధానాలను రూపొందిస్తున్నారు. రాష్ట్రంలో గ్యాస్ వినియోగదారులు ఎంత మంది,ఎవరెవరికి ఈ పథకం వర్తింపజేయాలనేది నిర్ణయించనున్నారు. ఈ పథకం అమలు వల్ల రాష్ట్ర ఖజానాపై పడే భారం ఎంతనేది లెక్కలు తీస్తున్నారు. అధికార గణాంకాల ప్రకారం... తెలంగాణలో 1.20 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. నెల నెలా 60లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయి. రాష్ట్రంలోని గ్యాస్ వినయోగదారులు అందరికీ సబ్సిడీ ఇస్తే ఖజానాపై ఏటా రూ.3వేల కోట్ల భారం పడనుందని అంచనా. అయితే, రాష్ట్రంలో మహిళల పేరుతో ఉన్న కనెక్షన్లు సుమారుగా 70లక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహిళ పేరుతో ఉన్న కనెక్షన్లకే సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించే అవకాశం ఉంది. అయితే, గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించి 'నేమ్ ఛేంజ్' ఆప్షన్ ఉండటంతో మిగతా వినియోగదారులు పేరు మార్చుకునే సౌలభ్యం ఉంది. ఈ క్రమంలోనే గ్యాస్ సబ్సిడీకి సంబంధించి గైడ్ లైన్స్ రూపొందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా ఏడాడిదికి మూడు సిలిండర్లను సబ్సిడీ ధరకే అందజేస్తారని సమాచారం.

## మేం ప్రకటించిన గ్యారెంటీలు ఎగ్గొట్టడానికి కాదు..

### ఏకపక్ష నిర్ణయాలుండవు: సిఎం రేవంత్

**హైదరాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్తం** రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాలలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజలముందు పెట్టామని, ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశ్యంతోనే శ్వేతపత్రం విడుదల చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్వేతపత్రంపై జరిగిన చర్చల్లో భాగంగా పలువురు సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సిఎం సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టడం ద్వారా వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేశామన్నారు. తాము ప్రకటించిన గ్యారెంటీలను ఎగ్గొట్టడానికి కాదన్నారు. ఎవరినో కించపరడానికి, అవమానించడానికి కాదన్నారు. ఆర్‌బిఐ, కాగ్ నుంచి సమాచారం తీసుకున్నామని, శ్వేతపత్రంలో అవసరమైన చోట వాటి నివేదికలను ప్రస్తావించినట్లు తెలిపారు. తెలంగాణాను బలమైన రాష్ట్రంగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్ర నిధుల విషయంలో ఆర్‌బిఐ రోజు ఓ నివేదిక ఇస్తుందన్నారు. 2014-15లో 300 రోజులు మనకు మిగులు నిధులు ఉన్నాయన్నారు. గత పది సంవత్సరాలలో 150 రోజులు కూడా మిగులు నిధులు లేవన్నారు. కాగ్ నివేదిక రెవన్యూపరంగా, ఆర్‌బిఐ వాస్తవాలు దాచి గొప్పలు చెప్పుకోబట్టే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వచ్చిందన్నారు. జీతాల ఆలస్యం వల్ల ఉద్యోగుల సకాలంలో వారి లోన్లు, బిల్లులు కట్టలేకపోవడం వారిని ఎగవేతదారులుగా బ్యాంకులు చూస్తున్నాయన్నారు. చివరకు ప్రభుత్వ ఉద్యోగులకు కూడా బ్యాంకులు అప్పులు ఇవ్వడం లేదన్నారు. ఈ శ్వేతపత్రం రాజకీయ ప్రజయోనాల కోసం కాదన్నారు. ఈ శ్వేతపత్రం కేవలం వాస్తవ పరిస్థితులను మాత్రమే ప్రజలు ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేశామన్నారు. శ్వేతపత్రాన్ని ఎవరు వ్యక్తిగతంగా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా చేయలాన్నదే తమ లక్ష్యం అన్నారు. సచివాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. త్వరలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. తాము ఏకపక్ష నిర్ణయాలు తీసుకోమన్నారు. సభలో మొదటి డాక్యుమెంట్ పెడతామని, ఆ తరువాత చట్టం చేస్తామన్నారు. అందరిని పరిగణలోకి తీసుకుని ముందుకు వెళ్తామన్నారు. సమర్థవంతమైన పరిపాలన, వాస్తవాలను వివరించడంతో భవిష్యత్తు కార్యాచరణ కోసం అన్నారు.

**నిధుల కోసం కిషన్‌రెడ్డికి ఫోన్ చేశా...** సిద్ధాంత విభేదాలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధానిని కలిసేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి తానే ఫోన్ చేసి అడిగానని రేవంత్‌రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవన్నారు. ప్రతి నిర్ణయంపై అఃలపక్షం సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. బిఆర్‌ఎస్ వారి కుటుంబ తగాదాలను సభలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందన్నారు.

## అసెంబ్లీలో రాజగోపాల్ రెడ్డి, హరీష్ రావు మధ్య మాటల యుద్ధం

### అబద్ధాలు చెప్పడంలో మేనమామ పోలికలు వచ్చాయి

### నువ్వెంత అరచినా మంత్రి పదవి రాదన్న హరీష్ వ్యాఖ్యలకు రాజగోపాల్ కౌంటర్

### కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం

**హైదరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. అధికార కాంగ్రెస్ విపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కాంగ్రెస్ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ హరీష్ రావుకు గంట సమయం ఇచ్చినా ఇంకా తృప్తిగా లేదు, అబద్ధాలు చెప్పడంలో హరీష్ రావుకు మేనమామ కేసీఆర్ పోలికలు వచ్చాయి. నాకు మంత్రి పదవి రాదని హరీష్ రావు అన్నారు. అది మా అధిష్టానం చూసుకుంటుంది. హరీష్ రావు నువ్వు ఎంత కష్టపడ్డా నిన్ను సీఎం చేయరు, నీకు అక్కడ న్యాయం జరుగదు, నిన్ను తండ్రీ కొడుకులు వాడుకోవాల్సినంత వాడుకుంటారు అంటూ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీంతో విపక్ష బీఆర్ఎస్ సభ్యులు తీవ్ర స్థాయిలో ఆందోళన చేపట్టారు. మాజీ మంత్రి హరీష్ రావుకు మాట్లాడే అవకాశం ఇవ్వాలంటూ స్పీకర్ పోడియం లోకి దూసుకెళ్లారు. ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం వ్యక్తం చేశారు. స్పీకర్‌ను బెదిరించడం సరికాదనీ, ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా స్పందించారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన దాంట్లో తప్పేముందని ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. ఈ సమంయలో హరీష్ రావు మాట్లాడుతూ తనకు సమయం ఇవ్వాలని శాసనసభ వ్యవహారాల మంత్రి చెబితే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమయం ఇవ్వొద్దని నియంత్రిస్తున్నారనీ, ఇదెక్కడి పద్ధతి అని మండిపడ్డారు. రాజగోపాల్ రెడ్డి పేరు నేను తీయలేదు, ఆయనే నా పేరు తీసి నామీద కామెంట్లు చేశారు, మీ పార్టీ లాగా, రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి దక్కించుకోవాల్సిన ఖర్మ మాకు పట్టలేదని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో మంత్రి శ్రీధర్ బాబు మరోసారి జోక్యం చేసుకుంటూ హరీష్ రావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలనీ, ఆయన కొత్త సభ్యులకు ఆదర్శంగా ఉండాలనీ, స్పీకర్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. మంత్రి వ్యాఖ్యలకు హరీష్ రావు కౌంటర్ ఇస్తూ ఆ కామెంట్స్ తాను చేసినవి కావనీ, రూ.50 కోట్లు ఇచ్చి పిసిసి పదవి తెచ్చుకున్నారని కోమటిరెడ్డి బ్రదర్స్ చెప్పారని బదులిచ్చారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే తాను కూడా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటాననీ, హరీష్ స్పష్టం చేశారు. లేదంటే సభ నుంచి ఇద్దరినీ బహిష్కరించాలని వ్యాఖ్యానించారు. దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కలుగజేసుకుంటూ సభా నాయకుడి మీద ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదనీ, తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని సూచించారు.

## ఇస్లాం మతవ్యాప్తి, ఉగ్రవాద భావజాల వ్యాప్తి చేసే సంస్థలకు ప్రభుత్వం డబ్బులివ్వడం ఏమిటి?

### బిజెపి అధికార ప్రతినిధి రచనారెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఇస్లా మత వ్యాప్తి, ఉగ్రవాద భాజాల వ్యాప్తి చేసే సంస్థకు ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం ఏమిటని బిజెపి అధికార ప్రతినిధి రచనారెడ్డి మండిపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి మీడియా సమావేశంలో మాట్లాడారు. తబ్లిక్ జమాత్‌కు రూ.3కోట్ల విడుదల చేయడంపై మండిపడ్డారు. తుక్డేతుక్డే గ్యాంగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేయాలనుకుంటున్నారన్నారు. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు బయటపడిందన్నారు. వచ్చిరాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మత ప్రచార సంస్థ తబ్లిక్ జమాత్ నిర్వహించే సదస్సులు నిధులను కట్టబెట్టారన్నారు. డిసెంబరు 13న జిఓ నెంబరు 123 విడుదల అయిందని, ఇది దేశానికి ప్రమాదం అన్నారు. కరోనా సమయంలో ఢిల్లీలో తబ్లిగ్ జమాత్ సంస్థ వైరస్ వ్యాప్తికి కారణమైందన్నారు. ఇస్లాం పుట్టిన సౌది అరేబియాలను ఈ సంస్థను నిషేధించారన్నారు.

ఎలాంటి ఇంటలి జెన్స్ సమాచారం తెలుసుకోకుండా, అధికారులను సంప్రదించకుండా తబ్లిక్ జమాత్‌కు శాశ్వత ప్రాతిపదికన మంచినీటిపైపులు, పార్కింగ్ లాంటి సౌకర్యాల కల్పనకు వక్ఫ్‌బోర్డు నిధులు అందించడం శోచనీయం అన్నారు.

## వచ్చే ఎన్నికల్లో 80 సీట్లు గెలిచి అక్కడ కూర్చుంటాం

### రేవంత్, భట్టి అదృష్టవంతులు

### బిజెపి సభ్యుడు మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 21 , ప్రభాతవార్త :** గతంలో తమ పార్టీ నుంచి ఒక్కరు గెలిచారని, ఇప్పుడు 8 మందిమి గెలిచామని, వచ్చే ఎన్నికల్లో 80 మందిమి గెలిచి అధికార పీఠంలో కూర్చుంటామని బిజెపి సభ్యుడు మహేశ్వర‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం శాసనసభలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు -శ్వేతపత్రంపై జరిగిన లఘు చర్చలో ఆయన పాల్గొన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్ర అప్పులు రూ. 6,71,751 కోట్లకు చేరాయని విమర్శించారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ ఎస్ ప్రభుత్వం మాదిరిగా విర్రవీగకుండా సుపరిపాలన అందించాలని కోరారు. సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇద్దరు కూడా అదృష్టవంతులని ప్రశంసించారు. భట్టి సిఎం కాకపోయినా సిఎం అధికారిన నివాసంలో ఉన్నారని చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలతో పాటు 412 హామీలు ఇచ్చిందని వాటిని ఎలా అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్‌చేశారు. ఎలుకలు పడ్డాయని ఇంటిని తగులబెట్టిన చందంగా శ్వేతపత్రాలు ఉన్నాయని విమర్శించారు. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదంటే ఎవరైనా రుణాలు ఇస్తారని ప్రశ్నించారు. ఆయన ప్రసంగానికి కాంగ్రెస్ సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యంతరం చెప్పారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు. అందుకు మహేశ్వరరెడ్డి తప్పకుండా నిధులు ఇప్పిస్తామని భరసా ఇచ్చారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు లోపాల వెనుక క్రిమినల్ నెగ్లిజెన్స్

### అక్రమాలపై విచారణ చేస్తాం: శాసనసభలో ఉత్తంకుమార్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 21 , ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్టు లోపాల వెనుక క్రిమినల్ నెగ్లిజెన్స్ ఉంది..దుర్మార్గపు చర్యలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు అక్రమాలపై విచారణ జరిపిస్తామని , అందుకు బాధ్యులను శిక్షిస్తామని రాష్ట్ర సాగునీరు, పౌరసరఫరాల శాఖ మంత్రి కేప్టెన్ ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. బుధవారం శాసనసభలో బిఆర్‌ఎస్ పార్టీ విమర్శలకు మంత్రి ప్రతి స్పందించారు. కాగ్ నివేదిక ప్రకారమే రూ .90 నుంచి 95 వేలకోట్లు ఖర్చయిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం లక్ష ఎకరాలకు మాత్రమే సాగునీరందుతోందని, అదే విధంగా రూ.25 వేల కోట్లు ఖర్చయిన పాలమూరు - రంగారెడ్డి, రూ. 7,500 కోట్లు ఖర్చయిన సీతారాం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికి కూడా నిరివ్వలేని పరిస్థితి ఉందని అగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై ఎల్‌అండ్ టి కంపెనీ ప్రతినిధులతో మాట్లాడామని, ప్లాన్ ఇస్తే నిర్మాణం చేపట్టామని వారంటున్నారని, ప్లాన్ ఎవరిచ్చారంటే ఇంకెవరు ఒకాయన ఇచ్చారని అధికారులు చెప్పారని ఉత్తమ్‌కుమార్ రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. అక్టోబర్ 1 న మేడిగడ్డ బ్యారేజ్‌లోని బ్లాక్ 7 వద్ద పియర్స్ కుంగుబాటుకు గురైతే మాజీ సిఎం కేసిఆర్ స్పందించలేదని మండిపడ్డారు. ఎలా కుంగిపోయాయని అడిగితే పెద్ద శబ్దం వచ్చిందని అధికారులు చెబుతున్నారని చెప్పారు.

## రాష్ట్రంలో కొత్తగా 6 కోవిడ్ కేసులు, ఒకరు మృతి

### కేంద్ర మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న దామోదర రాజనర్సింహ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్20:** గడిచిన 24 గంటల్లో తెలంగాణలో కొత్తగా 6 కోవిడ్ పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. దీంతో ఇప్పటి వరకు మొత్తం పాజిటీవ్ కేసుల సంఖ్య 14కి చేరింది. రాష్ట్రంలో గత 24 గంటల్లో కోవిడ్‌తో ఒకరు మృతి చెందారు. ఈ మేరకు తెలంగాణ వైద్యారోగ్య శాఖ బులిటెన్ విడుదల చేసింది. కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో సన్నద్ధంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ మన్సూఖ్ మాండవీయ అధ్యక్షతనజరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

## టిడిపి, జనసేన పొత్తు చరిత్రాత్మకం

### ఉమ్మడి మేనిఫెస్టో త్వరలో ప్రకటిస్తాం, రౌడీల రాజ్యంలో నలుగుతున్న ఉత్తరాంధ్ర

### జగన్ విలాసాలకు 500 కోట్ల ఖర్చు, 'యువగళం' ముగింపు సభలో చంద్రబాబు



బుధవారం విజయనగరం జిల్లా పోలపల్లిలో యువగళం ముగింపు సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు, హాజరైన జనసందోహం

**విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి :** టిడిపి, జనసేన పొత్తు చారిత్రాత్మకమని , ప్రస్తుతం మన రాష్ట్రానికి ఎంతో అవసరమని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి లో లక్షలాది మంది జనాలతో యువగళం ముగింపు సభ జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన పొత్తు వ్యక్తి గత ప్రయోజనాల కోసంకాదని, అయిదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసమన్నారు. వైఎస్సార్ అబద్ధాలుస్థంబాలపై నిర్మితమైం దని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను జగన్ నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పుడు వైసీపీ ఆరాచక పాలనపై పోరాడుతున్న నాయకులు, ప్రజలపై కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక మహత్తర లక్ష్యంకోసం చేపట్టిన పాదయాత్రకు ఇబ్బందులు సృష్టించి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదన్నారు.యువతకు టిడిపి, జనసేన అండగా నిలుస్తాయని, వారికి ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామని చంద్రబాబు అన్నారు.

ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న విశాఖను, ఈప్రభుత్వం పాలనలో గంజాయి రాజధానిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఏపీకి మూడు రాజధాన్లు చెప్పి, అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. టిడిపి, జనసేన ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోను త్వరలోనే సిద్ధంచేస్తామని ఆయన ప్రకటించారు. అమరావతి, తిరుపతిలో జరిగే రెండు సమావేశాల్లో ఏదో ఒకదానిలో పవన్ కల్యాణ్, ఇతర టిడిపి నేతల సమక్షంలో ప్రకటిస్తామని చెప్పారు. మహాశక్తి పథకం కింద 18 ఏళ్ల నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 అందజేస్తామని ఆయన వెల్లడించారు. తల్లికి వందనం ద్వారా మహిళలకు ఏడాదికి 15వేలు, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రభుత్వ, ప్రయివేటు, స్వయంఉపాధి ద్వారా అయిదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

యువగళం నిధి కింద నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. అన్నదాత పథకం ద్వారా ప్రతిరైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు, బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఆయనప్రకటించారు.

## వడివడిగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ

### విద్యావ్యాప్తికి మరింత కృషి చేయాలి: రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

**బేగంపేట డిశంబరు 20,ప్రభాతవార్త:** విద్యా,వైద్య, సాంకేతిక రంగాల్లో హైదరాబాద్ నగరానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని,తెలంగాణా రాష్ట్రంలో విద్యా వ్యాప్తికి కృషి చేస్తున్న సంస్థలకు అభినందనలు అని భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ అన్నారు.సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో బుధవారం ఎమ్ఎన్ఆర్ విద్యాసంస్థల స్వర్ణోత్సవ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రత్యేక అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సంస్థ స్థాపకులకు,విద్యావేత్తలకు,విధ్యార్ధులకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ వేడుకలలో ఛైర్మన్ ఎమ్.ఎన్.రాజు,వైస్ ఛైర్మన్ రవివర్మ మంతెనతో పాటు వేలాది మంది విధ్యార్ధులు,విశిష్ట ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ మాట్లాడుతూ ఎమ్ఎన్ఆర్ విద్యాసంస్థలు ప్రయాణిస్తున్న మార్గం అభినందనీయమన్నారు. భవిష్యత్ అంతా యువతరానిదే నని అన్నారు. హైదరాబాద్‌లో శీతాకాల విడిదికి రావడం సంతోషంగా ఉందన్నారు.దాశరధి కృష్ణమాచార్య పలికిన నా తెలంగాణా కోటి రతనాల వీణ అన్న మాటలు తనకు గుర్తుకొస్తున్నాయని,తొలిసారి తెలంగాణాకు వచ్చినపుడు బధ్రాద్రి రామయ్య,యాదాద్రి నరసిం హస్వామి దర్శనం తనకు అమితమైన ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు.హైదరాబాద్ ఐటీ,పారిశ్రామిక హబ్ గా మారిందని,అన్నారు. విధ్యార్ధులు అందరూ సరైన లక్ష్యాన్ని ఎంచుకోవాలని,అందుకు అనుగుణంగా శ్రమించాలని,అలాంటప్పుడే వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు మార్గం సులువవుతుందన్నారు.గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు ఎమ్ఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ నారాయణ రాజు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి మంత్రి ధనసరి అనసూయ సీతక్క కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా విధ్యార్ధులు చేసిన కల్చరల్ కార్యక్రమాలను వారు ఆసక్తిగా తిలకించారు.

ఈ కార్యక్రమంలో డైరక్టర్ ఆఫ్ ఎకడమిక్స్ డా.రవిజీలకర్ర,ఫార్మా విభాగం ప్రిన్సిపాల్ డా.వి.అళగర్ స్వామి.ఎమ్ఎన్ఆర్ గ్రూప్ ఆప్ స్కూల్స్ అసిస్టెంట్ డైరక్టర్ మిస్ హ్యానా లావణ్యలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా సన్మానం చేసారు.

## అప్పులు కాదు... ఆర్థిక ప్రగతి

### కెసిఆర్ హయాంలో సృష్టించిన ఆస్తులివే

### డాక్యుమెంట్ విడుదల చేసిన బిఆర్ఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్20:** తెలంగాణ ఆర్థిక పరిస్థితి, తొమ్మిదేళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై శ్వేతపత్రం విడుదల చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి కౌంటర్‌గా ప్రభుత్వాని కంటే ముందుగానే బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో ఓ డాక్యుమెంట్‌ను రిలీజ్ చేసింది. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సాధించిన ఆర్థిక ప్రగతి,మాజీ స్పీకర్ సృష్టించిన ఆస్తుల వివరాలను అందులో పొందుపరిచింది. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారంటూ కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ ఈ డాక్యుమెంట్‌ను బుధవారం విడుదల చేసింది.

అప్పులు కాదు ఆర్థిక ప్రగతి అంటూ ఇందులో పేర్కొంది. 2014తో పోల్చితే 2023 నాటికి తెలంగాణ ఆర్థిక శక్తిగా ఎలా ఎదిగిందో గణాంకాలతో సహా బిఆర్ఎస్ ఈ డాక్యుమెంట్‌లో వివరించింది. కెసిఆర్ హయాంలో సృష్టించిన ఆస్తుల జాబితాను వెల్లడించింది. ప్రభుత్వ శ్వేతపత్రానికి ధీటుగా కౌంటర్ ఇచ్చేందుకు బిఆర్ఎస్ యత్నించింది.

# ఈ పండక్కి 'ఈగల్' అలరిస్తుంది: రవితేజ

మాస్ మహారాజా రవితేజ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్.. ప్రమోషన్స్ జోరుగా సాగు తున్నాయి.. టీజర్,ఫస్ట్ సింగిల్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఈరెండూ రవితేజను మునుపెన్నడూ లేని మాస్, యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో చూపించాయి.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. టాలీవుడ్ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించింది.. ఈసినిమా ట్రైలర్‌ను బుధవారం లాంచ్ చేశారు.. పోలీసులు, గ్యాంగ్‌స్టర్లు, నక్సలైట్లకు కూడ మోస్ట్ వాంటెడ్ అయిన వ్యక్తిగ గురించితెలుసుకోవాలనే ఆసక్తితో ఉన్న అనుపమ పరమేశ్వరన్, నవదీప్‌తో సీరియస్‌గా మాట్లాడతున్న సన్నివేశంతో ట్రైలర్



ప్రారంభమైంది.. రవితేజ రెండు విభిన్న గెటప్‌ల్లో వైవిధ్యం చూపించారు.. రవితేజ మాట్లాడుతూ, ఈగల్‌కు అద్భుతమైన సౌండ్ దావ్‌జాంద్ ఇచ్చాడని, కచ్చితంగా ప్రేక్షకులు కొత్త అనుభూతిని ఫీలవుతారని తెలిపారు. కార్తీక్ రూపంలో మరో మంచి దర్శకుడు రాబోతున్నాడని అనాననరు. సినిమా చాలా బాగుందని, తనకి మంచిపేరు వస్తుందన్నారు... హీరోయిన్లు కావ్య, అనుపమ చక్కగా నటించారన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నాహోం ప్రొడక్షన్ లాంటిదన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ గారితో మరోక చిత్రం స్టార్ట్ చేయబోతున్నామని తెలిపారు.. దీంతో కలిసి హ్యాట్రిక్ అయిపోవాలని కోరుకుంటున్నానని అన్నారు. నవదీప్, అవసరాల చక్కగా నటించారని అన్నారు. అజయ్‌ఘోష్ గారి పాత్రలో ఇందులో మరో హైలెట్ అన్నారు. తాను తెగ ఎంజాయ్ చేశానన్నారు.. థియేటర్లలో కలుద్దామని, జనవరి 13న కుమ్మద్దాం అని అన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ మాట్లాడుతూ, గత ఏడాది రవితేజతో ధమాకా అనే బ్లాక్‌బస్టర్ తీశామన్నారు. ఈగల్‌లో మీకు కావాల్సిన యాక్షన్, ఎమోషన్, విజువల్స్ అన్నీ ఉంటాయన్నారు. జనవరి 13న అందరూ థియేటర్లలో చూడాలని కోరుతున్నామన్నారు.. కార్యక్రమంలో అనుపమ పరమేశ్వర్, దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని, కావ్యా థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల తదితరులు మాట్లాడారు. ఈగల్ మూవీ వచ్చేఏడాది జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.

# ఉడిపిలో 'తండేల్' రెగ్యులర్ షూటింగ్

యువసామ్రాట్ నాగచైతన్య, సక్సెస్‌ఫుల్ దర్శకుడు చందూ మొండేటి, ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న హైబడ్జెట్ చిత్రం తండేల్... కొద్ది రోజుల క్రితం గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది.. బుధవారం ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ఉడిపిలో ప్రారంభమైంది.. యాక్టర్స్ అందరూ పాల్గొంటున్న ఈ కీలకషెడ్యూల్‌లో చిత్ర యూనిట్ టాకీ, యాక్షన్ పార్ట్‌ను చిత్రీకరిస్తోంది.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ కర్ణాటకలోని మల్పే



పోర్ట్ (ఉడిపి)లో జరుగుతోంది.. నాగచైతన్యతోపాటు ఫైటర్స్‌పై యాక్షన్ సీక్వెన్స్ తీస్తున్నారు.. నాగచైతన్య ఈచిత్రంలో మత్స్యకారునిగా నటిస్తున్నారు. కండలు తిరిగిన దేహం కోసం కొన్ని నెలలుగా చాలా హార్డ్‌వర్క్‌చేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో రగ్గడ్ లుక్‌లో కన్పించారు. యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈచిత్రంలో నాగచైతన్య సరసన సాయిపల్లవి నటిస్తోంది.. తండేల్ పూర్తిగా భిన్నమైన నేపథ్యంలో సాగే ప్రేమకథ... అత్యున్నత సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేస్తున్నారు... కథలో సంగీతానికి మంచి స్కోప్ ఉంది. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ప్రేమకథను అందంగా తీర్చిదిద్దుతున్నారు.

# స్టార్ డైరెక్టర్లచే 'సర్కారు నౌకరి' ట్రైలర్ రిలీజ్

ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయంఅవుతున్న సినిమా సర్కారు నౌకరి. ఈచిత్రంలో భావన హీరోయిన్‌గా నటిస్తోంది. సర్కారు నౌకరి చిత్రాన్ని ఆర్కే టెలీషో బ్యానర్‌పై దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మిస్తున్నారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తునాననరు.. సర్కారు నౌకరి సినిమా న్యూఇయర్ సందర్భంగా వచ్చే జనవరి 1న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లో జరిగింది. దర్శకుడు వివిన్ ఆదిత్య, రైటర్ బివిఎస్ఎన్‌రవి, సినిమా టీం పాల్గొన్నారు. రాఘవేంద్రరావు మాట్లాడుతూ, తాను దర్శకుడిగా ఏడాదికి ఏడెనిమిది సినిమాలు చేసిన సందర్భాలున్నాయని తెలిపారు. ఇపుడు ట్రెండ్ మారిందన్నారు. శేఖర్ కమ్ముల, అనిల్ రావిపూడి లాంటి దర్శకుడు



రెండేళ్లు,మూడేళ్లకు సినిమాలు చేస్తున్నారన్నారు.. అయినా వారి సినిమాల కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తూనే ఉన్నా రన్నారు అంటే శేఖర్ , అనిల్ ప్రేక్షకుల్ని ఎంతగా తమ దర్శకత్వ ప్రతిభతో ఆకట్టుకుం టున్నారో అర్ధంచేసుకోవచ్చన్నారు.. ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్న ఆకాష్ కూడ హీరోలా అలాంటి మంచి పేరుతెచ్చుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈసినిమా అతని పెర్ఫామెన్స్ చూసిన తర్వాత మరో హీరో ఈ కథకు న్యాయం చేయలేడు అన్పించిందన్నారు.అలాగే హీరోయిన్ భావన నట మీద ఆసక్తిగల అమ్మాయి అన్నారు. ఆమె నటనచూస్తే మహానటి సావిత్రిలా పేరు తెచ్చు కుంటుది ..అన్పించిందన్నారు.. పంచతంత్ర కథలు చూశాక శేఖర్‌ను పిలిచి చెక్ ఇచ్చానని, ఆయన షాక్ అయ్యాడన్నారు.. సర్కారు నౌకరి కు మంచిటీం దొరికిందన్నారు.. మ్యూజిక్ సందీప్ బింబిసార సినిమాకు కీరవాణి వద్ద పనిచేశాడన్నారు.. ఈసినిమాకు మంచి సంగీతం అందించాడని అన్నారు. సర్కారు నౌకరి అందరినీ నచ్చేలా ఉంటుందన్నారు.. దర్శకుడిగా నా జీవితంలో పెద్ద తృప్తి ఏంటంటే అన్నమయ్య లాంటి భక్తిరస కథలు సహాల అన్నిరకాల సినిమాలు చేయాగలిగానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు అనిల్‌రావిపూడి, శేఖర్ మ్ముల, తనికెళ్ల భరణి, డైరెక్టర్, రైటర్ బివిఎస్ఎన్ రవి, దర్శకుడు వివిన్ ఆదిత్య, లిరిక్ రైటర్ సిరాశ్రీ, సింగర్ సునీత, చిత్ర దర్శకుడు గంగనమోని శేఖర్, సంగీత దర్శకుడు సందీప్ పీసపాటి,హీరో ఆకాష్, హీరోయిన్ భావన తదితరులు మాట్లాడారు.




# అడివి శేష్, శ్రుతిహాసన్ మూవీకి 'డకాయిట్' టైటిల్

అందరినీ ఆకట్టుకుంటున్న విజువల్ అసెట్స్‌తో ప్రేక్షకుల్లో చాలా క్యూరియాసిటీ పెంచిన అడివిశేష్, శ్రుతిహాసన్ మెగా పాన్‌ఇండియా యాక్షన్‌డ్రామా మేకర్స్..ఈచిత్రం టైటిల్‌ను రివీల్‌చేశారు.. ఈ చిత్రానికి డకాయిట్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పెట్టారు.. అడివిశేష్, శ్రుతిహాసన్ గన్స్‌తోకన్పిస్తున్న అనౌన్స్‌మెంట్ పోస్టర్, సెన్సేషనల్ టీజర్‌ను షేర్‌చేశారు. ఇందులోహై ఆక్టేన్ ఫేస్ ఆఫ్‌లో తలపడుతున్నట్టు కన్పించారు. ఇది డకాయిట్ ఇంటెన్స్ వరల్డ్‌ను ప్రేక్షకులను పరిచయం చేస్తుంది.. ఈమెగాప్రాజెక్టును అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు.. సునీల్ నారంగ్ సహనిర్మాత.. ఈచిత్రాన్ని హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో





చిత్రీకరిస్తున్నారు. అడివిశేష్, శ్రుతిహాసన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న డకాయిట్ ఇద్దరు మాజీ ప్రేమికుల నేపథనయంలో సాగే గ్రెస్పింగ్ స్టోరీగా రూపొందుతోంది.. వారు తమ జీవితాలను మార్చటానికి వరుస దొంగతనాలు చేయటానికి ఏకం కావాలి.. దర్శకుడిగా పానెల్ డియోకు ఇది తొలి చిత్ర.. అడివిశేష్ మాట్లాడూత, ప్రేక్షకులకు ఈచిత్రం గొప్ప అనుభూతిని పంచుతుంది.. ప్రేక్షకులు బిగ్‌స్క్రీన్‌పై ఎన్నడూ చూడని సరికొత్త ప్రపంచాన్ని పానీల్ డియో అద్భుతమైన విజన్‌తో రూపొందిస్తున్నారని ప్రశంసించారు.. అడివిశేష్, షానీల్ డియో ఈచిత్రానికి కథ,స్క్రీన్‌ప్లే అందించారు. షానీల్‌డియోకు గొప్ప విజన్ ఉందని, అందరినీ ఆకట్టుకునే చాలా స్టైలిష్ ఎంటర్‌టైనర్ ఇది అన్నారు.. ఇంటెన్స్ క్యారెక్టర్స్‌లో భారతదేశంలోని అరుదైన ప్రాంతాలు, గ్రామాలు, పట్టణాల నేపథ్యంలో సరికొత్తగా అనుభూతిని పంచబోతోందన్నారు.. డకాయిట్ ప్రేక్షకుల మనసుల్ని గెలుచు కుంటుందని నమ్ముతున్నానని అన్నారు. 2022లో ప్రశంసలు పొందిన మేజర్ తర్వాత అడివి శేష్‌కు వరుసగా రెండో హిందీ చిత్రమిది. డకాయిట్‌ని అరుదైన కథ అని చెప్పిన శ్రుతిహాసన్ ఈచిత్రంలో భాగమైనందుకు చాలా సంతోషిస్తున్నానని అన్నారు.. అడివి శేష్ క్షణం , గూఢచారితో సహా పలు తెలుగు బ్లాక్‌బస్టర్లకు ఫొటోగ్రఫీ అందించిన తర్వాత డకాయిట్ దర్శకుడిగా అరంగేట్రం చేయటానికి సరైన చిత్రంగా భావిస్తున్నట్టు షానీల్ డియో తెలిపారు.. డకాయిట్ ఇంటెన్స్ ఎమోషన్‌తో కూడిన యాఓన్ డ్రామా... మా టీజర్ ప్రేక్షకుల కోసంమేం సిద్ధం చేసిన పెద్ద ప్రపం చం తాలూకు చిన్న ప్రివ్యూ మాత్రమే అని, అడివి శేష్, శ్రుతిహాసన్‌గారు లాంటి అత్యుత్తమ నటులతో పనిచేయటం గౌరవంగా భావిస్తున్నానని ఈ కొలాబరేషన్ అద్భుతంగా ఉంటుందన్నారు. డకాయిట్ త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది.

# ఆసక్తికరంగా 'ఇవిఓఎల్' ట్రైలర్

ఆసక్తికరమైన కథకథనాలతో రూపొందించిన చిత్రం 'ఇవిఓఎల్'.. ఈచిత్రానికి నిర్మా త, దర్శకుడు రామ్ యోగి వెలగపూడి ఈసందర్భంగా మాట్లాడారు. సూర్య శ్రీనివాస్, శివ బొడ్డురాజు, జెనిఫర్ ఇమ్మాన్యుయేల్ హీరోయిన్లుగా నటించిన సినిమా 'ఇవిఓఎల్ (ఎల్ఓవిఇ)ని రివర్స్‌లో చూస్తే..లవ్. ఈ మూవీ ఒక రివర్స్ లవ్ స్టోరీగా ఉంటుందన్నారు.. ఈకాలంలో జరుగుతున్న నిజసంఘటనలు జీవితాల ఆధారంగా తెరకెక్కించినట్టు తెలిపారు. ఇద్దరు స్నేహితుల మధ్య జరిగే రహస్య ఒప్పందం ఆధారంగా తెరకెక్కిన చిత్రమన్నారు.. ఈకాలంలో జరుగుతున్న యదార్థ సంఘటనల ఆధారంగా బోల్డ్‌సీన్స్‌తో రియలిస్టిక్ సినిమాగా తెరకెక్కించామన్నారు.. కథ, ఈసినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు.. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగా ఉంది... సినిమాపై ఆసక్తి పెంచుతోంది. సూర్య శ్రీనివాస్, శివ బొడ్డురాజు, జెనిపర్ ఇమ్మాన్యుయేల్ తదితరులు ప్రధాన తారాగణంగా నటించారు.



**పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ టైటిల్‌పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ సలార్ పార్ట్1 సీజ్‌ఫైర్... హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రముక దర్శకుడు ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించారు.. ఈసినిమా డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది... సలార్ సీజ్‌ఫైర్ మూవీ జర్నీ గురించి హోంబలే ఫిల్మ్స్ అధినేత విజయ్ కిరగందూర్ ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు.**

**సలార్ జర్నీ ఎలా ప్రారంభమైంది?**

మేం సలార్ సినిమాను 2021లో ముహూర్తం పెట్టి స్టార్ట్ చేశాం... కానీ తర్వాత కోవిడ్ వచ్చింది.. రెండు వేరియంట్‌న కారణంగా సినిమా షూటింగ్ స్టార్ట్ అవ టానికి



## సినీ ఇండస్ట్రీని నెక్స్ట్‌రేంజ్‌కు తీసుకెళ్లాలనేదే నా ఆలోచన.

సమయం తీసుకున్నాం.. 2022లో పూర్తిస్థాయి షూటింగ్ ప్రారంభమైంది... ఈ ఏడాది జనవరిలో షూటింగ్ ను స్టార్ట్‌చేశాం.. తర్వాత పోస్ట్‌ప్రొడక్షన్ పనులు స్టార్ట్ చేశాం.... ఐదు భాషల్లో సినిమాను విడుదలచే యాలను కున్నాం.. కాబట్టే చాలా జాగ్రత్తలు తీసు కున్నాం.. అందులో డబ్బింగ్ , సీజి వర్క్ ఇలా అన్నింటికీ సమయం పట్టింది.. అందువల్లే సినిమాను డిసెంబర్‌లో రిలీజ్ చేస్తున్నాం.. ఈ జర్నీనంతా ఓసారి చూసుకుంటే చాలా ఎగ్జయిటింగ్‌గా అన్పిస్తుంది.. సూపర్ ఎక్స్‌పీరియన్స్ ..మా హోంబలే ఫిల్మ్స్ తొలిసారి తెలుగు హీరో ప్రభాస్‌గారితో చేశాం... మిగిలిన టీం అంతా పాతదే.. ప్రశాంత్ నీల్, రవి బస్రూర్, ఆర్ట్‌డైరెక్టర్ వీళ్లంతో హోంబలేతో అనుబంధం ఉన్నవాళ్లే.. అయితే సినిమాపై ఉన్న అంచనాలతో మేకింగ్‌ను ఛాలెంజింగ్‌గా తీసుకుని తెరకెక్కించాం.. ప్రభాస్‌గారు చాలా మంచి వ్యక్తి.. అందువల్లే ఈ జర్నీ మాకొక మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్‌నిచ్చింది.. సినిమా 90శాతం షూటింగ్‌ను తెలంగాణ, ఎపిలో చిత్రీకరించాం.

**సలార్ మేకింగ్ పరంగా మీకు ఎదురైన ఛాలెంజెస్ ఏంటి?**

మేకింగ్ పరంగా ఛాలెంజెస్ అంటే పెద్దగా లేదనే చెప్పాలి.. అయితే కెజిఎఫ్ వంటి భారీ హిట్ మూవీ తర్వాత మా బ్యానర్‌లో ప్రభాస్‌నటిస్తుండటం, ప్రశాంత్ నీల్ ఆసినిమాను డైరెక్టు చేస్తుండటంతో సినిమాపై అంచనాలు పీక్స్‌లో వచ్చాయి.. సలార్ కోసం ఓ కొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేశాం.. దాని కోసం మేకింగ్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు.. మేకింగ్‌లో ఇలాంటి సవాళ్లు తప్ప.మరేం ఎదురు కాలేదు.

**నిర్మాతగా పదేళ్లు పూర్తయ్యాయి.. మీ జర్నీ గురించి ఏంచెబుతారు?**

నేను నిర్మాతగా చేసిన తొలి సినిమా నిన్నిందలే.. సెకండ్ మూవీ మాస్టర్ పీస్... తర్వాత రాజకుమారి ఇవన్నీ.. మంచి విజయాలను సాధించాయి.. రాజకుమారి అయితే సూపర్‌డూపర్‌హిట్ అయ్యింది. నాలుగో సినిమా కేజీఎఫ్.. తర్వాత యువరత్న, కేజీఎఫ్2 , కాంతార సినిమాలను రూపొందించాను.. ఇపుడు సలార్‌తో మీముందుకు రాబోతున్నాను.. ఒక్కోమూవీ ఒక్కో అనుభవాన్ని నేర్పించింది.. ప్రతి విషయం నాకు మంచిగానే అన్పిస్తుంది.. తొలిరోజునేనుఇక్కడ జర్నీ స్టార్ట్‌చేసినపుడు నిర్మాతగా నాకున్న నాలెడ్జ్‌ని ఇపుడు నాకున్న నాలెడ్జ్‌కి చాలా తేడా ఉంది.. నెట్‌వర్క్ పెరిగింది..

**ప్రశాంత్‌నీల్‌తో మీకున్న అనుబంధం గురించి చెప్పండి?**

ప్రశాంత్‌నీల్ నాకొక డైరెక్టర్‌గా పరిచయం అయ్యారు. తర్వాత ఫ్రెండ్. తర్వాత క్లోజ్‌ఫ్రెండ్ అయ్యాడు.. ఇపుడు ఫ్యామిలీ మెంబర్ అయిపోయాడు. సినిమా విషయానికొస్తే తనకున్న క్రియేటివిటీకి నేనొ క ఫ్లాట్‌ఫామ్ మాత్రమే. తన క్రియేటివిటికి ఏం కావాలనే విషయాలను సమకూర్చటం అనేది నిర్మాతగా నా బాధ్యత..దాన్ని నేను పూర్తిచేస్తున్నాను.. అలాగేప్రొడఓన్ మార్కెటింగ్‌లో తన ఇన్వాల్వ్‌కారు.. ఇలా ఇద్దరి మధ్య మంచి అనుబంధం , అవగాహనతో ముందుకెళ్తున్నాం.. ఒకవైపు మా ప్రయాణం డైరెక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా ఉంటుంది. మరోవైపు ఇద్దరం మంచి స్నేహితులం..

**కన్నడ రంగంలో ప్రారంభమైన మీ ప్రయాణం ఇపుడు పాన్‌ఇండియా రేంజ్‌కు చేరుకుంది.. ?**

నిర్మాతగా నా ఆలోచనా విధానంలో మార్పులేదు.. ఇండియన్ సినీ ఇండస్ట్రీ రేంజ్‌ను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లాలనేదే నా ఆలోచన. మన సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు అన్నీవేర్వేరుగా ఉంటాయి.. అయితే అన్నీ కలిస్తేనే ఇండియన్ సినీ ఇండస్ట్రీ అవుతుంది. దాన్ని గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్లాలనేదే నా అభిప్రాయం.. అంతే తప్ప ఇది తెలుగు, ఇది కన్నడ సినిమా అని ఆలోచించటం లేదు.

**హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌లో వస్తున్న సినిమాలు రెండు భాగాలుగా చేయటానికి కారణం?**

నిజానికి కేజీఎఫ్1ను స్టార్ట్ చేసినపుడు రెండో భాగం తీయాలని అనుకోలేదు.. షూటింగ్ స్టార్ట్ అయిన తర్వాత అందులోని కంటెంట్‌ను గమనించిన డైరెక్టర్‌గారు టీం అంతటినీ పిలిపించి కూర్చొని మాట్లాడారు.. ఈసినిమాను చేస్తే కుదించి చెప్పాలి లేదా.. రెండుభాగాలుగా తీయాలని అనాననరు. అలా కేజీఎఫ్ 2ను స్టార్ట్‌చేశాం... అయితే కాంతార విషయంలో అలా కాదు.. మా దగ్గర రెండు మూడు కథలున్నాయి... అయితే కర్ణాటనలో ఎక్కడో మార్మూల ఉండే ఓ ప్రాంతానికి చెందిన ప్రజల సాంప్రదాయాన్ని నమ్మకాన్ని ఇతరులు ఎలా తీసుకుంటారు? అని అయితే కొత్త ప్రయత్నం కదా చేద్దామని కాంతారా చేశాం..

**సలార్‌పై అంచనాలు చూస్తుంటే ఏమనిపిస్తోంది?**

ప్రభాస్ ఓ సూపర్‌స్టార్..పాన్ ఇండియా రేంజ్‌లో ప్రశాంత్‌నీల్ పెద్ద డైరెక్టర్.. ఆయనొక ఇమేజ్ క్రియేట్ అయ్యింది... వీర్దిదరి కాంబినేషన్‌తో సినిమా అంటే ఎలా ఉంటుందోదని ఫ్యాన్స్ , ప్రేక్షకులతో పాటు ఇండస్ట్రీ వర్గాలు సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.. కేజీఎఫ్ తర్వాత ప్రశాంత్ నీల్ ఎలాంటి కథను చూపించబోతున్నాడో , ప్రభాస్‌ను ఎలా చూపించబోతున్నారో అని అందరూ ఎగ్జయిటెడ్‌గా చూస్తున్నారు.. అందరి అంచనాలను రీచ్ అయ్యేలా సినిమా ఉంటుందఇ.

**సలార్ మూవీ నుంచి గ్రాండ్ ఈవెంట్ ఎందుకు చేయలేదు?**

టైట్ టైమ్ షెడ్యూల్‌లో ఉన్నాం.. ఓ వైపు ప్రభాస్‌గారు, మరోవైపు ప్రశాంత్‌నీల్ ఇద్దరూ బిజీగా ఉన్నారు సినిమా రిలీజ్ తర్వాత గ్రాండ్ సక్సెస్ ఈవెంట్‌ను నిర్వహిస్తాం.

# వినోద్ ఫిల్మ్ అకాడమీ వార్షికోత్సవం

వినోద్ ఫిల్మ్ అకాడమీ దినదిన ప్రవర్ధమానమై మరింతగా, ఎదగాలని ప్రముఖ పారిశ్రామికవత్తే సినీనిర్మాత కృష్ణాజిల్లా లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ అన్నారు. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో జరుఇన వినోద్ ఫిల్మ్ అకాడమీ తృతీయ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనాననరు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు శివనాగేశ్వరరావు మాట్లాడుతూ, అకాడమీతో తన అనుబంధాన్ని వివరించారు.. ఒడిదుడుకులు, ఎదుర్కొన్నపుడే విజయం వరిస్తుందన్నారు.. ప్రముఖ నటుడు, దర్శకుడు శ్రీదేవి ప్రసాద్ నటుడు ప్రదీప్ మాట్లా డుతూ, నటనలో ఉండే టెక్నిక్‌ను పట్టుకోవాలన్నారు.. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ దర్శకుడు ఏ.మోహన్‌గాంధీ విద్యార్థులను ఆశీర్వదించారు.. దొరసాని చిత్ర దర్శకుడు కెవిఆర్ మహేంద్రమాట్లాడుతూ, తాను ఎల్లప్పుడూ కొత్త నటులు అవకాశం ఇస్తూ ఉంటానని అన్నారు.. మాటల రచయిత



లక్ష్మీభూపాల్ మాట్లాడుతూ, సినీపరిశ్రమలో కోటి మంది మాత్రమే ఉంటారని అందులో తాము ఉండటం ఎంతో అదృష్టమన్నారు. అకాడమీ వ్యవస్థాపకుడు వినోద్ మాట్లాడుతూ, తమ సంస్థఅందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ టెక్నాలజీ నిపుణుడు నల్లమోతు శ్రీధర్,జబర్దస్త్ అప్పారావు, యూట్యూబ్ ఫాదర్‌సతీష్, టిఎంటి డిఎయు అధ్యక్షుడు రాజశేఖర్, బబ్లు, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# శక్తిమంతమైన మహిళామణులు

ఏడుగురు పిల్లల తల్లి.. నాలుగు పదుల వరకూ రాజకీయాల గురించి పట్టించుకోని ఉర్సులా ఫోర్బ్స్.. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో నెం.1 స్థానంలో నిలిచారు. ఆమె మాత్రమేనా? నష్టాల్లో ఉన్న సెయిల్ సంస్థని ముందుకు నడిపించిన సోమా మండల్.. దేశాన్ని ఆర్థిక ప్రగతివైపు నడిపి స్తున్న నిర్మలా సీతారామన్.. సేవాపథంలోనూ ముందడుగు వేస్తున్న రోషిణి నాడార్ వంటివారూ ఈ జాబితాలో ఉన్నారు.

**అయిదోసారి చోటు...** సంపన్న కుటుంబంలో పుట్టకపోయినా తలచుకుంటే ఉన్నత స్థానానికి



చేరొచ్చు అనడానికి నిర్మలా సీతారామన్ చక్కని ఉదాహరణ. తమిళనాడుకు చెందిన మధ్య తరగతి కుటుంబం ఈవిడది. ఆర్థికశాస్త్రంపై ఆసక్తితో ఎకనామిక్స్‌లో ఎంఫిల్ చేశారు. ఢిల్లీలో చదువుతున్నప్పుడే సహాధ్యాయి పరకాల ప్రభాకర్‌ని పెళ్లాడి తెలుగింటి కోడలయ్యారు. లండన్‌లో ఓ డెకార్ సంస్థలో సేల్స్‌పర్సన్‌గా కెరియర్ ప్రారంభించిన ఆవిడ తర్వాత బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బిబిసి వరల్డ్ సర్వీస్‌ల్లో కీలక పదవులు నిర్వర్తించారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చాక భారతీయ జనతాపార్టీ జాతీయ ప్రతినిధిగా, ఎంపిగా సేవలందించారు. 2017లో రక్షణశాఖమంత్రి అయ్యి ఆ హోదాను అందుకున్న రెండో మహిళగా నిలిచారు. 2019 నుంచి కేంద్ర ఆర్థికశాఖతోపాటు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. తొలి పూర్తికాల మహిళా ఆర్థికశాఖ మంత్రి కూడా. ప్రపంచంలోనే శక్తిమంతమైన మహిళ అనిపించుకోవడం అంత సులువేం కాదు. అలాంటిది భారతీయ రాజకీయాలతోపాటు ఎకనామిక్ పాలసీల రూపకల్పన, జిడిపి తదితర అంశాల్లో తనదైన ముద్ర వేసి, శక్తివంతమైన మహిళగా ఎదిగారు. వరుసగా అయిదుసార్లు ఫోర్బ్స్ జాబితాకెక్కారు. ఈ ఏడాది ఫార్చ్యూన్ విడుదల చేసిన దేశంలోనే శక్తిమంతమైన మహిళల జాబితాలోనూ చోటు సాధించారు నిర్మల.

**మనసున్న మారాణి...** తండ్రి శివ్ నాడార్ పేరున్న వ్యాపారవేత్త. అయినా రోషిణి మాత్రం ఆర్భాటాలకు తావిచ్చేవారు కాదు. నార్త్‌వెస్ట్రన్ యూనివర్సిటీ నుంచి కమ్యూనికేషన్‌లో డిగ్రీ చేసిన ఆవిడ అమెరికాలో కొన్నాళ్లు వార్తా సంస్థల్లో పనిచేశారు. తర్వాత నాన్న ప్రారంభించిన హెచ్‌సిఎల్‌టెక్‌లో అడుగుపెట్టి, వివిధ హోదాల్లో పనిచేశారు. 2020లో ఛైర్‌పర్సన్ బాధ్యతలు చేపట్టిన రోషిణి అందరి అనుమానాలను పటాపంచలు చేస్తూ సంస్థను విజయవంతంగా నడిపిస్తున్నారు. దేశంలో పబ్లిక్ లిస్టెడ్ ఐటి సంస్థను నడిపిస్తున్న తొలి మహిళ. ఈ ఏడాది దేశంలో ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళల జాబితాలో చోటు



దక్కించుకున్న అతి పిన్న వయస్కురాలు. మూగజీవుల కోసం ట్రస్ట్ నిర్వహిస్తోన్న రోషిణి.. శివ్‌నాడార్ ఫౌండేషన్‌కి ట్రస్టీ కూడా. దేశంలో ఫోర్బ్స్ అత్యంత సంపన్న, శక్తిమంతమైన మహిళల జాబితాల్లోనూ చోటు దక్కించుకున్నారు.

**'తొలి' సంతకాలెన్నో! ...** అమ్మాయిలను చదివించడమే గొప్పనుకునే రోజుల్లో.. అరుదైన రంగంలోకి అడుగుపెట్టారు సోమ మండల్. ఓ



మహిళ.. నాయకురాలన్న ఊహే కష్టమైన వేళ ఆ స్థానాన్ని అధిరోహించారు. అంతేనా.. అంచెలంచెలుగా ఎదుగుతూ సెయిల్ తొలి మహిళా ఛైర్‌పర్సన్ అయ్యారు. ఈవిడది భువనేశ్వర్. సోమ ఇంజినీరింగ్‌లో చేరతానన్నప్పుడు నాన్న రూపంలోనే అవరోధం ఎదురైంది. అయినా పట్టుబట్టి ఎన్ఐటి రవుర్కెలా నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. టీచర్ కమ్మంటే కార్పొరేట్ ఉద్యోగి అవుతానన్నారు. ఎవరో ఒకరు అడుగు వేయకపోతే మార్గం ఏర్పడదని నమ్మిన ఈవిడ. 1984లో అల్యూమినియం తయారీ సంస్థ నాల్కోలో ట్రైనీగా చేరారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2014లో మొదటి మహిళా డైరెక్టర్ అయ్యారు. 2017లో సెయిల్‌లో అడుగుపెట్టి తొలి మహిళా డైరెక్టర్ అయ్యారు. కొత్త మార్కెటింగ్ వ్యూహాలతో డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను పెంచి అమ్మకాలు పెరిగేలా చేశారు. నెక్స్, సెయిల్ సెక్యూర్ వంటి కొత్త బ్రాండ్‌లు ప్రారంభించి లాభాల్లో నడిపించి, ఛైర్‌పర్సన్ అయ్యారు. సెయిల్ చరిత్రలో తొలి మహిళా ఛైర్‌పర్సన్‌గా చరిత్ర సృష్టించడమే కాదు. వ్యాపారాన్ని రూ. 1.03లక్షల కోట్లకు చేర్చారు. నష్టాల దిశగా సాగుతున్న సంస్థను లాభాలబాట పట్టించారు.

**నంబర్ 1 స్థానంలో....** నాలుగుపదుల వయసు వరకూ కుటుంబం, వృత్తిపరమైన బాధ్యతలకే పరిమితమైన ఉర్సులా ఓన్‌డెర్‌లెయాన్.. 65 ఏళ్లు వచ్చేసరికి ప్రపంచ రాజకీయాల్లో అత్యంత శక్తిమతమైన మహిళగా ఎదిగారు. ఉర్సులా తండ్రి ఎర్నస్ట్ జర్మన్ రాజకీయాల్లో కీలకంగా ఉన్నా.. తల్లి హైడీ ప్రోత్సాహంతో చదువు పైనే దృష్టిపెట్టారీమె. రోజ్ అనే మారు పేరుతో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత మహిళల ఆరోగ్యంపై దృష్టిపెట్టి.. వైద్య విద్య పూర్తిచేశారు. అదే వృత్తిలో ఉన్న హెయికోని వివాహమాడి.. కొన్నాళ్లు అమెరికాలో ఉన్నారు. వీళ్లకి ఏడుగురు సంతానం. వాళ్లని పెంచడంలో క్షణం తీరిక ఉండేది కాదామెకు. కుటుంబ బాధ్యతలు చూసుకుంటూనే.. మెడిసిన్‌లో డాక్టరేట్ చేశారు. ఆ తర్వాత తండ్రి ప్రభావంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఏంజెలా మెర్కెల్స్ క్యాబినెట్‌లో కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసి కన్జర్వేటివ్ ఫెమినిజమ్ పేరుతో స్త్రీలకు మేలు చేసే అనేక చట్టాల్ని తీసుకొచ్చారు. పిల్లల పెంపకం బాధ్యత తల్లిది మాత్రమే కాదు తండ్రిది కూడా అంటూ పితృత్వ సెలవుల్ని అందించారు. ఆ తర్వాత ఆరేళ్లు జర్మనీ రక్షణశాఖా మంత్రిగా పనిచేశారు. 2019



నుంచి యూరోపియన్ కమిషన్‌కి అధ్యక్షురాలిగా ఉన్నారు. ఈ పదవి చేపట్టిన తొలి మహిళ ఉర్సులా. ఉక్రెయిన్‌కి మద్దతు ఇచ్చే విషయంలో.. కొవిడ్‌ని సమయంలో, పర్యావరణ రక్షణ ఒప్పందాల విషయంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించారు. కాబట్టే ఆమె శక్తివంతమైన మహిళగా ముందు వరుసలో నిలబడ్డారు. ❑

# 5వ పాశురం

మాయవై మన్ను వడమదురై మైన్దనై
త్తూయ పెరునీర్ యమునై త్తుఱైవన్నై
ఆయర్ కులత్తినిల్ తోన్ఱుమ్ మణివిళక్కై
తాయై క్కుడల్ విళక్కమ్ శెయ్ద
దామోదరనై,
తూయోమాయ్ వన్దునామ్ తూమలర్
తూవిత్తొళుదు
వాయినాల్ పాడి మనత్తినాల్ శిన్దిక్క

## తిరుప్పావై

పోయ పిళ్ళైయుమ్ పుకుదరువా నిన్ఱనవుమ్
తీయినిల్ తూశాగుమ్ శెప్పేలో రెమ్బావాయ్॥

5వపాట

గొల్ల గోవులు వచ్చు, ఆ లింగనమునిచ్చు
యమునపై విహరించు,
వేణుమాధవుని
దాసులపై దయజూపు దామోదరుని
మాత కొంగున మణిదీపమైనవాని
మధుర నగరికి రాజై వెలుగు వాని
మంచి మనసుతో వచ్చి, మంచి పుష్పాలు తెచ్చి
తనువు వాక్కును కలిపి మదిలోన హరిని నిలిపి
పరమ పురుషుని పదములు పాడుచుండ
పూర్వజన్మల మన పాప పట్టికంత
నిప్పు ముట్టిన పత్తివలె గప్పునారు. -



**భావం:** మధుర ప్రజలు భగవంతుని సదా సేవించువారు. మంచి స్వచ్ఛమైన నీటితో నిండుగ ప్రవహిస్తున్న యమునా నది ఒడ్డున ఉండువాడు, ఆశ్చర్యము గొలుపువాడు, యశోదాదేవి ఒడిలో పెరిగిన, మణిదీపము వంటివాడైన దామోదరుడు, పరిశుభ్రంగా తయారై పుష్పములు అర్పించుదాం. సేవించుదాం. నోరారపాడుదాం, మనసారా ధ్యానం చేద్దాం. అగ్నిచే కాల్చబడిన దూదివలె గతజన్మలో చేసిన పాపములు వచ్చే జన్మలో చేయు పాపములు నశిస్తాయి. అందుకే ఆ దైవమును కీర్తించుదాం.

**ఫలం:** పాప ప్రక్షాళన కొరకు ❑

# వ్యాయామం తర్వాత నొప్పులా?

ఆరోగ్యాన్ని పట్టించుకోవాలి.. ఎలాగైనా వ్యాయామం మొదలుపెట్టాలని గట్టిగా అనుకుంటాం. కానీ కొద్దిరోజులకే ఎక్సర్‌సైజ్‌ల



తర్వాత ఒళ్లు నొప్పులు. ఇంట్లో పనులు చేసే ఓపిక ఉండట్లేదని పక్కన పెట్టేశామన్న సమాధానం వస్తుంటుంది. ఈ చిట్కాలను పాటించేయండి. చక్కగా వ్యాయామం కొనసాగించొచ్చు.

❖ పిల్లల్ని స్కూల్‌కి పంపాలి. ఇంట్లో పనులు ఎదురు చూస్తుంటాయి. వీటి చుట్టూనే మన ఆలోచనలు పరుగెడుతుంటాయి. అందుకోసమే వ్యాయామాన్నీ మొక్కుబడిగా చేసేస్తుంటాం. బరువు తగ్గాలనో, నడుము నాజూగ్గా అవ్వాలనో గబగబా నాలుగు ఎక్సర్‌సైజ్‌లు ఎంచుకున్నాం సరే! శరీరం అలవాటు పడాలిగా? లేకే ఈ నొప్పులు. అందుకే కసరత్తులు మొదలుపెట్టే ముందూ, వెనకా తేలికపాటి స్ట్రెచ్‌లు తప్పనిసరి. అప్పుడు వ్యాయామాలని ఇష్టంగా చేయగలుగుతాం.

❖ విరామాలు తీసుకోవడం, మంచి నీళ్లు తాగడం వంటివి చేస్తున్నారా? కండరాలు కోలుకోవాలన్నా, శక్తి పుంజుకోవాలన్నా ఈ రెండూ ముఖ్యమని అధ్యయనాలు చెబుతున్నాయి. వ్యాయామానికి ముందు, మధ్యమధ్యలోనూ కొద్దిగా నీళ్లు తాగాలి. అప్పుడే శరీరానికి కావాల్సిన ఎలక్ట్రోలైట్లు అందుతాయి. లేదంటే కండరాలు పట్టేయడం వంటి సమస్యలూ వస్తాయి.

❖ చెమట చిందించాక వెంటనే రోజువారీ పనుల్లో పడిపోవద్దు. నీరసం వచ్చేస్తుంది. ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, మేలు చేసే కొవ్వులు సమపాళ్లలో ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. సమతుల ఆహారం కూడా ఈ నొప్పుల నుంచి ఉపశమనం కలిగించడానికి సాయపడుతుంది. అరటి, కర్బూజా, పాలు నట్స్‌కి ప్రాధాన్యమివ్వండి. ఇవీ నొప్పులను దూరం చేస్తాయి.

❖ వేడి నీటి స్నానం కూడా కొంతమేర సాయపడుతుంది. ఇప్పుడు మార్కెట్‌లో రోలర్స్ దొరుకుతున్నాయి. కండరాలు పట్టేసి నొప్పులు త్వరగా వదలనప్పుడు వీటితో మసాజ్ చేస్తే రక్తప్రసరణ మెరుగ్గా జరిగి, కండరాలకు విశ్రాంతి దొరుకుతుంది. ❑

# మిగిలిపోయిన అన్నంతో దోసెలు

**అన్నం దోసె తయారీకి కావల్సినవి :...** అన్నం - 2 కప్పులు, పుల్లని పెరుగు, రవ్వ, గోధుమపిండి- 1 కప్పు చొప్పున ఉప్పు-రుచికి సరిపడా, వంటసోడా - 1 టీస్పూన్, నీళ్లు - తగినన్ని.

**తయారీ :** ముందుగా మిక్సీలో అన్నం, పెరుగు వేసుకుని మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. అనంతరం అందులో రవ్వ, గోధుమపిండి, వంటసోడా ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని, కొద్దిగా నీళ్లు



పోసుకుని.. ఒక బౌల్లోకి తీసుకోవాలి. తర్వాత తగినంత ఉప్పువేసుకుని బాగా కలుపుకొని దోసెల్లా వేసుకోవాలి. అభిరుచిని బట్టి ఉల్లిపాయముక్కలు, క్యారెట్ తురుము వంటివి వేసుకుని గార్నిష్ చేసుకోవచ్చు. ❑

# జుట్టు పొడిబారుతోందా ?

మారిన వాతావరణ ప్రభావం శరీరంతో పాటు శిరోజాల మీదా పడుతుంది. దాంతో జుట్టు నిర్జీవంగా మారటం, చివర్లు చిట్లి పోవడం జరుగుతుంది. అందుకే కాలానికి తగిన విధంగా మన కురులను సంరక్షించుకోవాలి మరి. అందుకోసం ఏవేవో కొనేసి కష్టపడాల్సిన పని లేదు. మన వంటింట్లో దొరికే వాటితోనే సంరక్షించుకోవచ్చు.

◆ జుట్టు పొడిగా మారి, చివర్లు చిట్లుతున్నట్టుగా కనిపిస్తే బాగా పండిన అరటిపండుని గుజ్జుగా చేసి, దానిలో నాలుగు చెంచాల కొబ్బరినూనె, చెంచా చొప్పున తేనె, గ్లిజరిన్ వేసి బాగా కలపాలి. ఈ పేస్టును కురులకు పూతలా వేసి అరగంటాగి గోరు వెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇందులోని తేనె, గ్లిజరిన్‌లు జుట్టుకి తేమనందించి చివర్లు చిట్లకుండా కాపాడతాయి.

◆ అయిదు చెంచా శనగపిండికి రెండు చెంచాల చొప్పున ఆలివ్‌నూనె, పెరుగు కలిపి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని మొదళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి ఇరవై నిమిషాలాగి గోరువెచ్చని నీటితో తలంటుకోవాలి. ఇది జుట్టుకి మంచి కండిషనర్‌గా పనిచేయటమేకాదు. కుదుళ్లను దృఢంగానూ ఉంచుతుంది. ఆలివ్ నూనె జుట్టుకి తేమనందించి మెరిసేలా చేస్తుంది.

◆. గుడ్డులోని తెల్ల సొనకు రెండు చెంచాల చొప్పున శనగపిండి, బాదం పొడి, తగినంత గులాబీనీరు కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట ఆగి, గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.



కేశాలు ఆరోగ్యంగా ఉంటాయి.

◆ జుట్టు పొడిబారకుండా.. రెండు చెంచాల మెంతిపిండికి నాలుగు చెంచాల కొబ్బరిపాలను కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని మాడుకి పట్టించి మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేస్తే సరి. తగ్గుముఖం పడుతుంది. ❑

# హింసాధోరణి ఒక రుగ్మతే !



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న :** నాలుగు రోజుల క్రితం చిత్తూరు జిల్లాకు చెందిన ఒక యువకుడిని ఆయన భార్య తన ప్రియునితో కలసి హత్య చేసింది. దానిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. అయినా మృతుని శరీరంపై ఉన్న గాయాలు ఇతర ఆనవాళ్లను చూసి అనుమానం వచ్చి పోలీసులు రంగంలోకి దిగారు. చాల తెలివిగా నిందితులను పట్టుకున్నారు. కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు ఇటీవల మంచిర్యాల జిల్లాలోని నగరం క్రాస్‌లో ఒక భార్య ప్రియుడితో కలసి తన భర్తను హతమార్చింది. తమ వివాహేతర బంధానికి భర్త అడ్డుగా వున్నాడని ఈ ధారునానికి ఒడికట్టింది. కర్నాటక రాష్ట్రం కృష్ణగిరి సమీపంలో ఇటీవల ఒక భార్య తన భర్తను హత్య చేయించడానికి ప్రియుడిని వినియోగించింది. బావిలో శవమై తేలిన భర్తను చూసిన వారి ఫిర్యాధుమేరకు పోలీసులు రంగంలోకి దిగి నిందితుడిని అరెస్టు చేశారు. తరచు ఇలాంటి వార్తలు పత్రికలు, మీడియాలో ప్రముఖంగా వస్తున్నాయి. అవి చదివినా విన్నా, చూసినా సమాజం ఎటుపోతున్నదన్న ఆందోళన కలుగుతున్నది. గతంలో స్త్రీలను వీధించే పురుషులను గూర్చి వినేవాళ్ళం. మహిళలపై అత్యాచారానికి పాల్పడే మృగాళ్లకు గూర్చి విన్నాము. భార్యలను హతమార్చిన కిరాతకులను చూశాము. ఇప్పుడు ప్రేమ స్వరూపులైన మహిళలల్లో కొందరు ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నారో అర్థంకావడం లేదు. భారతీయ సమాజంలో మహిళలు తాళిని చాల పవిత్రంగా చూస్తారు. పెళ్ళి అన్నది స్వర్గంలో నిర్ణయి స్తారని, ఏడేడు జన్మల బంధం అని విశ్వసిస్తారు. అలాంటి సమాజంలో కొంత మంది ఇలా పెడదారి పట్టడానికి కారణాలు ఎవో వివరించగలరు. అలాగే పరిష్కారమార్గాలు సూచిస్తే సమాజానికి మంచిదని నా భావన.

- ఒక సోదరి, తిరుపతి

**జవాబు :** అమ్మా, సామాజిక స్పృహతో మీరు ప్రశ్న అడగడం సంతోషం. వ్యక్తిగత విషయం బదులు సమాజహితంకోరి వివరించమన్న మీకు అభినందనలు. ప్రవర్తనా లోపాలు వ్యక్తిత్వ లోపాలు, అసాంఘిక ప్రవృత్తి హింసాదోరణి, మానసిక రుగ్మతలకు ఆడ, మగతేడా ఉండదు. మన సమాజంలో తొలినుంచి మహిళలకంటే పురుషులకు ఆర్థిక, శారీరక సామర్థ్యం ఎక్కువగా ఉండేది. దీనితో బలహీనులైన మహిళలపై కొందరు పురుషులు తమ ప్రతాపం చూపుతూ వస్తున్నారు. అయితే మహిళల్లోని కొందరిలో విపరీత ధోరణులు ఉన్నప్పటికి సామర్థ్యం లేక చేసేది లేక అణచిపెట్టుకుని ఉండేవారు. ఇప్పుడు పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు, సంపాదన పెరిగింది. దీనితో కొందరిలో దాగివున్న వికృత ప్రవృత్తి బహిర్గతం అవుతున్నది. దీనికి తోడు చట్టాలలో ఉన్న కొన్ని లొసుగులు కూడా ప్రేరకాలుగా మారుతున్నాయి. దీనితో కొందరు మహిళలు ప్రేమ స్వభావం వీడి హింసాత్మక చర్యలకు పాల్పడుతూ ఉన్నారు. ఇక వివాహేతర సంబంధాల వల్ల భర్తలను హత్య చేయించే వారిలో ఉద్వేగ లోపాలు ఎక్కువగా ఉంటాయి. కొందరిలో శృంగారపరమైన ఉన్మాదం, సైకోసిస్ ఉండే అవకాశాలు ఉన్నాయి. కొందరు అసాంఘిక ప్రవృత్తి, కాండక్ట్ డిజార్డర్ కలిగి ఉంటారు. కొందరిలో హార్మోన్ల అసమతుల్యత ఇందుకు కారణంగా ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే ఇవన్నీ మానసిక లోపాలుగానే చెప్పాలి. కొన్ని సందర్భాలలో మానసిక రుగ్మతలు మూలాలుగా ఉంటాయి. దీనికి అనేక అంశాలు కారణాలుగా



పరిణమిస్తాయి. ఇలాంటి వారు పురుషులైనా, మహిళలైనా సమాజంలో ఒకటి, రెండు శాతం ఉండవచ్చు. తీవ్రమైన మానసిక రుగ్మతలు ఐదుశాతం మందిలో ఉండవచ్చు. అయితే హత్యలకు ప్రేరణ కలిగించే మానసిక లోపాలు మాత్రం తక్కువగానే ఉంటాయి. ఇలాంటి వారిని యవ్వన దశలోనే గుర్తించవచ్చు. వారి ప్రవర్తన ఆధారంగా అంచనా వేయవచ్చు. అయితే కాకిపిల్ల కాకికి ముద్దు అన్నట్టు తల్లితండ్రులు పిల్లల లోపాలను తప్పుపట్టరు. కొందరు వారిని వెనుకేసుకొస్తుంటారు. అలా కాకుండా వ్యక్తిత్వం, ప్రవర్తనలో అసహజత్వం కనిపించగానే మానసిక నిపుణులకు చూపాలి. శృంగారపరమైన ఉద్వేగలోపాలు ఉంటే మరింత జాగ్రత్త తీసుకోవాలి. దీనిని ఒక సమస్య లేదా రుగ్మతగా గుర్తించి చికిత్స చేయించాలి. ❑

వ్యధ


## చెలి చిట్కా



శీతకాలంలో చర్మం దురద పెట్టకుండా ఉండాలంటే.. లేత వేపాకులను మెత్తగా నూరి శరీరానికి రాసుకొని స్నానం చేయాలి. ❑

# ముత్యాల ముగ్గు

21 చుక్కలు
11 చుక్కల వరకు
మధ్య చుక్కలు





జి.పార్వతి
విశాఖపట్నం

# ముగ్గులకు ఆహ్వానం

☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి. ☛ పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి. ☛ ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి. ☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి. ☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి. ☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం. ☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ☛ గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు. ☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.

☛ పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.



☛ ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
☛ గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు. **మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com







# ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు 10 ఫ్రాంచైజీలు సిద్ధం

## వేలంలో 77 మందిని కొనుగోలు చేసిన టీమ్‌లు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజన్ కోసం ఆటగాళ్ల మినీ వేలం దుబాయ్ వేదికగా ఘనంగా జరిగింది. మొత్తం 333 మంది ఆటగాళ్లు బరిలో నిలవగా, ఆయా ఫ్రాంచైజీలు 77 మందిని వేలంలో కొనుగోలు చేశాయి. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే రికార్డు స్థాయి ధర పలికాడు. అలాగే కొత్త ఆటగాళ్లకు కూడా వేలంలో భారీగా రేటు పలికడం విశేషం. వేలం ముగిసిన అనంతరం ఏ జట్టులో ఎవరు ఉన్నారో అనేది వెల్లడైంది.

**హైదరాబాద్ సన్ రైజర్స్ టీమ్**

సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్‌లో అబ్దుల్ సమద్, ఐడెన్ మార్‌క్రమ్ (కెప్టెన్), రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, మయాంక్ అగర్వాల్, అన్మోల్ ప్రీత్ సింగ్, హెన్రిచ్ క్లాసెన్, ఉపేంద్ర సింగ్ యాదవ్, నితీశ్ కుమార్‌రెడ్డి, అభిషేక్‌శర్మ, మార్కో జాన్సన్, వాషింగ్టన్ సుందర్, సన్వీర్ సింగ్, షాబాజ్ అహ్మద్, భువనేశ్వర్ కుమార్, ఫజల్ హక్ ఫారూఖీ, టి నటరాజన్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, కమిన్‌స, ట్రావిస్ హెడ్, జయదేశ్ ఉనద్కత్, వనిందు హసరంగ, ఆకాశ్ సింగ్, సుబ్రమణ్యన్ ఉన్నారు.

**ముంబాయి ఇండిన్స్ టీమ్**

ముంబయి ఇండియన్స్ టీమ్‌లో హార్దిక్ పాండ్య (కెప్టెన్), రోహిత్ శర్మ, డేవాల్డ్ బ్రెవిస్, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, టిమ్ డేవిడ్, విష్ణు వినోద్, అర్జున్ తెందూల్కర్, రొమారియో షెఫర్డ్, షామ్స్ ములానీ, నేహాల్ వధేరా, జస్‌ప్రీత్ బుమ్రా, కుమార్ కార్తికేయ, పీయూష్ చావ్లా, అకాశ్ మధ్వాల్, బెరెన్ డార్ఫ్, గెరాల్డ్ కోయెట్జీ, దిల్షాన్ మధుశంక, నువాన్ తుషారా, శ్రేయస్ గోపాల్, అన్షుల్ కంబోజ్, నమన్ దిర్, మహ్మద్ నబీ, శివాలిక్ శర్మలు ఉన్నారు.

**చెన్నై సూపర్ కింగ్స్ టీమ్‌లో..**

ఎంఎస్ ధోనీ (కెప్టెన్), డేవాన్ కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, డారిల్ మిచెల్, సమీర్ రిజ్వి, శార్దూల్ ఠాకూర్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, రచిన్ రవీంద్ర, అరవెల్లి అవనీష్‌రావు, అజింక్య రహానె, షేక్ రషీద్, రవీంద్ర జడేజా, మిచెల్ శాంట్నర్, మొయిన్ అలీ, శివమ్ దూబే, నిశాంత్ సింధు, అజయ్ మధ్వల్, రాజ్యవర్ధన్ హంగార్గేకర్, దీపక్ చాహర్, మహీశ్ తీక్షణ, ముఖేశ్ చౌదరి, ప్రశాంత్ సోలంకి, సీమర్‌జిత్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, మతిశా పతిరన ఉన్నారు.

**దిల్లీ క్యాపిటల్స్ టీమ్**

దిల్లీ క్యాపిటల్స్ టీమ్‌లో రషభ్ పంత్, డేవిడ్ వార్నర్, పృథ్వీ షా, యశ్‌ధూల్, అభిషేక్ పొరెల్, అక్షర్ పటేల్, లలిత్ యాదవ్, మిచెల్ మార్ష్, ప్రవీణ్ దూబె, విక్కి ఓస్వాల్, అన్రిచ్ నోర్జే, కులదీప్ యాదవ్, లుంగి ఎంగిడి, ఖలీల్ అహ్మద్, ఇషాంత్ శర్మ, ముఖేశ్ కుమార్, కుమార్ కుశాగ్ర, జాయ్ రిచర్డ్ సన్, హ్యారీ బ్రూక్, సుమిత్ కుమార్. షై హోప్, ట్రిస్టన్ స్టబ్స్, సాత్విక్ చికార, రిషిక్‌దార్ ఉన్నారు.

**గుజరాత్ టైటాన్స్ టీమ్**

గుజరాత్ టైటాన్స్ టీమ్‌లో డేవిడ్ మిల్లర్, శుభమన్ గిల్ (కెప్టెన్) మాథ్యూ వేడ్, వృద్ధిమాన్ సహా, కేన్ విలియమ్సన్, అభినవ్ మనోహర్, సాయి సుదర్శన్, దర్శన్ నల్కండే, విజయ్ శంకర్, జయంత్ యాదవ్, రాహుల్ తెవాతియా, మహ్మద్ షమి, నూర్ అహ్మద్, సాయి కిషోర్, రషీద్ ఖాన్, జోష్ లిటిల్, మెహిత్ శర్మ, స్పెన్సర్ జాన్సన్, షారూఖ్ ఖాన్, ఉమేశ్ యాదవ్, రాబిన్ మిజ్, సుషాతంత్ మిశ్రా, కార్తిక్ త్యాగి, అజ్మతుల్లా ఒమర్జాయ్, మనవ్ సుతార్‌లు ఉన్నారు.

**కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్**

కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్‌లో నితీశ్ రాణా, రింకు సింగ్, రహ్మానుల్లా గుర్బాజ్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), జేసన్ రాయ్, అనుకుల్ రాయ్, అండ్రె రసెల్, వెంకటేశ్ అయ్యర్, సుయాశ్ శర్మ, హర్షిత్ రాణా, సునీల్ నరైన్, వైభవ్ అరోడా, వరుణ్ చక్రవర్తి, మిచెల్ స్టార్క్, ముజీబుల్ రెహ్మాన్, రూథర్ ఫోర్డ్, అటిస్కన్, మనీశ్ పాండే, కేఎస్ భరత్, చేతన్ సకారియా, అగస్త్య రఘువన్షి, షకిబ్ హుస్సేన్, రమణ్‌దీప్ సింగ్‌లు ఉన్నాయి.

**లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ టీమ్**

ఈ టీమ్‌లో కేఎల్ రాహుల్ (కెప్టెన్), దేవ్‌దత్ పడిక్కల్, క్వింటన్ డికాక్, నికోలస్ పూరన్, అయుష్ బదౌని, దీపక్ హుడా, కృష్ణప్ప గౌతమ్, కృనాల్ పాండ్య, కైల్ మేయర్స్, మార్కస్ సాయినిస్, ప్రేరక్ మన్కడ్, యుధ్‌విర్ సింగ్, మార్క్ వుడ్, మయాంక్ యాదవ్, మోసిన్ ఖాన్, రవిబిష్ణోయ్, యశ్ ఠాకూర్, అమిత్ మిశ్రా, నవీనుల్ హక్, వివమ్ మావి, ఎం సిధార్ధ్, డేవిడ్ విల్లే, అర్షిన్ కులకర్ణి, అస్టన్ టర్నర్, మహ్మద్ అర్షద్ ఖాన్‌లు ఉన్నారు.

**పజాబ్ కింగ్స్**

పంజాబ్ కింగ్స్‌లో శిఖర్ ధావన్ (కెప్టెన్), జితేశ్ శర్మ, జానీ బెయిర్ స్టో, ప్రభ్ సిమ్రన్ సింగ్, లివింగ్ స్టోన్, హర్‌ప్రీత్ భాటియా, అథర్వ తైడే, రిషి ధావన్, సామ్ కరణ్, సికిందర్ రజా, శివమ్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్, అర్షదీప్ సింగ్, కాగిసో రబాడ, నాథన్ ఎలిస్, రాహులన చాహర్, విద్వత్ కావేరప్ప, హర్షల్ పటేల్, రిలీ రొసోవ్, క్రిస్ వోక్స్, శశాంక్ సింగ్, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, అషుతోష్ శర్మ, ప్రిన్స్ చౌదరి, టోనీ త్యాగరాజన్ ఉన్నారు.

**రాజస్థాన్ రాయల్స్ టీమ్**


ఈ టీమ్లోఓ సంజు శాంసన్ (కెప్టెన్), జోస్ బట్లర్, హెట్‌మయర్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, కునాల్ రాథోడ్, డొనొవాన్ పెరీరా, రవిచంద్రన్ అశ్విన్, కులదీప్ సేన్, నవదీప్ సైని, ప్రసిద్ కృష్ణ, సందీప్ శర్మ, ట్రెంట్ బౌల్డ్, యుజువేంద్ర చాహల్, అడమ్ జంపా, అవేశ్‌ఖాన్, రోవ్‌మన్ పావెల్, శుభమ్ దూబె, నాంద్రీ బర్గర్, టామ్ కోహ్లర్ కాడ్‌మోర్, అబిద్ ముస్తాక్

**రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్**

రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లో డుప్లెసిస్ (కెప్టెన్), గ్లెన్ మ్యాక్స్‌వెల్, విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, అనుజ్ రావత్, దినేశ్ కార్తిక్, సుయాశ్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లామ్రోర్, కర్ణ్ శర్మ, కామెరూన్ గ్రీన్, మనోజ్ భాంగే, మయాంక్ దగార్, వైశాఖ్ విజయ్‌కుమార్, అకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, రీస్ టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్ కుమార్, అల్జారీ జోసెఫ్, యశ్ దయాల్, లాకీ ఫెర్గూసన్, టామ్ కరన్, సౌరభ్ చౌహాన్, స్వప్నిల్ సింగ్ ఉన్నారు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.